సూర్య 18వ వసంతంలోకి ...
visit us @ http://epaper.suryaa.com

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

మంగళవారం | 28 జనవరి 2025 | హైదరాబాద్

సంపుటి 18 | సంచిక 97
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...
APPSC,TSPSC
పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్ఎడిషన్
www.suryaepaper.com
చూడండి.

అనుగ్రహం
శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయణం - హేమంత ఋతువు, పుష్యమి మాసం పుష్య బ.చతుర్దశి రా.7.29, పూర్వాషాడ ఉ.8.58, వర్జ్యం సా.5.01 నుంచి 6.38 వరకు
రాహుకాలం మ.3.00 నుంచి 4.30 వరకు దుర్ముహూర్తం ఉ.8.48 నుంచి 9.31 వరకు తిరిగి రా.10.48 నుంచి 11.40 వరకు

## ఇది ఎన్నికల ర్యాలీ కాదు..ఒక
# యుద్ధం

- రాజ్యాంగాన్ని పరిరక్షించేందుకు కలిసికట్టుగా పోరాడాలి
- ఇండోర్‌లో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ ర్యాలీలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి
- రాజ్యాంగ పరిరక్షణకు రాహుల్ గాంధీతో కలిసి మనం ఈ పోరాటం చేస్తున్నామన్న సీఎం



మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లో జాతీయ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ ర్యాలీలో తెలం గాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. రాజ్యాంగ పరిరక్షణకు రాహుల్ గాంధీతో కలిసి మనం ఈ పోరాటం చేస్తున్నామని అన్నారు. ఇది ఎన్నికల ర్యాలీ కాదు ఇది ఒక యుద్ధం అని పేర్కొ న్నారు. ఈ యుద్ధం రాజ్యాంగ పరిరక్షణ కోసం పోరాడేవారికి, రాజ్యాంగాన్ని మార్చాలనుకునేవారికి మధ్య జరుగుతోందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ప్రధానిగా మోదీ బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి రాజ్యాంగాన్ని మార్చేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు.

3లో

## గంగా నదిలో స్నానం చేస్తే
## పేదరికం పోతుందా?



6లో

- పుణ్య స్నానాలతో పాపాలు పోతాయా?
- కుంభమేళాలో బీజేపీ నేతల స్నానాలపై ఖర్గే ఫైర్
- ఇఫ్తార్ విందులకు వెళ్తే పేదరికం పోతుందా?
- ఖర్గే వ్యాఖ్యలపై బీజేపీ కౌంటర్

## నష్టాల్లో
## స్టాక్ మార్కెట్లు



5లో

- 824 పాయింట్లు నష్టపోయిన సెన్సెక్స్
- 263 పాయింట్లు కోల్పోయిన నిఫ్టీ
- భారత స్టాక్ మార్కెట్ పై అమెరికా ట్రేడ్ పాలసీ అనిశ్చితి ప్రభావం

## ప్రజల భవిష్యత్తుతో ముడిపడిన
# జమిలి ఎన్నికలు

- వేర్వేరుగా ఎన్నికలు దేశానికి పెద్ద సవాల్
- చర్చ జరగటమే భారత ప్రజాస్వామ్యానికి కీలకం
- ప్రపంచంలోని చాలా దేశాలలో ప్రతి నాలుగేళ్లకోసారి జమిలి ఎన్నికలు
- ఎన్‌సీసీ ర్యాలీలో ప్రధాని మోడీ పిలుపు



వివరాలు-6లో

## రైతు భరోసా పథకం
# ప్రారంభం

- రైతు భరోసా నగదు జమ కొనసాగుతోందన్న మంత్రి
- 4,41,911 మంది రైతుల ఖాతాల్లో రైతు భరోసా డబ్బులు జమ చేసినట్లు వెల్లడి
- రూ.530 కోట్లు జమ చేశాం
- తొలి విడతలో మండలానికి ఓ గ్రామంలో రైతు భరోసా : మంత్రి తుమ్మల



3లో

## హైకోర్టు పర్యవేక్షణలో రోజువారీగా విచారణ
జగన్ అక్రమాస్తుల కేసుల్లో సుప్రీంకోర్టు ఆదేశం

..వివరాలు 2 లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## తెలంగాణలో బీజేపీకి
# అనుకూలం



- కిషన్ రెడ్డి అధ్యక్షతన ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం
- రాష్ట్రంలో 70 శాతం మండలాల్లో 3 ఎమ్మెల్సీ ఎన్నికలు మూడు స్థానాలు గెలిచి తీరాలి
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

వివరాలు-3లో

# టీఎస్ ఆర్టీసీలో సమ్మె సైరన్

- నోటీసులు ఇచ్చిన ఆర్టీసీ సంఘాలు
- తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్

తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ యాజమాన్యానికి ఆర్టీసీ జేఏసీ సమ్మె నోటీసు ఇచ్చింది. ఆర్టీసీ ఎండీ సజ్జనార్ సెలవులపై ఉండటంతో బస్‌భవన్ లోపల ఈడీ మునిశేఖర్‌కు కార్మిక సంఘాలు సోమవారం నాడు నోటీసు ఇచ్చారు.



3లో

## ద్వైపాక్షిక సంబంధాలకు రెడీ



3లో

అయిచి ప్రిఫెక్చర్ తో ద్వైపాక్షిక సంబంధాలకు రెడీ... మంత్రి శ్రీధర్ బాబుజపాన్ లోని అయిచి రాష్ట్రం (ప్రిఫెక్చర్) తో ద్వైపాక్షిక ఆర్థిక సంబంధాలకు తెలంగాణా ఆహ్వానం పలుకుతోందని రాష్ట్ర ఐటి, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. సోమవారం నాడు తనతో భేటీ అయిన జపాన్ లోని అయిచి ప్రిఫెక్షర్ ప్రతినిధులతో ఆయన సచివాలయంలో మాట్లాడారు. రెండు రాష్ట్రాలు వాణిజ్య, పారిశ్రామిక రంగాల్లో పరస్పరం సహరించుకోవాలని శ్రీధర్ బాబు సూచించారు.

## జూలై నాటికి ఉత్తరాంధ్రకు
# గోదారి జలాలు


- పోలవరం లెఫ్ట్ కెనాల్ పెండింగ్ పనులకు టెండర్లు పూర్తి
- ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్ట్ కు నిధుల కేటాయింపు
- 2027 నాటికి పోలవరం ప్రాజెక్ట్ పూర్తి
- మంత్రి నిమ్మల రామానాయుడు

ఈ ఏడాది జూలై నాటికి పోలవరం లెఫ్ట్ కెనాల్ ద్వారా గోదావరి జలాలు ఉత్తరాంధ్రకు తరలించాలనే ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్దేశించిన లక్ష్యానికి అనుగుణంగా ఏజెన్సీలు, అధికారులు పనులు చేపట్టాలని ఆదేశించామని జలవనరుల శాఖా మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు.



2లో

## అంతా ఇంతే!



అదేదో మన మూసీలో చేయొచ్చుగా...

## బీసీల రాజకీయ చైతన్యానికి
# సైకిల్ యాత్ర

- బీసీ ఆజాదీ సైకిల్ యాత్రను ప్రారంభించిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న
- 200 కిలోమీటర్లు పూర్తయిన సైకిల్ యాత్ర
- సారథ్యం వహిస్తున్న బత్తుల సిద్దేశ్వర పటేల్, పర్వత సతీష్ కుమార్
- జాగో బీసీ జాగో బీసీ అంటూ ముందుకు
- అడుగడుగునా స్వాగతం, ప్రజల నుండి అనూహ్య స్పందన
- ఉత్సాహంతో ముందుకు సాగుతున్న సైకిల్ యాత్ర

తెలంగాణ రాష్ట్రంలో బీసీల రాజ్యాధికారం కోసం సైకిల్ యాత్రకు శ్రీకారం చుట్టారు బీసీ ఆజాది. పంచాయతీ ఎన్నికల్లో బీసీల గెలుపు కోసం బిసి ఆజాది సైకిల్ యాత్ర ఈనెల 19వ తేదీన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న జనగాం జిల్లా కిలా షాపూర్ లో ప్రారంభించారు.



7లో

## బీసీల అభ్యున్నతికి
# టీడీపీ కృషి



7లో

- గుంటూరులో ఘనంగా బీసీ ఎమ్మెల్యే, మంత్రులు, కార్పొరేషన్ చైర్మన్‌లకు సత్కారం
- కార్యక్రమాన్ని నిర్వహించిన గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గళ్ల మాధవి
- బడుగు వర్గాల్లో నాడు చైతన్యం తెచ్చిన ఎన్టీఆర్ చిరస్మరణీయుడు
- బీసీలను అన్ని రంగాల్లో ప్రోత్సహిస్తున్న చంద్రబాబు

## జగన్‌పై వైసీపీలో
# ఎవరికీ నమ్మకం లేదు



2లో

- వైజాగ్‌కు 90 రోజుల్లో టీసీఎస్
- విశాఖలో మీడియాతో మంత్రి లోకేష్

వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి తన పదవికి రాజీనామా చేసి రాజకీయాల నుంచి తప్పుకోవడంపై నారా లోకేష్ స్పందించారు. తల్లీ, చెల్లికే జగన్ పై నమ్మకం లేదని, ఇంకా పార్టీ నేతలకు ఏం నమ్మకం ఉంటుందని విజయసాయిరెడ్డి రాజీనామాపై నారా లోకేష్ ప్రశ్నించారు. పార్టీలో నేతలెవరికీ జగన్ పై నమ్మకం లేదని లోకేష్ తేల్చిచెప్పేశారు. కాకినాడ పోర్టు విషయంలో ఏం జరిగిందో అందరికీ తెలుసన్నారు.

# ఎన్నికల నోటిఫికేషన్ జారీ

- స్థానిక సంస్థల్లోని ఖాళీల భర్తీకి చర్యలు
- ఏర్పాట్లు చేయాలని కలెక్టర్లకు ఆదేశాలు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపీలో సార్వత్రిక ఎన్నికలు జరిగి ఆరు నెలలు పూర్తయింది. అంతలోనే రాష్ట్రంలో మరో ఎన్నికలకు రంగం సిద్ధమవుతోంది. ఈ మేరకు ఎన్నికల సంఘం ఇవాళ నోటిఫికేషన్ విడుదల చేసింది. స్థానిక సంస్థల్లో ఖాళీగా ఉన్న పదవుల భర్తీ కోసం ఎన్నికలు నిర్వహించేందుకు వీలుగా ఈసీ ఈ నోటిఫికేషన్ ఇచ్చింది. త్వరలో ఈ ఎన్నికలు జరగబోతున్నాయి. ఈ మేరకు ఏర్పాట్లు చేయాలని కలెక్టర్లకు ఆదేశాలు అందాయి. రాష్ట్రంలోని పలు మున్సిపాలిటీలు, కార్పొరేషన్ లలో ఖాళీగా ఉన్న చైర్ పర్సన్ ,వైస్ చైర్ పర్సన్, డిప్యూటీ మేయర్ ల ఎంపిక కోసం ఇవాళ రాష్ట్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నెల 30లోగా ఎన్నికల కోసం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలని కలెక్టర్లకు ఆదేశాలు ఇచ్చారు. వచ్చే నెల మూడో తేదీన పరోక్ష పద్ధతిలో ఈ ఎన్నికలు నిర్వహిస్తారు. ప్రస్తుతం రాష్ట్రంలోని తిరుపతి, నెల్లూరు, ఏలూరు కార్పొరేషన్ లకు డిప్యూటీ మేయర్లు, నందిగామ, హిందూపురం, పాలకొండ మున్సిపాలిటీల్లో చైర్ పర్సన్ ల పదవులు ఖాళీగా ఉన్నాయి. వీటికి ఎన్నికలు నిర్వహిస్తారు. అలాగే బుచ్చిరెడ్డిపాలెం,నూజివీడు,తుని, పిడుగురాళ్ల మున్సిపాలిటీలకు వైస్ చైర్ పర్సన్ ల కోసం ఎన్నికలు జరగబోతున్నాయి.ఆయా మున్సిపాలిటీల్లో వివిధ కారణాలతో ఖాళీ అయిన పదవుల భర్తీ కోసం రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నీలం సాహ్ని నోటిఫికేషన్ విడుదల చేశారు. దీంతో ఆయా చోట్ల ఎన్నికల నిర్వహణకు వీలుగా కౌన్సిల్ సమావేశాలు నిర్వహించేందుకు కలెక్టర్లు ఆదేశాలు జారీ చేస్తున్నారు. రాష్ట్రంలో రెగ్యులర్ మున్సిపల్ ఎన్నికలకు మాత్రం ఇంకా గడువు మిగిలి ఉంది. అప్పటి వరకూ ఈ ఎన్నికల్లో ఎన్నికైన వారు ఆయా పదవుల్లో కొనసాగుతారు.

# పథకాల అమలుపై సీఎం బాబు సమీక్ష

● పథకాల లబ్ధిదారుల నుంచి నేరుగా సేకరించిన సమాచారం ఆధారంగా ఆయా శాఖల పనితీరుపై రివ్యూ ● 10 అంశాలపై ఐవిఆర్ఎస్‌తో పాటు వివిధ రూపాల్లో నేరుగా లబ్ధిదారుల నుంచి అభిప్రాయాల సేకరణ ● పింఛన్ల పంపిణీపై 90.20 శాతం మంది లబ్ధిదారులు సంతృప్తి ● దేవాలయాల్లో దర్శనాలపై 70 శాతం మంది సంతృప్తి...వసతులపై 37 శాతం భక్తుల్లో అసంతృప్తి ● ఆసుపత్రుల్లో వైద్యులు, సిబ్బంది సేవలపై 35 శాతం అసంతృప్తి ● అవినీతిపై 37 శాతం ఫిర్యాదు ● ప్రతి ఇంటిలో ఏఐ ప్రొఫెషనల్ ఉండాలి ● ఏఐని ప్రభుత్వం పెద్దఎత్తున ప్రోత్సహిస్తోంది ● టెక్నాలజీతో మెరుగ్గా ప్రభుత్వ సేవలు ● అన్ని శాఖల డేటా ఆర్టీజీఎస్‌తో అనుసంధానం ● రియల్ టైమ్‌లో పరిష్కారాలు - త్వరలో వాట్సాప్ గవర్నెన్స్ ● ఆర్టీజీఎస్ సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ప్రజలే ఫస్ట్ అనే విధానంలో ప్రజల అభిప్రాయాలు, అంచనాల మేరకు ప్రతి ఉద్యోగి, ప్రతి అధికారి, ప్రతి విభాగం పనిచేయాలని సిఎం చంద్రబాబు అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల లబ్ధిదారుల నుంచి నేరుగా సేకరించిన సమాచారం ఆధారంగా ఆయా శాఖల పనితీరుపై ముఖ్యమంత్రి చంద్రబాబు సచివాలయంలో సమీక్ష చేశారు. ప్రభుత్వ సేవలపై నేరుగా లబ్ధిదారులు ఏమంటున్నారు అనే అంశంపై ఐవిఆర్ఎస్‌తో పాటు వివిధ రూపాల్లో సర్వేలు నిర్వహించారు. ఈ సర్వే రిపోర్టుల ఆధారంగా సిఎం శాఖల వారీగా సమీక్ష చేశారు. ఎవరు ఏం చెప్పినా లబ్ధిదారుల మాటే ఫైనల్ అని, ప్రజలు క్షేత్ర స్థాయి నుంచి ఇచ్చిన ఫీడ్‌బ్యాక్‌నే ప్రామాణికంగా తీసుకుంటామని అధికారులకు సిఎం స్పష్టం చేశారు. కొన్ని శాఖల్లో కింది స్థాయి సిబ్బంది నుంచి పైస్థాయి వరకు విధానాల అమల్లో ప్రజల నుంచి సంతృప్తి వ్యక్తం అవ్వడంపై సీఎం సంతోషం వ్యక్తం చేశారు. ఆ శాఖల్లో బెస్ట్ ప్రాక్టీసెస్ వల్ల ఈ ఫలితాలు వచ్చాయని అధికారులను ముఖ్యమంత్రి అభినందించారు. ఇదే సమయంలో కొన్ని శాఖల్లో 7 నెలల కాలంలో అనుకున్న స్థాయిలో మార్పు రాకపోవడంపై సిఎం లోతుగా సమీక్షించారు. కారణాలు తెలుసుకుని దానికి అనుగుణంగా మార్పులు తేవాలని అధికారులకు సూచించారు. మొత్తం 10 అంశాల్లో నిర్వహించిన సర్వేల ఆధారంగా సమీక్ష నిర్వహించిన సిఎం...ప్రభుత్వ సేవల్లో వేగం, నాణ్యత పెరగాలని, పథకాల పంపిణీలో 1 శాతం కూడా అవినీతి ఉండకూడదని స్పష్టం చేశారు. ప్రజల సంతృప్తి అంశంలో క్షేత్రస్థాయి వాస్తవ పరిస్థితుల ఆధారంగా ప్రభుత్వ యంత్రాంగం పని చేయాలని సూచించారు.

**పింఛన్ల పంపిణీ :-** 1వ తేదీన ఇంటివద్దే ఫింఛన్ అందుతుందా అనే ప్రశ్నకు 90.20 శాతం మంది లబ్ధిదారుల నుంచి సంతృప్తి వ్యక్తమైంది. పింఛను అందించిన ఉద్యోగుల ప్రవర్తనపై 87.48 శాతం మంది సంతృప్తి వ్యక్తం చేశారు. మీరు పింఛను తీసుకుంటున్నప్పుడు అవినీతి గమనించారా అన్న ప్రశ్నకు...15.60 శాతం మంది అక్కడక్కడా అవినీతి జరుగుతుందని ఫిర్యాదు చేశారు.అన్న క్యాంటీన్‌లో పారిశుధ్యంపై 82 శాతం మంది, ఆహారంలో నాణ్యతపై 91 శాతం మంది, సమయపాలనపై 84 శాతం మంది సంతృప్తి వ్యక్తం చేశారు.

**ధాన్యం సేకరణ :-** ధాన్యం సేకరణ విధానంపై 89.92 శాతం మంది రైతుల నుంచి సంతృప్తి వ్యక్తమైంది. గోనె సంచుల విషయంలో 30 శాతం మంది అసంతృప్తి వ్యక్తం చేశారు. నాణ్యతకు తగ్గ ధర లభించిందని 84 శాతం మంది అభిప్రాయాలను వ్యక్తం చేశారు.

**దేవాలయాల్లో దర్శనాలు :-** రాష్ట్రంలోని 7 ఆలయాల్లో దర్శనాల తీరుపై సర్వే నిర్వహించగా 70 శాతం మంది భక్తులు సంతృప్తి వ్యక్తం చేశారు. వసతులపై 37 శాతంమంది భక్తుల్లో అసంతృప్తి కనిపించింది. ప్రసాదంపై మాత్రం 81 శాతం మంది సంతృప్తి వ్యక్తం చేశారు. గతకొద్ది కాలంగా తీసుకున్న చర్యలతో ఈ విషయంలో సంతృప్తి పెరిగింది.

**ఎన్టీఆర్ వైద్య సేవ :-** ఎన్టీఆర్ వైద్య సేవ పథకంలో ఆసుపత్రుల్లో అడ్మిషన్‌పై 90 శాతం మంది సంతృప్తి వ్యక్తం చేశారు. సేవల విషయంలో 87 శాతం మంది సంతృప్తి వ్యక్తం చేశారు. వైద్యమిత్రల పనితీరుపై 87 శాతం మంది సంతృప్తి వ్యక్తం చేశారు.

**ప్రభుత్వ ఆసుపత్రులు :-** వైద్యులు, సిబ్బంది అందుబాటుపై 65 శాతం మంది సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అవినీతి జరుగుతుందని 37 శాతం మంది అభిప్రాయం వ్యక్తం చేశారు.

**దీపం2 :-** దీపం-2 పథకంలో భాగంగా సిలిండర్ అందుకున్న 48 గంటల్లో డబ్బులు తమ అకౌంట్లలో జమ అవుతున్నాయని 48 శాతం మంది చెప్పారు. ఈ విషయంలో సాంకేతిక ఇబ్బందులను పరిష్కరించి నిర్ధేశిత సమయంలో డబ్బులు అకౌంట్లో పడేలా చూడాలని సిఎం ఆదేశించారు.

**ఆర్టీసీ:-** ఆర్టీసీ బస్సులలో ప్రయాణం సురక్షితం అని 88 శాతంమంది భావిస్తున్నారు. అయితే గమ్యస్థానాలను నిర్ధేశించిన సమయానికి చేరుకునే విషయంలో 27 శాతం మంది అసంతృప్తి వ్యక్తం చేశారు. బస్‌స్టాండ్‌లలో మౌలిక వసతులపై 63 శాతం మంది అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇకపోతే ఇసుక, ఎరువుల విషయంలో సంతృప్తి స్థాయి మరింత పెరగాలని సిఎం అధికారలుకు సూచించారు. ఇసుక లభ్యతపై 78 శాతం మంది, రిజిస్ట్రేషన్ ప్రక్రియపై 79 శాతం, రవాణా ఛార్జీలపై 75 శాతం మంది లబ్ధిదారులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఉచిత ఇసుక విధానం మరింత మెరుగుపడాలని....నూరు శాతం సంతృప్తి కనిపించాలని సిఎం అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో ప్రతి కుటుంబంలో ఒక ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ప్రొఫెషనల్ ఉండాలనేదే ప్రభుత్వ ఆశయమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ప్రతి కుంటుంబంలోనూ ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్సును విరివిగా ఉపయోగించుకునేలా ఏఐని రాష్ట్రంలో పెద్దఎత్తున ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. సోమవారం సచివాలయంలో ఆర్టీజీఎస్పై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఒకప్పుడు ఐటీని మనం సొంతం చేసుకున్నామని, ఇప్పుడు ఏఐని పెద్దఎత్తున ఉపయోగించుకుంటే అద్భుతమైన ఫలితాలు సాధించవచ్చన్నారు. ప్రభుత్వంలో టెక్నాలజీని ఉపయోగించుకోవడం వల్ల పనితీరు మెరుగవుతుందని, ప్రజలకు మెరుగైన సేవలు అందించ గలుగుతామని, సత్ఫలితాలు సాధిస్తామని తెలిపారు. ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలు ప్రజలకు ఏ విధంగా చేరుతున్నాయి, ఎక్కడైనా లోపాలున్నాయా... ఉంటే ఎందుకున్నాయి, దానికి పరిష్కార మార్గాలేమిటి అనేవి రియల్ టైమ్ లో విశ్లేషించాలన్నారు.

**15 శాతం వృద్ధి సాధనే లక్ష్యం**

15 నుంచి 20 శాతం మధ్య వృద్ధి సాధనే లక్ష్యంగా ప్రభుత్వ శాఖలన్నీ పని చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. అన్ని శాఖలు టెక్నాలజీని సమర్థవంతంగా వినియోగించుకుని పనితీరు మెరుగుపరచుకోవడం ద్వారా ఫలితాలు సాధించవచ్చని తెలిపారు. గూగుల్ సంస్థతో ప్రభుత్వం అవగాహన ఒప్పందం కుదుర్చుకుందని, ప్రభుత్వ శాఖలు ఆర్టీజీఎస్తో తమ డేటాను అనుసంధానం చేస్తే దాన్ని ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ద్వారా విశ్లేషించి ఆయా ప్రభుత్వ శాఖల్లో అమలు చేయదగ్గ విషయాలను గూగుల్ సంస్థ సూచిస్తుందని తెలిపారు.

**త్వరలో వాట్సాప్ గవర్నెన్స్**

వాట్సాప్ గవర్నెన్స్ సేవలు త్వరలోనే ప్రారంభించనున్నామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. జనన మరణ ధృవీకరణ పత్రాలు కూడా వాట్సాప్ ద్వారా పౌరులు పొందే సదుపాయం కల్పించాలన్నారు. అయితే ఈ సర్టిఫికెట్ల జారీ ద్వారా ఎలాంటి అపోహలకు విమర్శలకు తావివ్వకుండా పగడ్బంధీగా చేయాలన్నారు.

**వేగంగా డేటా అనుసంధానం :**

ప్రభుత్వంలోని అన్ని శాఖల డాటాను అనుసంధానం చేసే ప్రక్రియ వేగంగా నిర్వహిస్తున్నట్లు ఆర్టీజీఎస్ ముఖ్య కార్యనిర్వహణాధికారి కె. దినేష్ కుమార్ తెలిపారు. సేకరించిన డేటా ఆధారంగా ప్రతి గ్రామానికి ఒక ప్రత్యేక ప్రొఫైల్ రూపొందిస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వంలోని 40 శాఖలకు సంబంధించి వివిధ శాఖాధిపతులు, విభాగాధిపతుల వద్ద ఉన్న డేటాను సేకరించి అనుసందిస్థామన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ డేటాలో లేకుండా ఉన్న పౌరుల డేటాకు కూడా కొత్తగా సేకరించామని తెలిపారు. ఆధార్ నమోదు చేసుకోని పౌరులను గుర్తించి వారిని వివరాలు కూడా సేకరించామన్నారు. 2024 సెప్టెంబరులో రాష్ట్రంలో మొత్తం 1,67,53,812 మంది హౌస్ హోల్డ్స్ ఉంటే ఆ సంఖ్య జనవరి 2025 నాటికి 1,69,63,228కి పెరిగిందని వివరించారు. అలాగే రాష్ట్ర జనాభా సెప్టెంబరు 2024కు 4,90,83,312 మంది ఉంటే, జనవరి 2025కి 5,12,45,147కు చేరిందన్నారు. 24 లక్షల మంది రాష్ట్రంలోనే ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి వలస వెళ్లారని అలాంటి వారి డేటాను కూడా సేకరించి వారికి స్థానికంగా అనుసంధానం చేస్తున్నామని వివరించారు. రాష్ట్రంలో మొత్తం 1.69 కోట్ల కుటుంబాలకు గాను, 1.39 కోట్ల కుటుంబాలను జియో ట్యాగింగ్ చేసినట్లు తెలిపారు. ప్రభుత్వానికి చెందిన సామాజిక ఆస్తుల జియో ట్యాగింగ్ ప్రక్రియ కూడా వేగంగా జరుగుతోందన్నారు. 12,996 పంచాయతీల్లో 12,723 పంచాయతీల నుంచి అక్కడి సామాజిక ఆస్తుల వివరాలు వచ్చాయని, వాటికి జియో ట్యాగింగ్ చేపట్టామన్నారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్, ముఖ్యమంత్రి కార్యదర్శులు రాజమౌళి, పీఎస్ ప్రద్యుమ్న, రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియా, వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కృష్ణబాబు, పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్. సురేష్ కుమార్ రియల్ టైమ్ గవర్నెన్స్ శాఖ కార్యదర్శి కాటమనేని భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# జగన్‌పై వైసీపీలో నేతలెవరికీ నమ్మకం లేదు : మంత్రి లోకేష్

● వైజాగ్‌కు 90 రోజుల్లో టీసీఎస్ వస్తుంది ● విశాఖ లో మీడియాతో మంత్రి లోకేష్



బాండ్ పేపర్ మీద రాసివ్వాలా అని అడిగారు.

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి తన పదవికి రాజీనామా చేసి రాజకీయాల నుంచి తప్పుకోవడంపై నారా లోకేష్ స్పందించారు. తల్లీ, చెల్లికే జగన్ పై నమ్మకం లేదని, ఇంకా పార్టీ నేతలకు ఏం నమ్మకం ఉంటుందని విజయసాయిరెడ్డి రాజీనామాపై నారా లోకేష్ ప్రశ్నించారు. పార్టీలో నేతలెవరికీ జగన్ పై నమ్మకం లేదని లోకేష్ తేల్చిచెప్పేశారు. కాకినాడ పోర్టు విషయంలో ఏం జరిగిందో అందరికీ తెలుసన్నారు. సాయిరెడ్డిని టీడీపీలో చేర్చుకుంటారా అన్న ప్రశ్నపై స్పందిస్తూ ఆయన ఇప్పటికే రాజకీయాల నుంచి తప్పుకున్నారన్నారు. మరోవైపు దావోస్ టూర్ లో పెట్టుబడుల్ని ఆకర్షించడంలో విఫలమయ్యారన్న ప్రశ్నపైనా లోకేష్ స్పందించారు. దావోస్ లో ఎప్పుడూ ఒప్పందాలు కుదరవని, ఇందులో చర్చలు మాత్రమే జరుగుతాయని, ఆ తర్వాత ఒప్పందాలు చేసుకుంటామన్నారు. వైసీపీ నేత రోజా విమర్శలపై స్పందిస్తూ ఆమెకు దావోస్ కూ, జ్యూరిచ్ కూ తేడా తెలియదన్నారు. వైజాగ్ లో 90 రోజుల్లో టీసీఎస్ వస్తుందని లోకేష్ వెల్లడించారు.

రెడ్ బుక్ అమలు వల్లే పెట్టుబడులు రావడం లేదన్న విమర్శలపై స్పందిస్తూ.. వైసీపీ నేతలు ఎందుకు భయపడుతున్నారని లోకేష్ ప్రశ్నించారు. అలాగే వైజాగ్ స్టీల్ ప్లాంట్ కు సొంత గనులు ఇవ్వకుండా సాయం చేయడం వల్ల ప్రయోజనం లేదంటూ వస్తున్న విమర్శల్ని లోకేష్ తోసిపుచ్చారు. ఆర్సెలర్ మిత్తల్ కూడా అనకాపల్లిలో క్యాప్టివ్ మైన్స్ లేకుండానే ప్లాంట్ పెట్టేందుకు వస్తుందన్నారు. వైజాగ్ స్టీల్ ప్రైవేటీకరణ జరగదని ఇప్పటికే చంద్రబాబు, కుమారస్వామి చెప్పారని, ఇంకా ఎన్నిసార్లు, ఎంతమంది చెప్పాలని లోకేష్ ప్రశ్నించారు. ప్రైవేటీకరణ జరగదని

# జూలై నాటికి ఉత్తరాంధ్రకు గోదావరి జలాలు

● పోలవరం లెఫ్ట్ కెనాల్ పెండింగ్ పనులకు టెండర్లు పూర్తి ● ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్ట్ కు నిధుల కేటాయింపు ● 2027 నాటికి పోలవరం ప్రాజెక్ట్ పూర్తి చేస్తాం ● గత ప్రభుత్వం పోలవరం లెఫ్ట్ కెనాల్ సామార్థ్యాన్ని 8,122 క్యూసెక్కులకు తగ్గించి ఉత్తరాంధ్రకు నష్టం చేసింది ● మంత్రి నిమ్మల రామానాయుడు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఈ ఏడాది జూలై నాటికి పోలవరం లెఫ్ట్ కెనాల్ ద్వారా గోదావరి జలాలు ఉత్తరాంధ్రకు తరలించాలనే ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ధేశించిన లక్ష్యానికి అనుగుణంగా ఏజెన్సీలు, అధికారులు పనులు చేపట్టాలని ఆదేశించామని జలవనరుల శాఖా మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. పోలవరం లెఫ్ట్ కెనాల్ పనుల పురోగతిపై ఆయా శాఖాధికారులతో విజయవాడలోని జలవనరుల శాఖ క్యాంపు కార్యాలయంలో మంత్రి నిమ్మల రామానాయుడు సోమవారం సమీక్ష నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జలవనరుల శాఖామంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ ఉత్తరాంధ్రకు గోదావరి జలాలను తరలించే పోలవరం లెఫ్ట్ కెనాల్ పెండింగ్ పనులు పూర్తి చేయడానికి రూ. 1050 కోట్లతో ఇప్పటికే టెండర్ల ప్రక్రియ పూర్తి చేసినట్లు చెప్పారు. ఈ ఏడాది జూలై నాటికి లెఫ్ట్ కెనాల్ పూర్తిచేసి, ఉత్తరాంధ్రకు గోదావరి జలాలను తీసుకెళ్లాలనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లక్ష్యాన్ని నెరవేర్చుతామన్నారు. దీంతో ఉత్తరాంధ్ర ప్రజలకు తాగు, సాగు నీటి సమస్యకు చెక్ పెట్టవచ్చన్నారు. అయితే గత ప్రభుత్వం ఐదేళ్ల పాలనలో లెఫ్ట్ కెనాల్ పనులను పక్కనపెట్టడంతో పాటు కనీసం ఒక్క తట్ట మట్టి కూడా తవ్వలేదని, నిర్వాసితులకు ఒక్క రూపాయి నష్టపరిహారం కూడా అందించలేదని విమర్శించారు. ఇదంతా ఒకెత్తు అయితే లెఫ్ట్ కెనాల్ పనులు చేపట్టకపోగా, పనులను ప్రీక్లోజర్ చేసి ఉత్తరాంధ్రకు తీవ్ర అన్యాయం చేశారని విమర్శించారు. అంతేకాకుండ పోలవరం లెఫ్ట్ కెనాల్ సామర్థ్యాన్ని 17,500 క్యూసెక్కుల నుండి 8,122 క్యూసెక్కులకు తగ్గిస్తూ ఉత్తరాంధ్ర ప్రయోజనాలకు గండికొట్టిందని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు.

ఎన్డియే కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వారం రోజుల్లోనే మొదటి ప్రాధాన్యతగా పోలవరం ప్రాజెక్ట్ ను, రెండో ప్రాధాన్యతగా పోలవరం లెఫ్ట్ కెనాల్ పనులను పరిశీలించారని మంత్రి నిమ్మల రామానాయుడు గుర్తుచేశారు. గత ప్రభుత్వ తీరుతో రాష్ట్రంలో నెలకొన్న ఆర్థిక పరిస్థితుల నేపథ్యంలో సైతం ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్ట్ కు మన ముఖ్యమంత్రి రూ. 1600 కోట్లను కేటాయించడం హర్షనీయమన్నారు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్టును త్వరగా పూర్తి చేసి, ఉత్తరాంధ్రకు తాగు, సాగు నీరందించి ఈ ప్రాంత ప్రజల రుణం తీర్చుకోవడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. గత ప్రభుత్వ నిర్వాకంతో డయాఫ్రంవాల్ విధ్వంశమైందని విమర్శించారు. 990 కోట్ల రూపాయలతో డయా ఫ్రం వాల్ పున:నిర్మాణం చేయాల్సిన దుస్థితి దాపురించిందన్నారు. 2025 డిసెంబర్ నాటికి డయాఫ్రం వాల్ నిర్మాణం పూర్తి చేయాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని, ప్రాజెక్టు నిర్మాణంలో సమయం వృథా కాకుండా డయా ఫ్రం వాల్ నిర్మాణం ఓదశకు రాగానే సమాంతరంగా ఈసిఆర్ఎఫ్ నిర్మాణం కూడా మొదలుపెడతామని తెలిపారు. పోలవరం ప్రాజెక్టు పనులు ఎప్పటికప్పుడు ప్రతి రోజూ ఎంతమేర జరిగాయని తెలుసుకుని దానికి అనుగుణంగా ప్రణాళికలు రూపొందించుకునేలా వెబ్సైట్ రూపొందిస్తున్నామని, ఎప్పటికప్పుడు పనుల వివరాలు వెబ్సైట్ లో అప్డేట్ చేస్తామని వివరించారు. ఉత్తరాంధ్ర, రాయలసీమలను సస్యశ్యామలం చేయాలన్న సీఎం చంద్రబాబు లక్ష్యానికి అనుగుణంగా రోజువారి రివ్యూలు నిర్వహించి పనులను వేగవంతం చేయడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రాజెక్ట్ లను పూర్తి చేయటమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామన్నారు. సమీక్షలో జలవనరుల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ సాయి ప్రసాద్, ఈఎన్సీ వెంకటేశ్వరరావు, ఆర్ అండ్ ఆర్ కమిషనర్, అధికారులు, ప్రాజెక్ట్ సీఈఎస్ఈలు తదితరులు పాల్గొన్నారు.

# సులభతర వాణిజ్యంలో ఏపీని మొదటి స్థానంలో నిలపాలి : సిఎస్

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : సులభతర వాణిజ్యం విషయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గత పదేళ్ళలో ఎక్కువ పర్యాయాలు దేశంలో మొదటి స్థానంలో నిలవడం జరిగిందని ఆస్థానాన్ని నిలబెట్టుకు నేందుకు సంబంధిత శాఖలు అవసరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ ఆదేశించారు.రాష్ట్రంలో ఈజ్ ఆఫ్ దూయింగ్ బిజినెస్ పై సోమవారం రాష్ట్ర సచివాలయంలో సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈజ్ ఆఫ్ దూయింగ్ బిజినెస్ ఇండెక్స్ అనేది ప్రపంచ బ్యాంక్ గ్రూప్ స్థాపించిన ర్యాంకింగ్ వ్యవస్థని వ్యాపారాలకు మెరుగైన, సాధారణంగా సరళమైన,నిబంధనలు అందుబాటులో ఉంటే సులభతర వాణిజ్యానికి అవకాశం ఉంటుందని తెలిపారు. 2024లో పరిశ్రమ మరియు అంతర్గత వాణిజ్య ప్రోత్సాహక విభాగం నేతృత్వంలోని వ్యాపార సంస్కరణల కార్యాచరణ ప్రణాళిక 2024 ద్వారా వ్యాపారం చేయడంలో సౌలభ్యాన్ని పెంచడంపై భారతదేశం ప్రత్యేక దృష్టి సారించిందని పేర్కొన్నారు. సులభతర వాణిజ్య విధానంతో రాష్ట్రానికి పెద్దఎత్తున పెట్టుబడులు ఆకర్షించేందుకు అవకాశం ఎక్కువగా ఉంటుందని ఆదిశగా ఆయా శాఖలు ఈజ్ ఆఫ్ దూయింగ్ బిజినెస్ అంశంలో ప్రత్యేక దృష్టి సారించి ఎపిని మొదటి స్థానంలో నిలిపేందుకు చర్యలు తీసుకోవాలని చెప్పారు.ఈజ్ ఆఫ్ దూయింగ్ బిజినెస్ అంశంలో ముఖ్యమంత్రి వర్యులు ప్రత్యేక దృష్టి పెట్టి ఎపికి ఉన్న మొదటి స్థానాన్ని నిలబెట్టుకునేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ఎప్పటికప్పుడు దిశా నిర్దేశం చేస్తున్న నేపధ్యంలో దీనిపై సంబంధిత శాఖలు ప్రత్యేక శ్రద్ధ వహించి ఎపిని అగ్రగామిగా నిలపాలని సిఎస్ విజయానంద్ ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వం బిసినెస్ రిఫార్మ్స్ యాక్షన్ ప్లాన్()2024కు సంబంధించి ఫిబ్రవరి 15 తుది గడువుగా పెట్టిందని కావున ఈనెల 10వతేదీ లోగా సంబంధిత శాఖలు ఈజ్ ఆఫ్ దూయింగ్ బిజినెస్ కు సంబంధించిన కంప్లయెన్స్ ప్రక్రియను పూర్తి చేయాలని సిఎస్ విజయానంద్ ఆదేశించారు. అంతకు ముందు రాష్ట్ర పరిశ్రమలు,వాణిజ్య శాఖ కార్యదర్శి డా.ఎన్.యువరాజ్ ఈజ్ ఆఫ్ దూయింగ్ బిజినెస్ కు సంబంధించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేస్తూ బిసినెస్ రిఫార్మ్స్ యాక్షన్ ప్లాన్()2024కు 28 శాఖలకు చెందిన 58 అంశాల్లో 435 రిఫార్మ్స్ కు చర్యలు తీసుకోవాల్సి ఉండగా ఇప్పటికే చాలా వరకూ రిఫార్మ్స్ కంప్లయన్స్ చేశారని మిగతా వాటిని కూడా త్వరితగతిన పూర్తి చేయాలని ఆయా శాఖలకు సూచించారు.

# పర్యాటక రంగానికి రాయితీలు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : పర్యాటక రంగానికి పలు రాయితీలు ఇచ్చేందుకు సిద్ధమని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేశ్ వెల్లడించారు. జీఎస్టీ, పవర్, మున్సిపల్ కార్పొరేషన్ చార్జీల విషయంలో రాయితీ ఉంటుంద న్నారు. విశాఖపట్టణంలో ఇవాళ రీజినల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ నిర్వహించారు. దీనికి 150 మందికి పైగా ఇన్వెస్టర్లు హాజరయ్యారు. రూ.1,217 కోట్ల విలువైన 8 పర్యాటక ప్రాజెక్టుల ఎంవోయూలపై మంత్రి దుర్గేశ్ సంతకాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంవోయూ చేసుకున్న 8 పర్యాటక ప్రాజెక్టులు కీలకమైనవిగా తెలిపారు. ఇన్వెస్టర్లు స్పష్టమైన ప్రతిపాదనలతో వస్తే సింగిల్ విండో ద్వారా అనుమతులు జారీ చేస్తామన్నారు. దరఖాస్తులు సమ ర్పించిన నెల రోజుల్లోనే సాధ్యాసాధ్యాలను పరిశీలించి ఎస్ ఆర్ నో చెబుతామన వెల్లడించారు. ఉత్తరాంధ్ర ప్రాంతానికి సంబంధించిన పర్యాటక అభివృద్ధికి ఉన్న అవకాశాలను, వనరులను ఆయా జిల్లాల కలెక్టర్లకు చక్కగా వివరించారని తెలిపారు. పర్యాటక రంగానికి పరిశ్రమ హోదా కల్పన పర్యాటకాభివృద్ధికి తొలిమె ట్టుగా భావిస్తున్నామని తెలిపారు. వీపీపీ విధానంలో అవసరమైతే 54 విధానంలో పర్యాటకాభివృద్ధి చేపడు తున్నామని పేర్కొన్నారు. విశాలమైన సముద్రతీరం ఉన్న ఏపీలో క్రూయిజ్ టూరిజంను డెవలప్ చేస్తే బాగుంటుందని భావిస్తున్నామన్నారు. త్వరలోనే విశాఖ కేంద్రంగా క్రూయిజ్ హబ్ ఏర్పాటుకానుంద న్నారు. ఎంటర్ టైన్ మెంట్, టూరిజంకు రియల్ హబ్ గా విశాఖపట్టణం నిలుస్తుందని తెలిపారు. కార్యక్ర మంలో శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, మాడుగుల శాసనసభ్యులు బండారు సత్యనారాయణ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## వచ్చే నెల 1 నుంచి పెరుగుతున్న

# రిజిస్ట్రేషన్ల విలువలు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఫిబ్రవరి 1 నుంచి రాష్ట్రంలో రిజిస్ట్రేషన్ల విలువలు పెంచు తున్నట్లు రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ వెల్లడించారు. ఆయన సోమవారం విలేకరులతో మాట్లాడుతూ రెవెన్యూ సదస్సుల ద్వారా వచ్చిన సమస్యలన్నీ ఒక్కొక్క టిగా పరిష్కరిస్తామన్నారు. భూముల హేతుబద్ధీ కరణ చేయనున్నట్లు పేర్కొన్నారు. అమరావతి పరిధిలోని 29 గ్రామాల్లో భూముల విలువ పెంచడం లేదన్నారు. విజయవాడ, భోగాపురం పరిసర ప్రాంతాల్లో పెరిగే అవకాశం ఉందని చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అటు సంక్షేమం, ఇటు యువతకు ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్వర్నిశలు శ్రమిస్తున్నారని పేర్కొన్నారు. 20 లక్షల మంది యువతకు ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో దావోస్ పర్యటనలో ఏపీ బ్రాండ్ ఇమేజ్ ను చంద్రబాబు, లోకేశ పునఃప్రతిష్టించారని పేర్కొన్నారు. వారిద్దరి శ్రమ కారణంగా రాష్ట్రానికి మరిన్ని కంపెనీలు రాబోతున్నట్లు ప్రకటించారు. రాష్ట్ర రాజకీయ చిత్రపటంపై చెరగని సంతకంలా నిలిచిన లోకేశ్ 'యువగళం' పాదయాత్ర ప్రారంభమై నేటికి రెండేళ్లు అయిందన్నారు. ఐదేళ్ల జగన్ రెడ్డి అరాచక పాలనపై పూరించిన సమరశంఖమే 'యువగళం' అని పేర్కొన్నారు. యువగళం స్ఫూర్తితో ప్రజలంతా ఉప్పెనలా కదిలి ప్రజా కంటక ప్రభుత్వానికి చరమ గీతం పాడారని మంత్రి సత్య ప్రసాదొలిపారు.

## గ్రామీణ ప్రాంతాల్లో 3,

# పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్ల స్థలాలు

● మార్గదర్శకాలు విడుదల చేసిన రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియా

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఎన్నికల హామీల అమలు దిశగా కూటమి ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. 'అందరికీ ఇళ్లు' కార్యక్రమంలో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్ల చొప్పున స్థలాలు ఇచ్చే అంశంపై ప్రభుత్వం మార్గదర్శకాలు విడుదల చేసింది. ఈ మేరకు రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియా ఉత్తర్వులు జారీ చేసారు. అందరికి ఇళ్లు ప్రాతిపదికన కేటాయించిన స్థలాలకు రాష్ట్ర ప్రభుత్వం కన్వేయన్స్ డీడ్ ఇస్తుందని ఉత్తర్వుల్లో వెల్లడించారు. 10 ఏళ్ల కాలపరిమితితో ఫ్రీ హోల్డ్ హక్కులను కల్పించేలా ఈ కన్వేయన్స్ డీడ్ ఉంటుందని స్పష్టం చేశారు. రెండేళ్ల లోగా ఇంటి నిర్మాణం చేపట్టాలని సిసోడియా తెలిపారు. జీవితకాలంలో ఒక్కసారి మాత్రమే ఉచిత ఇళ్ల పట్టా ఇచ్చేలా విధివిధానాలు రూపొందించారు. ఇంటి పట్టా ఇచ్చిన రెండేళ్ల లోగా ఇంటి నిర్మాణం చేపట్టాల్సి ఉందని తెలిపారు. దారిద్ర్య రేఖ దిగువన ఉన్నకుటుంబాలకు మాత్రమే ఉచిత ఇంటి స్థలం కేటాయించేలా నిర్ణయం తీసుకున్నారు. లబ్దిదారుకు ఏపీలో ఎక్కడా నివాస స్థలం, లేదా సొంత ఇల్లు ఉండకూడదని నిబంధనల్లో ప్రభుత్వం పేర్కొంది. అలాగే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ఏ గృహ నిర్మాణ పథకంలోని లబ్దిదారులు దీనికి అర్హులు కాదని తెలిపింది. సమన్వయం కోసం అధికారుల కమిటీ నియమించినట్లు సిసోడియా తెలిపారు. దీంతో పాటు వివిధ అర్హతా నిబంధనల్ని పేర్కొంటూ మార్గదర్శకాలు జారీ చేసారు. రెవెన్యూ శాఖ మంత్రి చైర్మన్గా, పురపాలక, హౌసింగ్ మంత్రులు, ఇతర ఉన్నతాధికారులు సభ్యులుగా ఏర్పాటైన కమిటీ ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తుందన్నారు. వివిధ ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం కోసం కూడా అధికారుల కమిటీని నియమిస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసింది.

# రోజువారి విచారణకు రావాల్సిందే

## సుప్రీం ఆదేశాలు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : మాజీ ముఖ్యమంత్రి జగన్ కు సుప్రీంకోర్టులో బిగ్ రిలీఫ్ దక్కింది. జగన్ కేసులను వేరే రాష్ట్రానికి బదిలీ చేయాలని.. జగన్ బెయిల్ రద్దు చేయాలంటూ ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామ రాజు సుప్రీం లో పిటీషన్లు దాఖలు చేసారు. సుదీర్ఘ విచారణ అనంతరం ఈ రోజు సుప్రీంకోర్టు ధర్మాసనం ఈ పిటీషన్ల పైన కీలక నిర్ణయం వెల్లడించింది. ఇదే సమయంలో పిటీషన్ల దాఖలు.. విచారణ పైన ఆసక్తి కర వ్యాఖ్యలు చేసింది. తాజా నిర్ణయం జగన్ కు ఊరట ఇవ్వనుంది. మాజీ సీఎం జగన్ పై రఘురామ రాజు దాఖలు చేసిన కేసుల్లో సుప్రీం కోర్టులో కీలక పరిణామాలు చోటు చేసుకున్నాయి. జగన్ కేసుల విచారణలో జాప్యం పై రఘురామ సుప్రీంను ఆశ్రయించారు. దీని పైన విచారణ చేసిన సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు ఇచ్చింది. జగన్ కేసులు ఇతర రాష్ట్రాలకు బదిలీ చేయాల్సిన అవసరం ఏంటని ప్రశ్నించింది. కేసులను మిమ్మల్ని పర్యవేక్షించమంటారా అంటూ అసహనం వ్యక్తం చేసింది. బెయిల్ రద్దుకు కారణాలు లేవని వ్యాఖ్యానించింది. రద్దు చేయాల్సిన అవసరం లేదని పేర్కొంది. పిటీషన్ ను డిస్మిస్ చేస్తామని పేర్కొనటంతో రఘురామ తరవు న్యాయవాది తమ పిటీషన్ ఉప సంహరించుకుంటున్నట్లు వెల్లడించారు. దీంతో, జగన్ బెయిల్ రద్దు .. జగన్ కేసుల విచారణ మరో రాష్ట్రానికి బదిలీ చేయాలనే పిటీషన్ల విషయంలో జగన్ కు ఇప్పుడు బిగ్ రిలీఫ్ దక్కింది. ఈ పిటీషన్ పైన విచారణ చేసిన జస్టిస్ నాగ రత్న, జస్టిస్ సతీష్ చంద్ర శర్మల ధర్మాసనం ఈ రోజు ఆదేశాలు జారీ చేసింది. జగన్ కేసుల్లో గత 12 ఏళ్ల కాలంగా విచారణ ముందుకు వెళ్లటం లేదని రఘురామ తన పిటీషన్ లో పేర్కొన్నారు. ఈ కేసులో జగన్ తో పాటుగా సీబీఐ వాదనలు ధర్మాసనం పరిగణలోకి తీసుకుంది. కేసుల వివరాలు.. విచారణ స్థితిని వివరిస్తూ సీబీఐ కోర్టులో అఫిడవిట్ దాఖలు చేసింది. ఇక, సుప్రీంకోర్టు లో ఇప్పుడు రఘురామ తన పిటీషన్లను విత్ డ్రా చేసుకోవటంతో జగన్ కు భారీ ఊరట దక్కింది. అయితే సుప్రీం కోర్టు మరో కీలక ఆదేశాలు జారీ చేసింది. జగన్‌ను కేసులను రోజు వారీ విచారణ చేపట్టాలని న్యాయస్థానం ఆదేశించింది. జగన్ కేసుల బదిలీకి నిరాకరించింది సుప్రీంకోర్టు. తెలంగాణ హైకోర్టులో జగన్ అక్రమాస్తుల కేసు పర్యవేక్షణ నేపథ్యంలో వేరే రాష్ట్రానికి బదిలీ చేయాల్సిన అవసరం లేదని సుప్రీం ధర్మాసనం స్పష్టం చేశారు. అలాగే జగన్ బెయిల్‌ను రద్దు చేయాలన్న పిటిషన్‌పై కూడా ప్రత్యేకంగా విచారణ అవసరం లేదని చెప్పింది.



# తిరుపతన్నకు సుప్రీం బెయిల్

● ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో అదనపు ఎస్పీ

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో అదనపు ఎస్పీ తిరుప తన్నకు సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేసింది. 10 నెలలుగా పిటిషనర్ జైలులో ఉన్నారని సర్వోన్నత న్యాయస్థానం వ్యాఖ్యానించింది. ఈ కేసులో ఇప్ప టికే ఛార్జిషీట్ దాఖలు చేశారన్నారు. ఇంకా జైలులో ఉండాల్సిన అవసరం కని పించడం లేదని పేర్కొంది. ట్రయల్‌కు తిరుపతన్న పూర్తిగా సహకరించాలి, జాప్యం చేయడానికి ప్రయత్నించవద్దు. సాక్షులను ప్రభావితం చేసినా, కేసులో ఆధారాలు చెరిపేయడానికి ప్రయత్నించినా రాష్ట్ర ప్రభుత్వం బెయిల్ రద్దుకు కోర్టును ఆశ్రయించవచ్చు. పాస్‌పోర్టు రద్దు సహా ఇతర బెయిల్ షరతులు అన్నింటినీ ట్రయల్ కోర్టు ఇస్తుంది అని సుప్రీంకోర్టు తెలిపింది. అంతకు ముందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరవు న్యాయవాది లూథ్రా వాదనలు విని పించారు. ఫోన్ ట్యాపింగ్‌లో తిరుపతన్నే ప్రధాన నిందితుడని ఆయన తెలి పారు. దీనిలో ఆయన పాత్రపై దర్యాప్తునకు మరో 4 నెలల సమయం పడుతుం దన్నారు. కొంత మంది కీలక సాక్షులను ఇంకా విచారించాల్సి ఉందని చెప్పారు. ఈ నేపథ్యంలో తిరుపతన్నకు బెయిల్ ఇవ్వొద్దన్నారు.
రాజకీయ నేతల ఆదేశాల తో హైకోర్టు జడ్జిల ఫోన్లు కూడా ఆయన ట్యాపింగ్ చేశారని ఆరోపించారు. ఆధా రాలు చెరిపేయడంలో కూడా కీలకంగా ఉన్నారన్నారు. ఎన్నికల ఫలితాలు వచ్చి న వెంటనే ఆధారాలన్నీ ధ్వంసం చేశారని వివరించారు. తిరుపతన్న పాస్‌పో ర్టును వెంటనే సరెండర్ చేసేలా ఆదేశాలు ఇవ్వాలన్నారు. కేసులో కీలకమైన ఇద్దరు నిందితులు ఇప్పటికే విదేశాలకు పారిపోయారని లూథ్రా తెలిపారు.



# ఇది ఎన్నికల ర్యాలీ కాదు.. ఒక యుద్ధం

● రాజ్యాంగాన్ని పరిరక్షించేందుకు కలిసికట్టుగా పోరాడాలి
● ఇండోర్‌లో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ ర్యాలీలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి
● రాజ్యాంగ పరిరక్షణకు రాహుల్ గాంధీతో కలిసి మనం ఈ పోరాటం చేస్తున్నామన్న సీఎం

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లో జాతీయ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జై బావు, జై భీమ్, జై సంవిధాన్ ర్యాలీలో తెలం గాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. రాజ్యాంగ పరిరక్షణకు రాహుల్ గాంధీతో కలిసి మనం ఈ పోరాటం చేస్తున్నామని అన్నారు. ఇది ఎన్నికల ర్యాలీ కాదు ఇది ఒక యుద్ధం అని పేర్కొ న్నారు. ఈ యుద్ధం రాజ్యాంగ పరిరక్షణ కోసం పోరాడేవారికి, రాజ్యాంగాన్ని మార్చాలనుకునేవారికి మధ్య జరుగుతోందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ప్రధానిగా మోదీ బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి రాజ్యాంగాన్ని మార్చేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. రాహుల్ గాంధీ ఈ విషయాన్ని ముందుగానే గుర్తించి రాజ్యాంగ పరిరక్షణకు పోరాడుతున్నారని తెలిపారు. గజనీ మహమ్మద్ హిందుస్తాన్‌ను దోచుకోవడానికి ప్రయత్నించినట్లు రాజ్యాంగాన్ని మార్చాలని మోదీ ప్రయత్నిస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. కానీ ఆయన ప్రయత్నం ఫలించడం లేదు.. ఎందుకంటే ఆనాడు బ్రిటిషర్ల నుంచి మహాత్మా గాంధీ దేశాన్ని రక్షించినట్లు భారతీయ జనతాపార్టీ పేరుతో చలామని అవుతున్నా బ్రిటిష్ జనతా పార్టీని ఎదుర్కొనేందుకు రాహుల్ గాంధీ నిలబడ్డారని అన్నారు. ఈ యుద్ధంలో మనమంతా రాహుల్ గాంధీతో కలసి నడవాలని రేవంత్ రెడ్డి తెలిపారు. రాజ్యాంగాన్ని పరిరక్షించేందుకు మనమంతా కలిసికట్టుగా పోరాడాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. ఇది రెండు పరివార్‌ల మధ్య జరుగుతున్న యుద్ధం అని అన్నారు. ఒకటి గాంధీ పరివార్ మరొకటి గాడ్సే పరివార్ అని తెలిపారు. గాడ్సే పరివార్ వైపు నుంచి మోదీ గాంధీ పరివార్ వైపు నుంచి రాహుల్ గాంధీ పోరాడుతున్నారని పేర్కొన్నారు. అందుకే మనమంతా గాంధీ పరివార్గా రాహుల్ గాంధీకి మద్దతుగా నిలవాలని తెలిపారు. రాహుల్ గాంధీ నేతృత్వంలో దేశంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి రాజ్యాంగాన్ని పరిరక్షించాలని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు..



# ద్వైపాక్షిక సంబంధాలకు రెడీ

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: అయిచి ప్రిఫెక్చర్ తో ద్వైపాక్షిక సంబంధాలకు రెడీ... మంత్రి శ్రీధర్ బాబుజపాన్ లోని అయిచి రాష్ట్రం (ప్రిఫెక్చర్) తో ద్వైపాక్షిక ఆర్థిక సంబంధాలకు తెలంగాణా ఆహ్వానం పలుకుతోందని రాష్ట్ర ఐటి, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. సోమవారం నాడు తనతో భేటీ అయిన జపాన్ లోని అయిచి ప్రిఫెక్షర్ ప్రతినిధులతో ఆయన సచివాలయంలో మాట్లాడారు. రెండు రాష్ట్రాలు వాణిజ్య, పారిశ్రామిక రంగాల్లో పరస్పరం సహరించుకోవాలని శ్రీధర్ బాబు సూచించారు. అయిచీ రాష్ట్రం టొయోటా కార్ల పరిశ్రమతో పాటు, ఏరోస్పేస్, ఆటోమొబైల్, రోబోటిక్స్, యంత్ర పరికరాల తయారీలో అగ్రగామిగా ఉంది. ఇటీవలే ఆ రాష్ట్రం స్టేషన్ ఏఐ పేరుతో జపాన్ లోనే అతిపెద్ద అంకుర సంస్థల ఇన్ క్యుబేషన్ కేంద్రాన్ని ప్రారంభించింది. తెలంగాణా రాష్ట్రంలోని టీ హబ్ కూడా అంకుర సంస్థల ప్రోత్సాహంలో దేశంలో ప్రముఖంగా నిలుస్తోందని శ్రీధర్ బాబు తెలిపారు. అయిచీ అసెంబ్లీ సభ్యుడు, ప్రతినిధి బృందానికి నాయకత్వం వహించిన హిరోహిటో కొండో 2026 లో తమ రాష్ట్రంలో జరిగే 20 వ ఏషియా క్రీడలకు మంత్రి శ్రీధర్ బాబును ఆహ్వానించారు. అక్కడి గిబ్లి యానిమేషన్ పార్క్ ప్రపంచవ్యాప్తంగా పర్యాటకులను ఆహ్వానిస్తోందని కొండో మంత్రి దృష్టికి తెచ్చారు. ద్వైపాక్షిక సంబంధాలతో ఇరు ప్రాంతాలు ప్రయోజనం పొందేలా సహకారం కొనసాగించాలని ఆయన ఆకాంక్షించారు. సమావేశంలో ఇండోబాక్స్ ఇండియా ఎండీ డైసుకే టాంజీ, షిన్యా సుకాడా, నాచారంలోని సపల ఆర్గానిక్స్ సిఇఓ పైడి ఎల్లారెడ్డి, అసెంబ్లీ కార్యదర్శి డా. వి. నర్సింహాచార్యులు, ముఖ్యమంత్రి కార్యాలయ ప్రిన్సిపల్ సెక్రటరీ డా. జి. చంద్రశేఖర్ రెడ్డి, ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, టిజిఐఐసి ఎండీ డా. విష్ణువర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వంలో రైతు భరోసా ప్రారంభం

● వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: 4,41, 911 మంది రైతుల ఖాతాలలో నేడు జమ అయిన 569 కోట్ల రూపాయలు మంత్రి తుమ్మల గౌరవ ముఖ్యమంత్రి గారి చేతుల మీదుగా జనవరి 26న రైతుభరోసా పథకం ప్రారంభమయిందని వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు గారు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ... సాగు చేస్తున్న ప్రతి ఎకరానికి రూ. 6000 చొప్పున అర్హులైన ప్రతి రైతుకు రైతు భరోసా పథకాన్ని వర్తింపచేస్తామన్నారు. నిన్న ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభమయిన రైతు భరోసా నిధులు జిల్లాలో ప్రతి మండలానికి ఒక్కో గ్రామం చొప్పున మొదట విడుదల చేయడం జరిగిందని తెలిపారు. విడుదల చేసిన నిధులు ఈ రోజు రైతుల అకౌంట్లలో జమ చేయబడ్డాయన్నారు. (రైతు భరోసా నిధుల విడుదల రెవెన్యూ గ్రామాల వారీ జరుగుతుంది కనక కొన్ని జిల్లాలలో మండలానికి ఒకటి కంటే ఎక్కువ గ్రామాల సంఖ్య కనపడ్తుంది). జిల్లాల వారిగా విడుదలైన నిధుల వివరాలు. ఆదిలాబాద్ జిల్లాలో 17 మండలాలలోని 21 గ్రామాలకు చెందిన 6,411 మంది రైతులకు 14.49 కోట్లుభద్రాద్రి కొత్తగూడం జిల్లాలో 23 మండలాలోని 25 గ్రామాలకు చెందిన 22,242 రైతులకు 39.07 కోట్లు. హన్మకొండ జిల్లాలో 12 మండలాలోని 12 గ్రామాలకు చెందిన 12,545 రైతులకు 14.30 కోట్లు జగిత్యాల జిల్లాలో 20 మండలాలోని 20 గ్రామాలకు చెందిన 22,242 రైతులకు 39.07 కోట్లు జనగామ జిల్లాలో 12 మండలాలోని 12 గ్రామాలకు చెందిన 12,320 రైతులకు 15.91 కోట్లు జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో 12 మండలాలోని 12 గ్రామాలకు చెందిన 7,073 రైతులకు 8.67 కోట్లు. జోగులాంబ గద్వాల జిల్లాలో 13 మండలాలోని 13 గ్రామాలకు చెందిన 7,829 రైతులకు 12.47 కోట్లు. కామారెడ్డి జిల్లాలో 22 మండలాలోని 24 గ్రామాలకు చెందిన 9,062 రైతులకు 8.35 కోట్లు కరీంనగర్ జిల్లాలో 15 మండలాలోని 15 గ్రామాలకు చెందిన 14,226 రైతులకు 15.96 కోట్లు. ఖమ్మం జిల్లాలో 21 మండలాలోని 21 గ్రామాలకు చెందిన 20,802 రైతులకు 28.42 కోట్లు కోమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలో 15 మండలాలోని 19 గ్రామాలకు చెందిన 4,344 రైతులకు 8.62 కోట్లు.
మహబూబాబాద్ జిల్లాలో 18 మండలాలోని 19 గ్రామాలకు చెందిన 14,611 రైతులకు 18.14 కోట్లు, మహబూబ్ నగర్ జిల్లాలో 16 మండలాలోని 16 గ్రామాలకు చెందిన 14,575 రైతులకు 17.27 కోట్లు, మంచిర్యాల జిల్లాలో 16 మండలాలోని 17 గ్రామాలకు చెందిన 7,143 రైతులకు 8.72 కోట్లు.మెదక్ జిల్లాలో 21 మండలాలోని 21 గ్రామాలకు చెందిన 14,833 రైతులకు 14.06 కోట్లు. మేడ్చల్ జిల్లాలో 5 మండలాలోని 5 గ్రామాలకు చెందిన 2,706 రైతులకు 3.14 కోట్లు.ములుగు జిల్లాలో 9 మండలాలోని 9 గ్రామాలకు చెందిన 6,678 రైతులకు 8.26 కోట్లు. నాగర్ కర్నూల్ జిల్లాలో 20 మండలాలోని 20 గ్రామాలకు చెందిన 16,806 రైతులకు 23.05 కోట్లు. నల్లగొండ జిల్లాలో 31 మండలాలోని 31 గ్రామాలకు చెందిన 35,568 రైతులకు 46.93 కోట్లు నారాయణపేట జిల్లాలో 13 మండలాలోని 13 గ్రామాలకు చెందిన 9,348 రైతులకు 13.87 కోట్లు. నిర్మల్ జిల్లాలో 18 మండలాలోని 18 గ్రామాలకు చెందిన 7,912 రైతులకు 10.56 కోట్లు




నిజామాబాద్ జిల్లాలో 31 మండలాలోని 31 గ్రామాలకు చెందిన 35,568 రైతులకు 46.93 కోట్లు. పెద్దపల్లి జిల్లాలో 13 మండలాలోని 13 గ్రామాలకు చెందిన 9,885 రైతులకు 10.14 కోట్లు, రాజన్న సిరిసిల్ల జిల్లాలో 12 మండలాలోని 12 గ్రామాలకు చెందిన 9,724 రైతులకు 12.26 కోట్లు. రంగారెడ్డి జిల్లాలో 21 మండలాలోని 21 గ్రామాలకు చెందిన 15,597 రైతులకు 20.32 కోట్లు, సంగారెడ్డి జిల్లాలో 25 మండలాలోని 25 గ్రామాలకు చెందిన 19,933 రైతులకు 24.15 కోట్లు, సిద్దిపేట జిల్లాలో 26 మండలాలోని 26 గ్రామాలకు చెందిన 31,170 రైతులకు 36.76 కోట్లు, సూర్యాపేట జిల్లాలో 23 మండలాలోని 23 గ్రామాలకు చెందిన 29,352 రైతులకు 37.84 కోట్లు, వికారాబాద్ జిల్లాలో 20 మండలాలోని 20 గ్రామాలకు చెందిన 8,609 రైతులకు 11.18 కోట్లు,.వనపర్తి జిల్లాలో 15 మండలాలోని 15 గ్రామాలకు చెందిన 9,441 రైతులకు 12.25 కోట్లు, వరంగల్ జిల్లాలో 11 మండలాలోని 11 గ్రామాలకు చెందిన 11,386 రైతులకు 12.86 కోట్లు, యాదాద్రి భువనగిరి జిల్లాలో 17 మండలాలోని 17 గ్రామాలకు చెందిన 17,576 రైతులకు 26.95 కోట్ల రూపాయలు విడుదల చేయడం జరిగిందన్నారు.

# వైభవంగా సరస్వతి నది పుష్కరాలు

● దేవాదయ శాఖ మంత్రి కొండా సురేఖ



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వరం క్షేత్రంలో ఈ యేడాది మే 15 నుంచి 26 వరకు నిర్వహించనున్న సరస్వతి నది పుష్కరాలకు ఏర్పాట్ల కోసం అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రివర్యులు కొండా సురేఖ ఆదేశాల మేరకు దేవాదాయ శాఖ రూ. 25 కోట్లను మంజూరు చేసింది. ఈ మేరకు దేవాదాయ శాఖ కమిషనర్ ఉత్వర్వులిచ్చారు. సరస్వతీ నది పుష్కరాలకు లక్షలాదిగా భక్తులు వచ్చే పరిస్థితుల నేపథ్యంలో భక్తులకు మౌలిక సౌకర్యాల కల్పనతో పాటు, స్నాన ఘట్టాల నిర్మాణం, రోడ్ల విస్తరణ, డ్రైనేజీల నిర్మాణం తదితర పనులను పకడ్బందీగా చేపట్టాలని మంత్రి సురేఖ దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, కమిషనర్ శ్రీధర్ లను ఆదేశించారు. అన్ని శాఖలు సమన్వయంతో పనులు చేపట్టి పుష్కరాలను విజయవంతంగా నిర్వహించాలని మంత్రి సురేఖ సూచించారు. రాష్ట్ర ఏర్పాటుకు పూర్వం 2013లో వచ్చిన సరస్వతీ నది పుష్కరాలను కాంగ్రెస్ ప్రభుత్వమే నిర్వహించిన విషయాన్ని మంత్రి సురేఖ గుర్తు చేశారు. స్వరాష్ట్రంలో గతంలో కంటే మిన్నగా ఆధ్యాత్మిక శోభ వెల్లివిరిసేలా, అత్యంత వైభవోపేతంగా సరస్వతీ నది పుష్కరాలను నిర్వహిస్తామని మంత్రి సురేఖ స్పష్టం చేశారు.

# తెలంగాణలో బీజేపీకి అనుకూలం

● కిషన్ రెడ్డి అధ్యక్షతన ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం ● రాష్ట్రంలో 70 శాతం మండలాల్లో 3 ఎమ్మెల్సీ ఎన్నికలు మూడు స్థానాలు గెలిచి తీరాలి
● బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అధ్యక్షతన ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తమిళనాడు, కర్నాటక బీజేపీ సహా ఇంచార్జి పొంగులేటి సుధాకర్ రెడ్డి, పలువురు బీజేపీ నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో 70 శాతం మండలాల్లో 3 ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగుతున్నాయి.. రాష్ట్రంలో వాతావరణం బీజేపీకి అనుకూలంగా ఉంది.. దీన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. మూడు సీట్లు గెలిచిన సానుకూల పరిస్థితులు బీజేపీకి ఉన్నాయన్నారు. మూడు స్థానాలు గెలిచి తీరాలని కిషన్ రెడ్డి సూచించారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోసం పూర్తి స్థాయి కమిటీలు ఏర్పాటు చేసుకుందాం.. బూత్, అసెంబ్లీ, జిల్లా స్థాయిలో సమన్వయ కమిటీలు ఏర్పాటు చేసుకొందామన్నారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో ప్రజలు బీజేపీ వైపే ఉన్నారని తెలిపారు. మండలి ఎన్నికల ద్వారా దాన్ని మనం రుజువు చేయాలి.. ఓటర్‌ను నేరుగా కలిసేలా ప్రచారం చేయాలని పేర్కొన్నారు. పోలింగ్ బూత్ స్థాయిలో పని విభజన చేసుకోవాలి.. త్వరలో జిల్లా లేదా అసెంబ్లీ వారీగా వర్క్ షాప్ నిర్వహించుకుందామని కిషన్ రెడ్డి తెలిపారు.
తమిళనాడు, కర్నాటక బీజేపీ సహా ఇంచార్జి పొంగులేటి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ.. ఓటు బ్యాంక్ రాజకీయాలు తప్ప కాంగ్రెస్ పార్టీ దేశానికి చేసిందేమీ లేదని విమర్శించారు. అంబేద్కర్, అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని అవమాన పరిచింది కాంగ్రెస్ పార్టీ అని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ తన చరిత్రను మరిచి వ్యవహరిస్తుంది.. కేంద్రం ఇచ్చే సంక్షేమ పథకాలకు ముఖ్యమంత్రి పేరు పెట్టుకోవడం ఫెడరల్ స్ఫూర్తిగా విరుద్ధంగా ఉందని అన్నారు. బేషరుతుగా కేంద్ర ఇచ్చే సంక్షేమ పథకాల మీద ప్రధాని బొమ్మ పెట్టాలని పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ఎలాంటి కక్ష్య పూరితంగా వ్యవహరించకుండా పెద్ద ఎత్తున, నిధులు కేటాయిస్తుందని వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్రానికి నిధులు రావడం లేదని కక్ష్య పూరితంగా విష ప్రచారం చేస్తున్నారు.. ఇచ్చిన వాగ్దానాల నుంచి ప్రజలను డైవర్ట్ చేసేందుకు ప్రభుత్వం హైడ్రా, మూసీ అంటూ హడావుడి చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు.. పద్మ అవార్డుల మీద తప్పుడు రాజకీయాలు చేయడం సరైంది కాదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన రకరకాల వాగ్దానాలు అమలు చేయడంపై దృష్టి పెట్టాలని సుధాకర్ రెడ్డి తెలిపారు.



# శ్రీచైతన్య విద్యాసంస్థలకు భారీ షాక్

● ఫుడ్ సేఫ్టీ అధికారుల సీరియస్ ● సెంట్రల్ కిచెన్ లైసెన్స్‌ను రద్దు చేస్తూ ఆదేశాలు



తెలంగాణ బ్యూరో ప్రతినిధిః మాదాపూర్లోని శ్రీచైతన్య విద్యాసంస్థల సెంట్రల్ కిచెన్ లైసెన్స్‌ను ఆహార భద్రతా విభాగం అధికారులు రద్దు చేశారు. గత శుక్రవారం శ్రీచైతన్య కిచెన్‌ను ఫుడ్ సేఫ్టీ అధికారులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. వేల మందికి భోజనం తయారు చేస్తున్న వంటగదిలో పాడైపోయిన ఆహార పదార్థాలు ఉన్నట్లు గుర్తించారు. సుమారు 125 కిలోల గడువు తీరిన ఆహార పదార్థాలను అధికారులు సీజ్ చేశారు. బియ్యం, కూరగాయలు, పప్పుదినుసులను అపరిశుభ్ర వాతావరణంలో స్టోర్ చేస్తున్నట్టు గుర్తించారు. కిచెన్, స్టోర్ రూమ్‌లో బొద్దింకలు, ఎలుకలు తిరుగుతున్నట్టు తేల్చారు. ఈ వంటగది నుంచే గ్రేటర్ హైదరాబాద్‌లోని చైతన్య కాలేజీల హాస్టళ్లకు ఆహారం సరఫరా చేస్తున్నట్టు అధికారులు గుర్తించారు. ఇక్కడ వండే భోజనాన్నే హాస్టళ్లలోని వేల మంది విద్యార్థులకు రోజూ అందజేస్తున్నట్లు నిర్ధారించారు. కిచెన్ మొత్తం అపరిశుభ్రంగా ఉండడంపై ఆహార భద్రతా విభాగం అధికారులు యాజమాన్యంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో కిచెన్‌ను సీజ్ చేయాలని, ఫుడ్ లైసెన్స్ రద్దు చేయాలని ఉన్నతాధికారులకు నివేదిక ఇచ్చారు.




# ఆర్టీసీలో సమ్మె సైరన్

● నోటీసులు ఇచ్చిన ఆర్టీసీ సంఘాలు
● తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్

తెలంగాణ బ్యూరో ప్రతినిధిః తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ యాజమాన్యానికి ఆర్టీసీ జేఏసీ సమ్మె నోటీసు ఇచ్చింది. ఆర్టీసీ ఎండీ సజ్జనార్ సెలవులపై ఉండటంతో బస్‌భవన్ లోపల ఈడీ మునిశేఖర్‌కు కార్మిక సంఘాలు సోమవారం నాడు నోటీసు ఇచ్చారు. ఆర్టీసీ క్రాస్ రోడ్స్ బస్ భవన్ వద్దకు భారీగా ఆర్టీసీ కార్మిక సంఘాలు చేరుకున్నాయి. దీంతో బస్‌భవన్ వద్ద హైటెన్షన్ వాతావరణం నెలకొంది. ఎలక్ట్రిక్ బస్సులు తీసుకొస్తే డ్రైవర్ల ఉపాధి కోల్పోయే అవకాశం ఉన్నందున ప్రభుత్వం ఆర్టీసీ బస్సులను కొనుగోలు చేసి ఉన్న డ్రైవర్లనే కొనసాగించాలని డిమాండ్ చేశారు. అలాగే ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని, 21వ వేతన సవరణ సంఘం ఏర్పాటు చేయాలని ఆర్టీసీ జేఏసీ డిమాండ్ చేస్తోంది. సమ్మె నోటీసు ఇచ్చిన తర్వాత ఒకటి రెండు రోజుల్లో ప్రభుత్వం స్పందించే అవకాశం ఉంది. లేనిపక్షంలో సమ్మె చేసే ఆలోచనలో ఆర్టీసీ సంఘం ఉన్నట్లు తెలుస్తోంది. అయితే సమ్మెకు ఆర్టీసీ ఉద్యోగులు సహకరిస్తారా లేదా అనేది ఉత్కంఠంగా మారింది. కాగా.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి తమను పట్టించుకోవడం లేదని.. తమ సమస్యలను పరిష్కరించడం లేదని ఆర్టీసీ కార్మికులు చెబుతున్నారు.
ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయకపోవడంపై ఆర్టీసీ కార్మికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్న పరిస్థితి. ఎలక్ట్రిక్ ఆర్టీసీ బస్సుల వల్ల ఉపాధి కోల్పోయే అవకాశం ఉందని.. అలాగే ఆర్టీసీ ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి వెళ్లిపోయే ప్రమాదం ఉందని కార్మికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆర్టీసీ కార్మికుల హక్కులను కాలరాస్తున్నారని మండిపడుతున్నారు. అలాగే ప్రభుత్వం అమలులోకి తీసుకువచ్చిన మహిళలకు ఉచిత బస్సు పథకం కారణంగా పనిభారం కూడా పెరిగిందని కార్మికులు వాపోతున్నారు. ఈవీ బస్సులను స్వాగతిస్తున్నామని.. కానీ ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి వెళ్లడాన్ని వ్యతిరేకిస్తున్నామని స్పష్టం చేశారు. సర్వీసుల్లో ఉన్నవారి సమస్యలే కాదు.. రిటైర్డ్ అయిన వారి సమస్యలు ఇంకా తీరనే లేదని, పెండింగ్‌లో బకాయిలు, అడుగు పడని పేస్కేళ్లు, చెల్లించని సీసీఎస్ బకాయిలు, డీఏ బకాయిలు, యూనియన్ల ఏర్పాటు, ప్రభుత్వంలో విలీనం, ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా జీతాల సవరణ ఎన్నో హామీలు ఇచ్చారని ఆర్టీసీ జేఏసీ పేర్కొంది. నోటీసులపై ప్రభుత్వం స్పందించని పక్షంలో సమ్మెకు దిగుతామని ఆర్టీసీ జేఏసీ స్పష్టం చేసింది.

తెలంగాణ ప్రభుత్వం
జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయం, మహిళలు, పిల్లలు, వికలాంగులు & సీనియర్ సిటిజన్స్ విభాగం, హైదరాబాద్ కలెక్టరేట్, లక్డికాపూల్, హైదరాబాద్

ప్రకటన

లేఖ నెం. 2768/ICPS/2022 తేది: 23-01-2025




1. పిల్లలను హైదరాబాద్-38 లోని యూసుఫ్ గూడలోని సారథి స్టూడియోస్ పక్క న, H.No.8-3-222లో ఉన్న ప్ర త్యేక దత్తత ఏజెన్సీ కస్టడీలో ఉంచారు. 2. పిల్లల ఫోటోగ్రాఫ్ (04). 3. జీవసంబంధమైన తల్లిదండ్రులు పైన పేర్కొన్న పిల్లలను క్లెయిమ్ చేయడానికి రుజువుతో ప్రచురణ తేదీ నుండి 30 రోజులలోపు క్రింద సంతకం చేసిన వ్యక్తిని సంప్రదించవచ్చు, లేకుంటే ఆ బిడ్డను విడిచిపెట్టబడినదిగా ప్రకటిస్తారు మరియు ప్రభుత్వం సూచించిన నిబంధనల ప్రకారం దత్తతకు ఇస్తారు.

సం/- జిల్లా సంక్షేమ అధికారి, మహిళా, శిశు, వికలాంగుల & వయోవృద్ధుల విభాగం, హైదరాబాద్
DIPR.RO.No.9680-DP/CL/Advt/1/2022-23, Dt : 27-01-2025

# జాప్యం ఎందుకు?

● కులగణన పూర్తి చేశామని ప్రకటించిన ప్రభుత్వం ● రిజర్వేషన్లను ఎందుకు పెంచడంలేదు
● బీసీలకు స్థానిక సంస్థల కోటాలో 42% రిజర్వేషన్లు పెంచాలి ● అసెంబ్లీలో బిల్లు పెట్టి రిజర్వేషన్లు అమలు చేయాలి
● జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: రాష్ట్రంలో బీసీ కులగణన పూర్తి చేశామని ప్రకటించిన ప్రభుత్వం, స్థానిక సంస్థల కోటాలో రిజర్వేషన్లు ఎందుకు పెంచడం లేదని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య ప్రశ్నించారు. బీసీ కులగణన పూర్తి చేశారు. దాదావు 55 శాతం జనాభా ఉన్నట్లు తెలిసింది. రిజర్వేషన్లు పెంచడానికి జాప్యం ఎందుకు? కావున ప్రభుత్వం వెంటనే స్పందించి ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానం ప్రకారం పెంచాలని కోరారు. సోమవారం కాచిగూడలోని హోటల్ అభినందన్‌లో తెలంగాణ నిరుద్యోగ జేఏసీ ఛైర్మన్ నీలం వెంకటేశ్ అధ్యక్షతన బీసీ సంఘం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు జరువుతామని ప్రశ్నించారు. త్వరలో జరువుతామంటే పెంచడానికి సంబంధించిన ప్రక్రియ ప్రారంభించాలని కోరారు. మొదట అసెంబ్లీలో రిజర్వేషన్లను 20 శాతం నుంచి 42 శాతం పెంచుతూ అసెంబ్లీలో బిల్లు పెట్టి పాస్ చేయాలని సూచించారు. జనాభా లెక్కలు యున్నవి. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం డెడికేటెడ్ కమిషన్ సిఫార్సు ఉంది ఇంకా అసెంబ్లీలో చట్టం చేస్తే ఇంకా చట్టపరమైన న్యాయపరమైన అవరోధాలు ఉండ మన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో ప్రకారం సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పిటిసి, వార్డు మెంబర్లలో బీసీ రిజర్వేషన్లను 20 శాతం నుంచి 42 శాతం కు పెంచకపోతే యుద్ధమే జరుగుతుందని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య డిమాండ్ చేశారు. ప్రభుత్వం వచ్చే ఫిబ్రవరి నెలాఖరుకు స్థానిక సంస్థల ఎన్నికలు జరువుతామని ప్రకటించారు. రాష్ట్ర ప్రభుత్వం ఒకవైవు కులగణన చేయాలని పూర్తి చేశారు. దీని ఆధారంగా రిజర్వేషన్లు పెంచాలి. కులగణన చేసిన తరువాత రిజర్వేషన్లు పెంచితే న్యాయపరమైన చట్ట పరమైన అవరోధలు యుండవన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో ప్రకారం సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పిటిసి, వార్డు మెంబర్లలో బీసీ రిజర్వేషన్లను 20 శాతం నుంచి 42 శాతం కు పెంచాలని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం 50శాతం సీలింగ్ అని చెప్పి పెంచకుండా తప్పించుకోవడానికి వీలులేదు. ఇప్పటికే అగ్రకులాలకు 10 శాతం రిజర్వేషన్లు పెట్టి 50 శాతం సీలింగ్‌పై పార్లమెంటు రాజ్యాంగ సవరణ చేసింది. అగ్ర కులాలకు రిజర్వేషన్లు పెంచడానికి మూడు రోజులలో లోక్ సభ, రాజ్యసభలో రాజ్యాంగ సవరణ చేసి రాష్ట్రపతి సంతకం చేశారు. కాని 50 శాతం జనాభా గల బీద కులాలకు రాజ్యాంగ సవరణ చేయరా! మన దేశంలో ఇదేమి న్యాయమని ప్రశ్నించారు. అసెంబ్లీలో చట్టం చేసి 42 శాతం పెట్టవచ్చని ఆర్. కృష్ణయ్య అభిప్రాయపడ్డారు. అవసరమైతే అన్ని పార్టీలు సహకరించడానికి సిద్ధంగా ఉన్నా యున్నవి. పార్లమెంట్ రాజ్యాంగ సవరణ చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే గ్రామస్థాయి నుంచి ఉద్యమిస్తామని తెలిపారు. గతంలో 1986లో బి.సి సంక్షేమ సంఘం అనేక ఉద్యమాలు చేయగా అప్పటి ముఖ్యమంత్రి ఎన్టీ రామ రావు స్పందించి బి.సి.లకు జడ్పీటీసీ, ఎంపీటీసీ, మున్సిపాల్ ఎన్నికలలో 20శాతం రిజర్వేషన్లు పెట్టారు. సర్పంచ్ లకు పెట్టలేదు. బి.సి రిజర్వేషన్లు 50శాతంకు పెంచాలని, సర్పంచ్ ఎన్నికలలో కూడా బి.సి రిజర్వేషన్లు పెట్టాలని బి.సి సంక్షేమ సంఘం 6 సంవత్సరాలు వరుసగా సుదీర్ఘంగా ఉద్యమాలు చేయగా 1993లో అప్పటి ముఖ్యమంత్రి విజయభాస్కర్ రెడ్డి స్పందించి ఒక మంత్రి వర్గ ఉపసంఘం ఏర్పాటు చేసి బి.సి సంఘాలతో చర్చించి 20 శాతం నుంచి 34 శాతం పెంచుతూ రిజర్వేషన్లు పెట్టారు. అప్పటి నుంచి 2019 వరకు 34 శాతం రిజర్వేషన్లు కొనసాగాయి. సుప్రీంకోర్టు తర్వాత తీర్పు ప్రకారం 2019లో స్థానిక సంస్థలలో బీసీ రిజర్వేషన్లను 34 శాతం నుంచి 22శాతంకు తగ్గించారు. దీనితో బీసీలకు అన్యాయం జరిగింది. అప్పటి నుంచి జాతీయ బి.సి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఢిల్లీ పార్లమెంట్ వద్ద ధర్నాలు జరిపి అన్ని పార్టీల మీద ఒత్తిడి తేవడంతో కులగణన జరిపి బీసీ రిజర్వేషన్లు పెంచుతామని అన్నీ పార్టీలు హామీ ఇచ్చారు. అందులో భాగమే పెంచుతామన్న కాంగ్రెస్ పార్టీ జనాభా ప్రకారం పెంచుతామని ఇచ్చిన హామీ అమలు చేయాలని కృష్ణయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్ల పల్లి అంజి, నందగోపాల్, రామకృష్ణ, రాజేందర్, మట్ట జయంతి తదితర బీసీ నేతలు పాల్గొన్నారు.



DBS

వేలం ప్రకటన

మా బ్యాంక్ యొక్క క్రింద పేర్కొన్న జ్యువెల్ లోన్ కస్టమర్లు పదే పదే మా రిమైండర్‌లు మరియు వారి రిజిస్టర్డ్ చిరునామా కారణంగా రిజిస్టర్డ్ పోస్ట్ విత్ అక్నాలెడ్జ్‌మెంట్ ఇప్పటికే వారికి పంపబడిన తర్వాత కూడా వారి రుణ ఖాతాలను పరిష్కరించడంలో విఫలమయ్యారని తెలియజేయబడింది.
పూర్తి రుణ మొత్తాన్ని **04.02.2025**న లేదా అంతకు ముందు సెటిల్ చేయకపోతే, కస్టమర్ తాకట్టు పెట్టిన సెక్యూరిటీలను **04.02.2025**న **ఉదయం 11.00** గంటలకు లేదా బ్యాంకుకు అనుకూలమైన ఏదైనా ఇతర తేదీన వేలం ద్వారా విక్రయిస్తారు, తదుపరి నోటీసు లేకుండా మరియు బ్యాంకు ప్రాంగణంలో లేదా E-వేలం ప్లాట్‌ఫామ్‌లో బహిరంగ వేలం అమ్మకం ద్వారా బ్యాంకు పూర్తి సంతృప్తి చెందుతుంది. https://egold.auctiontiger.net

| Ref. No. | Customer Name | Branch Name | Gross weight | Net weight |
|---|---|---|---|---|
| 37432226 | M జయరామారావు | కొత్తపేట, హైదరాబాద్ | 40.60 | 28.60 |
| 13937719 | సుంచు శ్రీహరి | అల్వాల్, సికింద్రాబాద్ | 27.80 | 27.00 |
| 29936385 | K ప్రభావతి | హబ్సిగూడ, హైదరాబాద్ | 10.00 | 10.00 |
| 96431130 | అంజయ్య దాసరి | మలిపురం | 30.20 | 28.99 |
| 96431024 | నాగరాజు గూడ | మలిపురం | 64.00 | 53.70 |
| 96431097 | నాగరాజు గూడ | మలిపురం | 28.50 | 25.65 |
| 68039591 | షేక్ సిద్దిక్ | సూర్యాపేట్ | 34.20 | 31.00 |
| 49839956 | నరసమ్మ | నవన్ధి | 43.05 | 42.85 |
| 49830086 | సంగ్యం అనూరాధ | నవన్ధి | 13.65 | 13.25 |
| 49830165 | సంకూరి జంగప్ప | నవన్ధి | 29.54 | 28.34 |

తేదీ : 24.01.2025
స్థలం : చెన్నై
అధీకృత అధికారి
డిబిఎస్ బ్యాంక్ ఇండియా లిమిటెడ్
* DBS బ్యాంక్ ఇండియా లిమిటెడ్ అనేది DBS బ్యాంక్ లిమిటెడ్ సింగపూర్ నుండి పూర్తి లైసెన్స్ క్రింద అనుబంధ సంస్థ

సూర్య
హైదరాబాద్
మంగళవారం
28 జనవరి 2025


# సంపాదకీయం

editpage@suryaa.com

భారతదేశం తన 76వ గణతంత్ర దినోత్సవాన్ని జనవరి 26న జరుపుకుంది. ఈ ఏడాది ఢిల్లీలో జరిగే 76వ గణతంత్ర వేడుకలకు ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటో ముఖ్య అతిథిగా హాజరయ్యారు.. మొదటి గణతంత్ర దినోత్సవ పరేడ్కు కూడా ముఖ్య అతిథిగా ఇండోనేషియా అధ్యక్షులు సుకర్ణో జనవరి 26, 1950న భారత్ హాజరయ్యారు. 2025 గణతంత్ర దినోత్సవ థీమ్ "బంగారు భారతదేశం: వారసత్వం మరియు అభివృద్ధి" గా తీసుకున్నారు.

బ్రిటిషర్ల నుంచి స్వాతంత్ర్యం పొందిన తరువాత, రాజ్యాంగాన్ని 26 నవంబర్ 1949న రాజ్యాంగ సభ ఆమోదించింది. 26 జనవరి 1950న అమల్లోకి వచ్చింది. భారత తొలి రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ ఈ రోజున జాతీయ జెండాను ఆవిష్కరించారు. అప్పటి నుంచి ప్రతి యేటా జనవరి 26న గణతంత్ర దినోత్సవంగా జరుపుకుంటున్నాం. డాక్టర్. రాజేంద్ర ప్రసాద్ ఇదే రోజున మన దేశ మొట్టమొదటి రాష్ట్రపతిగా బాధ్యతలు తీసుకున్నారు. రాజ్యాంగం భారత పౌరులకు వారి స్వంత ప్రభుత్వాన్ని ఎన్నుకునే అధికారాన్ని ఇచ్చింది. ప్రజాస్వామ్యానికి మార్గం సుగమం చేసింది.

వివిధ రాష్ట్రాలలో జరిగిన విధానసభ ఎన్నికలలో గెలిచిన నాయకులు ఎన్నుకున్న ప్రతినిధులతో 1946లోనే పరిషత్ ఏర్పాటు జరిగింది. రాజ్యాంగ రూపకల్పనకు భారత రాజ్యాంగ పితామహుడుగా పరిగణించబడే డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చైర్మన్గా ముసాయిదా కమిటీని ఏర్పాటు చేశారు.

## మా రాజ్యాంగం మాకు గర్వకారణం"

సలహాదారుగా డాక్టర్ బెనగల్ నర్సింగరావు వివిధ దేశాల రాజ్యాంగాలు కూలంకషంగా అధ్యయనంచేసి స్వతంత్ర భారత రాజ్యాంగాన్ని వ్రాయడానికి రాజ్యాంగ సభకు పట్టినకాలం 2 సంవత్సరాల 11 నెలల 18 రోజులు. రాజ్యాంగ పరిషత్ రాజ్యాంగ ముసాయిదాను 1949 నవంబర్ 26వ తేదీ నాడు నూతన రాజ్యాంగాన్ని ఆమోదించింది. 24 జనవరి 1950న గౌరవనీయ సభ్యులు తమ సంతకాలను జోడించారు. మూల రాజ్యాంగం హిందీ, ఆంగ్లంలో చేతి వ్రాతతో వ్రాయబడింది. దీనిని పార్లమెంట్ లైబ్రరీలో హీలియంతో నిండిన గాజు పెట్టెలో ఉంచబడింది. డిసెంబరు13, 1946న అప్పటి ప్రధాని జవహర్లాల్ నెహ్రూ ప్రవేశపెట్టిన "ఆబ్జెక్టివ్స్ రిజల్యూషన్" తరువాత జనవరి 22, 1947న పీఠికగా ఆమోదించబడింది. అనేక అంశాలు ఇతర రాజ్యాంగాల నుంచి గ్రహించారు. ఏకపౌరసత్వం, పార్లమెంటరీ విధానం, సభాపతి పదవులను బ్రిటన్ నుండి , ప్రాథమిక హక్కులు, అత్యున్నత న్యాయస్థానం, న్యాయ సమీక్షాధికారం అమెరికా నుండి, ఆదేశిక సూత్రాలు, రాష్ట్రపతి ఎన్నిక పద్ధతి, రాజ్యసభ సభ్యుల నియామకం ఐర్లాండ్ నుండి, ప్రాథమిక విధులు రష్యా నుండి, కేంద్ర రాష్ట్ర సంబంధాలు కెనడా నుండి అత్యవసర పరిస్థితి జర్మనీల నుండి గ్రహించబ డ్డాయి. ఇది అన్ని ప్రభుత్వ సంస్థల యొక్క రాజకీయ ప్రవర్తన, నిర్మాణం, అధికారాలు, విధులను నిర్దేశిస్తుంది. ఇది భారతదేశ అత్యున్నత చట్టం. రాజ్యాంగ నియమాన్ని ఉల్లంఘించే అధికారం సామాన్యునితో పాటుగా రాష్ట్ర పతికి కూడా లేదు. రాజ్యాంగ ప్రధాన లక్ష్యం ప్రజల ప్రాథమిక హక్కులను పరిరక్షిం చడం. రాజ్యాంగం భారత రాజ్యాంగం భారతదేశాన్ని సార్వభౌమ, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యంగా ప్రకటించింది. ఈ దేశంలోని పౌరులందరికీ సమానత్వం, స్వేచ్ఛ, న్యాయం లభిస్తాయని ఇది నిర్ధారిస్తుంది. భారత రాజ్యాంగ ప్రవేశిక అనేది రాజ్యాంగ ప్రాథమిక విలువలు, లక్ష్యాలను వివరించే సంక్షిప్త పరిచయ ప్రకటన. ఇది రాజ్యాంగానికి మార్గదర్శక స్ఫూర్తిగా, ఆత్మగా పనిచేస్తుంది. ప్రవేశికలోని 'భారత ప్రజలమైన మేము' అనే పదం రాజ్యాంగానికి ప్రజలే ఆధారమని తెలుపుతుంది. భారత ప్రభుత్వ నిర్మాణం ఎలా ఉండాలి, పరిపాలన ఎలా జరగాలి అనే విషయాలను రాజ్యాం గం నిర్దేశించింది. శాసన వ్యవస్థ, కార్యనిర్వాహక వ్యవస్థ, న్యాయ వ్యవస్థల ఏర్పాటు, ఆయా వ్యవస్థల అధికారాలు, బాధ్యతలు, వాటి మధ్య సమన్వయం ఎలా ఉండాలో కూడా నిర్దేశిస్తోంది. అధికారాన్ని చెలాయించే అధికారులు ప్రజలకు జవాబుదారీగా ఉండే మార్గాలను ఇది నిర్దేశించింది . రాజ్యాంగం భారత ప్రభుత్వ వ్యవస్థ, రాష్ట్రాలు, రాష్ట్రాల నిర్మాణం, కేంద్ర రాష్ట్ర సంబంధాలు, కేంద్ర రాష్ట్రాల విధులు, అధికారాలు, స్థానిక సంస్థలు, ఎన్నికలు మొదలైన విషయాలను నిర్వచించింది. భారత రాజ్యాంగం పౌరులకు స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం కల్పిస్తూ పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థ, బలమైన కేంద్రంతో కూడిన సమాఖ్య వ్యవస్థ. ప్రాథమిక విధులు, ప్రాథమిక హక్కులు, ఆదేశ సూత్రాలు, ద్విసభా విధానం, భాషలు, వెనుకబడిన సామాజిక వర్గాలు, అవసరమైనపుడు రాజ్యాంగాన్ని సవరించుకోడానికి వెసులుబాటు కలిగిస్తూ సవరణ విధానాన్ని నిర్దేశించింది. ఇది ప్రజలకు వారి ప్రాథమిక హక్కులను ఇస్తుంది. ప్రభుత్వం తప్పనిసరిగా అనుసరించాల్సిన నియమాలు, మార్గదర్శకా లను నిర్దేశిస్తుంది. భారత రాజ్యాంగంలోని ముఖ్య లక్షణాలు పార్లమెంటరీ ప్రభుత్వం, అధికారాల విభజన, ప్రాథమిక హక్కులు, లౌకికవాదం, సమాఖ్యవాదం. పౌరులకు వివిధ హక్కులను అందిస్తుంది. పౌరులకు వారి ఆసక్తులు, జీవితాలను రక్షించడానికి ప్రాథమిక హక్కులు ఉన్నాయి. వీటిని రాజ్యాంగంలోని మనస్సాక్షిగా పేర్కొంటారు. పౌరులందరికీ వారి ఎంపిక ప్రకారం జీవించే స్వేచ్ఛ ఉండేలా ఈ హక్కులు అందించబడ్డాయి. మన దేశం లౌకిక దేశం. దేశంలోని పౌరులకు వారి మతాన్ని స్వేచ్ఛగా ఆచరించే హక్కు ఉంది. ఏ మతానికి ప్రాధాన్యత ఇవ్వబడదు. మన దేశంలో ఒకటి కంటే ఎక్కువ అంచెల ప్రభుత్వాలు ఉన్నాయి. కేంద్ర, రాష్ట్ర, పంచాయతీ రాజ్ అనే మూడు అంచెలు ఉన్నాయి. దేశంలో అధికారం కార్యనిర్వాహక, శాసనసభ, న్యాయవ్య వస్థగా విభజించబడింది. వీటిలో ప్రతిదీ దాని స్వంత అధికారాలు కలిగి ఉన్నాయి. అధికార విభజన అనేది నిర్దిష్ట వ్యక్తుల సమూహంలో అధికారాన్ని దుర్వినియోగం చేయకుండా లేదా కేంద్రీకృతం కాకుండా నిర్ధారిస్తుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూపొందించే శాసనాలు రాజ్యాంగానికి విరుద్ధంగా ఉంటే న్యాయ సమీక్ష చేసే అధికారం భారత న్యాయ వ్యవస్థకు ఉంది. ఇందిరా గాంధీ ప్రభుత్వం 42 వ రాజ్యాంగ సవరణ ద్వారా న్యాయ సమీక్ష అధికారాన్ని తొలగించగా, మొరార్జీ దేశాయ్ ప్రభుత్వం 44 వ రాజ్యాంగ సవరణ ద్వారా తిరిగి పునరుద్ధరించబడింది. దేశంలో పేదరికం, అన్ని రకాల కాలుష్యం, నిరక్షరాస్యత, అవినీతి, అసమానత, లింగ వివక్ష, ఉగ్రవాదం, మతతత్వం, నిరుద్యోగం, ప్రాంతీయవాదం, కులతత్వం, మద్యపానం, మాదకద్రవ్యాల దుర్వినియోగం, మహిళలపై హింస, బాలకార్మికులు, పోషకాహార లోపం, ఆడపిల్లల పట్ల లింగ పక్షపాతం, పిల్లల దుర్వినియోగం, మహిళలపై హింస, కుల వ్యవస్థ, ప్రాంతీయత మొదలైన సవాళ్ళను పరిష్కరించవలసిన బాధ్యత మన మీద ఉంది. జైహింద్

# కాల్పుల విరమణ ఒప్పందం గాజాలో శాంతి కాంతి రేఖలు?



- ఈ ఒప్పందాన్ని మానవతా శ్రేయస్సుకు దోహదం
- గాజా ప్రజలకు మానవతా సాయం తక్షణమే అందాలి
- అడ్డుకునే రాజకీయ అవరోధాలను తొలగించాల్సిన అవసరం
- ఒప్పందాలు శాశ్వత పరిష్కారానికి మార్గదర్శకం కావాలి
- శాంతి కోసం అంకిత భావంతో కృషి జరగాలి

- డా.కోలాహలం రామ్ కిశోర్.
9849328496

గాజాలో 15 నెలలుగా కొనసాగుతున్న ఇజ్రాయిల్ దాడులకు విరామం ఇచ్చేలా కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిన విషయం ప్రపంచాన్ని కదిలించింది. కతార్ మధ్యవర్తిత్వంతో సాధ్యమైన ఈ ఒప్పందం 19వ తేదీ నుంచి అమల్లోకి రానుంది. హమాస్ చెరలో ఉన్న బందీలను దశలవారీగా విడుదల చేయడంపై ఒప్పందం దృష్టి సారించగా, అందుకు ప్రతిగా పాలస్తీనా ఖైదీలను ఇజ్రాయిల్ జైళ్ల నుండి విడిపించేందుకు నిశ్చయించారు. ఈ ఒప్పందంతో నిర్వాసిత పాలస్తీనియన్లు తమ స్వస్థలాలకు తిరిగి వెళ్లేందుకు వీలుపడుతుందని ఆశిస్తున్నది. అంతేకాక, గాజాకు అత్యవసర మానవతా సాయాన్ని అందించేందుకు ఇది మార్గాన్ని సుగమం చేస్తోంది.అయితే, ఇజ్రాయిల్ పాలక కూటమిలో చివరి నిమిషంలో కొన్ని విభేదాలు వచ్చినప్పటికీ, కేబినెట్ దీనికి మద్దతు తెలిపింది. హమాస్ సీనియర్ నేతల ప్రకారం, హమాస్ విధించిన ముఖ్యమైన షరతులు ఈ ఒప్పందంలో ప్రతిఫలించాయి. ఇజ్రాయిల్ బలగాలు పూర్తిగా వెనక్కి తగ్గాలని, నిర్వాసితులందరూ తిరిగి వచ్చేందుకు అనుమతించాలని హమాస్ కోరింది. ఇది శాశ్వత కాల్పుల విరమణకు దారి తీస్తుందని ఆ సంస్థ ఆశాభావం వ్యక్తం చేసింది.

ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి ఆంటానియో గుటెరస్, టర్కీ అధ్యక్షుడు రెసెప్ తైయాప్ ఎర్డోగన్, రష్యా ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్ వంటి ప్రముఖులు ఈ ఒప్పందాన్ని స్వాగతించారు. గాజా ప్రజలకు మానవతా సాయం తక్షణమే అందించాలని, దీన్ని అడ్డుకునే రాజకీయ అవరోధాలను తొలగించాల్సిన అవసరాన్ని వారు స్పష్టంగా నొక్కి చెప్పారు. భారత ప్రభుత్వం ఈ ఒప్పందాన్ని మానవతా శ్రేయస్సుకు దోహదం చేస్తుందని పేర్కొంది. ఇరు పక్షాలు శాంతి, సహనాలతో దౌత్యపరమైన చర్చలను ముందుకు తీసుకెళ్లాలని భారత్ ఆకాంక్షించింది.

ఒప్పందం ప్రకటన తర్వాత కూడా గాజాలో ఇజ్రాయిల్ దాడులు కొనసాగుతూనే ఉన్నాయి. కాల్పుల విరమణ అమలులోకి రాకముందే 81 మంది పాలస్తీనియన్లు మరణించారని నివేదికలు వెల్లడించాయి. ఈ పరిణామం గాజాలోని ప్రజలను ఆందోళనకు గురి చేసింది.ఇలాంటి ఒప్పందాలు శాశ్వత పరిష్కారానికి మార్గదర్శకం కావాలన్నది ప్రపంచ నాయకుల అభిప్రాయం. గాజాలో మానవతా సంక్షోభాన్ని నివారించడంలో ఈ ఒప్పందం కీలక పాత్ర పోషిస్తుందని విశ్లేషకులు భావిస్తున్నారు.

ఈ ఒప్పందం యుద్ధం కన్నా శాంతి బాటకు ప్రాముఖ్యం ఇవ్వాలని ప్రపంచానికి గుర్తు చేస్తోంది. కానీ, ఇది సాధ్యమయ్యేలా అన్ని పక్షాలు అంకితభావంతో పని చేయాలి.

# రాష్ట్ర బిజేపి పగ్గాలు ఎవరికి?

- నేతలను ఊరిస్తున్న తెలంగాణ కమలం పార్టీ అధ్యక్ష పదవి
- అదిగో ఇదిగో అని చెపుతున్న కిషన్ రెడ్డి
- మరింత బలోపేతం చేయగల సత్తా ఉన్నవారికి పదవి దక్కాలి
- కాంగ్రెస్ పార్టీని సూటిగా ధీటుగా ఎదుర్కునే బలమైన విశ్వాసం కావాలి
- అది ఎవరానని తెలంగాణా ప్రజలలో సైతం ఉత్కంఠ



శ్రిష్టి శేషగిరి
9290652632

గత కొన్ని నెలలుగా రాష్ట్ర బిజేపి పగ్గాలు ఎవరికి అనే విషయంలో తీవ్ర సంగ్దితట నెలకొన్నది. ప్రస్తుత అధ్యక్షుడు కేంద్ర బొగ్గు గనుల మంత్రివర్యులు అయిన కిషన్ రెడ్డి అదిగో ఇదిగో అని ఆశావహుల ను ఉరిస్తున్నారు. తెలంగాణా లో అటు బిజేపి తీవ్ర ఉత్కంఠ నెలకొంది. కాంగ్రెస్ కు ధీటుగా సమాధానం ఇవ్వగల సత్త దమ్ము ఉన్నవారినే అధ్యక్షుడి గా ఎన్నుకుంటే రాష్ట్రంలో బీజేపీ మరింత బలపడుతుంది. అయితే ఈ బలమైన నాయకుడి కోసం గత కొంత కాలంగా బిజేపి వెతుకులాట లో ఉంది. కిషన్ రెడ్డి అధ్యక్ష పదవి పూర్తి అవ్వుతున్న సందర్భంలో కొత్త అధ్యక్షుడి ఎన్నిక జరగాల్సిన అవసరం ఉంది.ప్రస్తుతం కిషన్ రెడ్డి అధ్యక్ష తన బిజేపి దూసుకుపోతుంది అనే చెప్పాలి. కానీ ఆయనకు కేంద్రంతో కీలక పదవి వల్ల పూర్తి సమయం పార్టీ కి కేటాయించే అవకాశం ఉండడం లేదు. ఈ తరుణంలోనే కొత్త అధ్యక్షుడి కోసం అయన కూడా ప్రత్యేక శ్రద్ధ దృష్టి చూపుతున్నారు.

రాష్ట్రంలో బీజేపీ ప్రస్తుతం మంచి ఊపులో ఉన్న తరుణంలో రాబోయే అధ్యక్షుడు పార్టీని మరింత బలోపేతం చేయగల సత్తా ఉన్నవాడై ఉండాలి. మరో నాలుగేళ్ల పార్టీని రాష్ట్రంలో అన్ని జిల్లాలలో బలోపేతం చేయాలి. ఈ పనిలో కిషన్ రెడ్డి కొంత వరకు కృషి చేశారు అనే చెప్పవచ్చు. గత పార్లమెంటు ఎన్నికలలో బీజేపీ నుండి సికింద్రాబాద్ లోకసభ అభ్యర్థి కిషన్ రెడ్డి ఘన విజయంతో ఆ పార్టీ సత్తా ఎంత బామైనదో చాటుకుంది. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలు ఏం ఎల్ సి ఎన్నికలు మరియు కార్పొరేషన్ ఎన్నికలు అన్నీ కొత్త అధ్యక్షుడి సత్తా మీద ఆధార పడి ఉన్నాయి.

ఈ సారి అధ్యక్ష పదవి ఎవరికి దక్కేనో అని అటు పార్టీ నేతలు ఇటు తెలంగాణా ప్రజలు సైతం ఆశగా ఎదురుచూస్తున్నారు. గత కొన్ని నెలలుగా కొందరి పేర్లు మాత్రము తెరపైకి వస్తున్నాయి. వారిలో మల్కాజిగిరి పార్లమెంట్ మెంబర్ ఈటెల రాజేందర్, ధర్మపురి అర్వింద్. శ్రీమతి డికె అరుణ మరియు ఎన్ రామచందర్ రావు లు . అయితే వీరిలో నుండి కిషన్ రెడ్డి ఎవరిని ఎన్నుకుంటారు అని పార్టీ నేతలు తీవ్ర ఉత్కంఠ మధ్య ఎదురు చూస్తున్నారు. బీజేపీ అధ్యక్షులు కావాలంటే గతంలో ఆర్ఎస్ఎస్ సిద్ధాంతాలు భావజాలం కూడా ఉండాలి అనే రూల్ ఉండేది. కానీ అటువంటిది ఏమి అవసరం లేదని మొన్న కిషన్ రెడ్డి తెలుపడం కొంత కొత్తవారికి మెసులు బాటు ఇచ్చింది. బారస లో నుండి బయట కొచ్చిన ఈటెల రాజేందర్ బిజేపి లో చేరి తనదైన శైలిలో ముందుకు పోయి అటు పార్టీ ఇమెజీను తన ఇమెజీని పెంచి గత పార్లమెంటు ఎన్నికలో ఘన విజయంతో. ప్రధాని మరియు బీజేపీ జాతీయ నేతల ప్రశంశలు అందుకున్నారు. కాగా ధర్మ పురి అర్వింది కూడా నిజామాబాద్ జిల్లా పసుపు బోర్డు ను తేవడంలో తీవ్ర స్తాయిలో కృషి చేశారు. అందులో విజయం సాధించాడు. ప్రజల విశ్వాసాన్ని బీజేపీ అధిస్ఠానాన్ని చూరగొన్నారు. ఇప్పుడు ఈ ఇద్దరిలో ఎవరు అధ్యక్షుడైనా మిగితా నేతలు వారికి సంపూర్ణ మద్దతు సహాయ సహకారం అందించాలి. ఆప్పుడే పార్టీ బలోపేతం అవుతుంది.ప్రస్తుతం తెలంగాణాలో అధికారంలో లేకున్నా. ప్రధాన ప్రతిపక్ష బారాస ను అధికార కాంగ్రెస్ పార్టీని సూటిగా ధీటుగా ఎదుర్కొనే బలమైన విశ్వాసంతొ ముందుకు పోతుంది. ముఖ్యంగా సికింద్రాబాద్ నుండి పార్టీకి బలమైన నేతలు వెన్ను దన్నుగా ఉన్నారు. అలాగే కిషన్ రెడ్డి కూడా తన నియోజక వర్గం అయిన సికింద్రాబాద్ పై ఎప్పటి కప్పుడు పూర్తి స్తాయిలో సమీక్షిస్తూ ఆయా నేతలతో కలిసి మెలిసి పార్టీని మరింత బలోపేతం చేయడానికి అవసరమైన చర్యలు చేపడుతున్నారు. ఇక కిషన్ రెడ్డి నిర్ణయం పై రాష్ట్ర బీజేపీ నేతల ఆశలన్నీ. మరి కొన్ని రోజులలో ఆ ఉత్కంఠ తొలగి నూతన అధ్యకషుడిగా రాబోయే వారి కోసం వేచి చూడాలి.

# లక్ష్యం ఘనం ఆచరణలో అంతంత మాత్రం

- నానాటికీ తీసికట్టుగా మారుతున్న స్వచ్ఛ భారత్ కార్యక్రమం
- గ్రామీణ ప్రాంతాలే నయమనిపించేలా స్థితిగతులు
- పట్టణ ప్రాంతాలలో క్రమశిక్షణ కరువై పేరుకుపోతున్న చెత్త
- స్వచ్ఛ భారత్ తో శిశు మరణాలకు అడ్డుకట్ట ఖాయం
- నిబదదతతో పథకం అమలైతే దేశ వ్యాప్తంగా అద్భుత ఫలితాలు



డా. ముచ్చుకోట, సురేష్ బాబు
9989988912

2014లో, కేంద్ర ప్రభుత్వం ప్రజా పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచడం లక్ష్యంగా స్వచ్ఛ భారత్ మిషన్ ను ప్రారంభించింది. 2020 నాటికి, దేశవ్యాప్తంగా 100 మిలియన్ల మరుగుదొడ్లను నిర్మించింది. స్వచ్ఛ భారత్ మొదటి ఐదు సంవత్సరాలలో, జాతీయ బహిరంగ మల విస ర్జన 60% నుండి 19%కి తగ్గింది. టాయిలెట్ లభ్యత రెట్టింపు అయింది. సమాచారం, విద్య కమ్యూనికేషన్ విధానాన్ని అనుసరించి, ఈ కార్యక్రమం స్థానిక సమాజ సమీకరణను కూడా నొక్కి చెప్పింది, దీనిలో ఎసెమ్మెస్, ఫోన్ కాల్స్ కమ్యూనిటీ కార్యకర్తల ద్వారా సందేశాలు గ్రామీణ గృహాలకు సురక్షితమైన పరిశుభ్రమైన పారిశుద్ధ్య పద్ధతుల ప్రాముఖ్యతపై తరచూ మాధ్యమాల ద్వారా చేరవేయబడింది. భారతదేశంలో శిశు మరణాల 2014-2020 మధ్య కాలంలో స్పష్టమైన సంబంధాన్ని నివేదికలు తెలియజేస్తున్నాయి.

స్వచ్ఛ భారత్ ద్వారా నిర్మించబడిన మరుగుదొడ్లలో ప్రతి 10% పెరుగుదల, ప్రతి 1,000 జననాలకు కేవలం 0.9 శిశు మరణాలు నమోదయ్యాయి, దేశంలోని జిల్లాలలో స్వచ్ఛ భారత్ కవరేజ్ స్థాయిలను బట్టి సంవత్సరానికి 67,235 తక్కువ శిశు మరణాలకు దారితీస్తుందని నివేదిక తెలియజేస్తుంది. శిశు మరణాలను తగ్గించడంలో స్వచ్ఛ భారత్ మిషన్ కార్యక్రమం పారిశుద్ధ్య కార్యక్రమాల సామర్థ్యాన్ని సూచించే సాంప్రదాయ, సోషల్ మీడియాలో గణనీయమైన దృష్టిని ఆకర్షించింది. మెరుగైన ప్రజారోగ్యం కోసం శుభ్రమైన, సురక్షితమైన పారిశుద్ధ్యాన్ని పొందాలి. ప్రపంచవ్యాప్తంగా, ఐదు సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలలో 5.4 మిలియన్ల మరణాలలో 14 శాతం భారతదేశం ఉన్నారు. శిశు మరణాలు బహుళ కారణాల వల్ల సంభవిస్తున్నప్పటికీ, వీటిని తగ్గించే ప్రయత్నాలు ప్రినేటల్ ప్రసవానంతర కాలంలో ఆరోగ్య సేవలను పొందడంపై దృష్టి సారించాలి. పారిశుద్ధ్యానికి సంబంధించిన వాటితో సహా శిశు మరణాలపై పెద్ద ఎత్తున ప్రజారోగ్య పెట్టుబడుల ప్రభావంపై తులనాత్మక ఆధారాలు లేకపోవడం దీనికి కారణం. మెరుగైన పారిశుద్ధ్య సౌకర్యాలు లేకపోవడం లేదా సరిపోకపోవడం వల్ల శిశు ఆరోగ్యం దెబ్బతింటుంది. చిన్న ప్రేగు స్థిరమైన వాపు కారణంగా పోషకాల నిర్జలీకరణం మాలాబ్జర్షన్ శిశువుల్లో ఎక్కువగా ఉంటుంది. అందువల్ల, మెరుగైన పారిశుద్ధ్య సౌకర్యాలకు పెరిగిన ప్రాప్యత శిశు మరణాలకు గణనీయమైన ప్రభావాలను చూపుతుంది. సమగ్ర పారిశుద్ధ్య పద్ధతులు అభివృద్ధికి ఆశాజనకంగా ఉన్నప్పటికీ, పారిశుధ్యంపై భారతదేశం పురోగతికి సంబంధించి సమాధానం లేని ప్రశ్నలు చాలా మిగిలి ఉన్నాయి. సురక్షితంగా నిర్వహించబడే పారిశుధ్యం అంటే బహుళ గృహాలు పంచుకోని మెరుగైన సౌకర్యాల వినియోగాన్ని మలవిసర్జనను ఆన్-సైట్లో పారవేసే లేదా ఆఫ్-సైట్లో శుద్ధి చేసే మెరుగైన సౌకర్యాల వినియోగాన్ని సూచిస్తుంది. మానిటరింగ్ ప్రోగ్రామ్ ఫర్ వాటర్ సప్లై, శానిటేషన్ అండ్ హైజీన్ 2020లో ప్రచురించిన నివేదికలో దేశంలో 71% గృహాలు సురక్షితంగా నిర్వహించబడే పారిశుధ్యాన్ని కలిగి ఉన్నాయని అంచనా వేసింది. స్వచ్ఛ భారత్ కార్యక్రమం కింద పారిశుధ్య మౌలిక సదుపాయాలు పెరిగినప్పటికీ, సురక్షితమైన పారిశుధ్యాన్ని పాటించడానికి అడ్డంకులు మిగిలి ఉన్నాయి, వీటిలో తగినంత నిధులు లేకపోవడం, ప్రభుత్వ కార్యక్రమాలపై అపనమ్మకం, సరిపోని నీటి సరఫరా, పేలవమైన నిర్వహణలో టాయిలెట్ల ఉన్నాయి. కులం, లింగం మతానికి సంబంధించిన చారిత్రక వివక్ష పద్ధతులు కొనసాగుతున్నాయి, టాయిలెట్ల నిర్మాణం వినియోగం మధ్య అంతరాలను మరింత సృష్టిస్తున్నాయి. భారతదేశంలో టాయిలెట్ వినియోగాన్ని పెంచడంలో ఆర్థిక ప్రోత్సాహకాలు, కమ్యూనికేషన్ మార్పు ప్రచారాల ప్రభావాన్ని విస్తృత పరచాలి. భవిష్యత్ పరిశోధనలు సమాజ సమీకరణ, ఆర్థిక ప్రోత్సాహకాలు టాయిలెట్ వినియోగాన్ని మెరుగుపరచడానికి కౌన్సిలింగ్ వంటి వ్యూహాలను గుర్తించడం కొనసాగించాలి.

పారిశుధ్య సౌకర్యాలను మెరుగుపరచడంలో టాయిలెట్ నిర్మాణం మాత్రమే కాకుండా, ఉత్పత్తి అయ్యే వ్యర్థాలను ఆ ప్రదేశంలో లేదా ఆఫ్-సైట్లో శుద్ధి చేయబడేలా చూసుకోవడం కూడా అవసరం. మలాన్ని సురక్షితంగా పారవేయడం పైపుల ద్వారా నీటిని పొందడం అవసరం. అది లేకుండా, మలం నుండి నీటి ద్వారా సంక్రమించే వ్యాధుల ప్రాబల్యం పెరుగుతుంది. ఎలెక్ట్రో కొయ్యగులేషన్ లేదా ట్రీట్మెంట్ ప్లాంట్ ద్వారా మలాన్ని శుద్ధి చేసి ప్రజలకు ఆరోగ్యకరమైన అలవాట్లు శాస్త్రీయమైన పద్ధతుల ద్వారా చేరువ కావాలి.

## కల్కి ట్రస్టు అటవీభూముల ఆక్రమణపై నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ లో పిర్యాదు నమోదు

చాలాకాలంనుండి తిరుపతిజిల్లా బిఎన్ కండ్రిక మండలం లోని కల్లి వెట్టు గ్రామము దగ్గరి సర్వేనంబరు 295 లో అంజుర్ డీప్ ఫారెస్టు లోని 20 .75 ఎకరాల అటవీభూమిని కల్కి ట్రస్టు వారు చట్టవిరుద్ధంగా , ఎలాంటిఅనుమతులులేకుండా ఆక్రమించి పెద్దపెద్ద కట్టడములునిర్మించి ఆశ్రమంపేరుతో , యోగ , ద్యానము , భజనలు అంటు విదేశీయులనుకూడా రప్పించి , రకరకాలుగా మోసంచేస్తున్నాడు.బ అటవీభూమిలో కట్టెపుల్ల విరిస్తె జైల్లోపెడతామనే అటవీఅధికారులు కోట్లాదిరూపాయలవిలువచేసే భూమిని ఒకదొంగస్వామి ఆక్రమించి ఈరకంగా చేస్తుంటే అధికారులు ఎమాత్రంచర్యలు తీసుకోలేదు . ముఖ్యంగా అటవీసూత్రాలకు విరుద్దంగా అడవి మధ్యభాగంలోకి విదేశీయులకు ఎలాప్రవేశం జరుగుతుంది ? వీరుకట్టిన ఆశ్రమము శబ్దాలకు అక్కడి అటవీజంతువులు భయపడి పక్క గ్రామాలలోకి వెళ్తున్నాయి. వృక్షసంపద నాశనం అవుతుంది.

అక్కడవున్న సహజసిద్ధమైన వాటర్ ఫాల్స్ కి అవరోధం కలుగుతుంది. పక్కనే ఎర్రచందనం వృక్షాలకు రక్షణ లేదు. అక్కడేఉన్న ప్రసిద్ధమైన బ్రిటిష్ కాలంనాటి లైట్ హౌస్ , మరియు గవర్నర్ బంగ్లాకు కుడా డామేజ్ జరుగుతుంది. పక్కనె సిద్దేశ్వరం కోనకు కుడా ఈభూఅక్రమణ వలన ఎంతోనష్టం వాటిల్లినాకూడా అధికారులు పట్టించుకోలేదు. ఇదేవిషయమై అటవీ అధికారులను సమాచారహక్కు చట్టంక్రింద సమాచారం అడిగితె సరి ఐనసమాచారం ఇవ్వలేదు. సనాతన ధర్మాన్నికాపాడేందుకు కృషిచేస్తానని చెప్తున్న అటవీశాఖామంత్రి పవన్ కల్యాణ్ గారుచొరవతీసుకొని అక్రమణదారులమీద చర్యలుతీసుకోవాలని, ఆరునెలలక్రిందనే అనగా అయన మంత్రిగా ప్రమాణముచేసిన వెంటనే లెటర్ వ్రాయటంజరిగింది. అయినా కూడా యేమాత్రం స్పందన లేదు.ఇపుడైన స్పందించి అటవీభూములను అక్రమణదారులనుండి కాపాడేందుకు చర్యలుతీసుకుంటారని ఆశిస్తున్నాము. అందువలన అక్రమనిర్మాణాలను తొలగించి,పర్యవరణాన్ని కాపాడేందుకు , నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ,మద్రాస్ వారికి పిర్యాదుచేయగా వారు మాపిర్యాదు తీసుకొని , మా న్యాయవాది జడ శ్రావణ కుమార్ గారి వాదన విని , న్యాయబద్ధంగా ఉన్నదని భావించి సంభందిత అధికారులకు , జిల్లా కలెక్టరు కి , కల్కి ట్రస్టు వారికి నోటీసులు పంపి విచారణజరిపి , అటవీ భూములాక్రమణనుండి కాపాడేందుకు చర్యలుతీసుకుంటామని ట్రిబ్యునల్ వారు హామీ ఇచ్చారు.

నార్నెవెంకటసుబ్బయ్య
9290617819

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society
Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# ముడా కేసులో సిద్ధరామయ్య భార్యకు షాక్

మైసూరుః మైసూర్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ భూ కేటాయింపుల కుంభకోణానికి సంబంధించిన కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. కర్ణాటక సీఎం సిద్ధరామయ్య భార్య పార్వతికి ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ సోమవారం సమన్లు జారీ చేసింది. బెంగళూరులోని శాంతినగర్లో ఉన్న ఈడీ కార్యాలయంలో మంగళవారం తమ ఎదుట హాజరు కావాలని ఆదేశించింది. మనీలాండరింగ్ నిరోధక చట్టం 2002లోని నిబంధనల ప్రకారం కేసును దర్యాప్తు చేస్తున్నామని ఈడీ తెలిపింది. ఈ విషయాన్ని సీఎం సిద్ధరామయ్య సైతం ధ్రువీకరించారు. ఈడీ నోటీసులు పంపిన విషయం నిజమేనని స్పష్టం చేశారు.
అలాగే కర్ణాటక మంత్రి బైరతి సురేష్కు సైతం ఈడీ నోటీసులు పంపింది. అయితే ఆయన ఎప్పుడు విచారణకు రావాలనేది స్పష్టంగా తెలియరాలేదు. కాగా, ముడా స్థలాల కేటాయింపులో భాగంగా సిద్ధరామయ్య భార్యకు మైసూర్లోని ఓ ఏరియాలో స్థలాలు కేటాయించారని, ఆమె భూమి కంటే వాటి విలువ ఎక్కువగా ఉందని ఆరోపణలు వచ్చాయి. సీఎం సిద్ధరామయ్య కీలక నిందితుడిగా ఉన్న ఈ కుంభకోణంలో మనీలాండరింగ్ ఆరోపణలపై ఈడీ విచారణ జరుపుతోంది. మరోవైపు స్థలాల కేటాయింపుల్లో జరిగిన అవకతవకలపై విచారణ జరిపిన లోకాయుక్త తన నివేదికను కర్ణాటక హైకోర్టుకు అందజేసినట్టు తెలుస్తోంది. అయితే లోకాయుక్త పోలీసులు సాక్ష్యాధారాలు లేవని పేర్కొంటూ సిద్ధరామయ్య ఎలాంటి తప్పు చేయలేదని తేల్చే అవకాశం ఉందని సమాచారం.



# ప్రజల భవిష్యత్తుతో ముడిపడిన అంశం జమిలి ఎన్నికలు

- వేర్వేరుగా ఎన్నికలు దేశానికి పెద్ద సవాల్
- చర్చ జరగటమే భారత ప్రజాస్వామ్యానికి కీలకం
- ప్రపంచంలోని చాలా దేశాలలో ప్రతి నాలుగేళ్లకోసారి జమిలి ఎన్నికలు
- ఎన్సీసీ ర్యాలీలో ప్రధాని మోదీ పిలుపు

న్యూఢిల్లీ 'వన్ నేషన్, వన్ ఎలక్షన్' ప్రతిపాదనపై ప్రస్తుతం జరుగుతున్న చర్చ భారతదేశ ప్రజాస్వామిక ప్రక్రియకు చాలా ముఖ్యమైందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. ఈ అంశంపై చర్చలో భాగస్వాములు కావడం సహా, ఈ చర్చను ప్రోత్సహించాలని యువతకు ఆయన పిలుపునిచ్చారు. సోమవారం ఢిల్లీలో నేషనల్ కేడెట్ కార్ప్స్ (ఎన్సీసీ) ర్యాలీని ఉద్దేశించి ప్రసంగిస్తూ మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు. జమిలి ఎన్నికల ప్రతిపాదనపై చర్చను ప్రోత్సహించడం సహా, దానిలో పాల్గొనాలని ఎన్సీసీ కేడెట్లు, ఎన్ఎస్ఎస్ వలంటీర్లకు ఆయన సూచించారు. ఇది నేరుగా వారి భవిష్యత్తులతో ముడిపడిన అంశమని మోదీ చెప్పారు. "మన దేశంలో ఎన్నికల నిర్వహణ అనేది నిరంతర ప్రక్రియగా మారిపోయింది. భారత్కు స్వాతంత్ర్యం వచ్చాక చాలా ఏళ్లపాటు జమిలి ఎన్నికలే జరిగాయి. కొన్ని కారణాల వల్ల ఈ విధానం అమలుకు ఆకస్మిక అవాంతరాలు ఎదురయ్యాయి. దీంతో రాష్ట్రాల స్థాయిలో, జాతీయ స్థాయిలో వేర్వేరుగా ఎన్నికలు నిర్వహించాల్సిన పరిస్థితి వచ్చింది. ఇది దేశానికి పెద్ద సవాల్గా మారింది" అని ప్రధాని వివరించారు.

**పదేపదే ఎన్నికలు జరుగుతుంటే?**

"దేశంలో పదేపదే ఎన్నికలు జరుగుతుంటే పాలనా వ్యవస్థలకు విఘాతం కలుగుతుంది. వికాసం మందగిస్తుంది. జమిలి ఎన్నికల విధానంతో ఈ సమస్యలన్నీ సమసిపోతాయి. పాలనా వ్యవస్థ అవాంతరాలు లేకుండా పనిచేయగలదు. ప్రభుత్వం మరింత ఫోకస్డ్గా పాలనలో ముందుకు సాగగలదు" అని మోదీ తెలిపారు. "అమెరికాలాంటి దేశాల్లోనూ ప్రతి నాలుగేళ్లకోసారి జమిలి ఎన్నికలు జరుగుతున్నాయి. నూతన ప్రభుత్వాల ఏర్పాటు తేదీలను సైతం అక్కడి రాజ్యాంగంలో ఫిక్స్గా పొందుపరిచారు" అని మోదీ చెప్పారు.

**భవిష్యత్ రాజకీయ ముఖచిత్రాన్ని మార్చాలంటే?**

"జమిలి ఎన్నికలతో ముడిపడిన అంశాలపై ఎన్ఎస్ఎస్, ఎన్సీసీలో ఉన్నవాళ్లంతా లోతుగా చర్చించండి. భారతదేశ భవిష్యత్ రాజకీయ ముఖచిత్రాన్ని మార్చాలంటే మీరంతా చర్చించుకోవడం చాలా అవసరం" అని ప్రధాని పేర్కొన్నారు. "1 లక్ష మంది యువత రాజకీయాల్లోకి రావాలని నేను ఎర్రకోట నుంచి పిలుపునిచ్చాను. కొత్తకొత్త ఆలోచనలు కలిగిన యువతకు రాజకీయాల్లో చోటు ఉంటుంది. యువత లేకుండా ప్రపంచ భవిష్యత్తును మనం ఊహించుకోలేం. ప్రపంచ



హితాన్ని కోరే గొప్ప శక్తి యువతే" అని మోదీ పేర్కొన్నారు. "2014 నాటికి భారత్లో 14 లక్షల మంది ఎన్సీసీ కేడెట్లు ఉండేవారు. ఇప్పుడు ఆ సంఖ్య 20 లక్షలకు చేరింది. ఇందులో దాదాపు 8 లక్షల మంది బాలికలే" అని ప్రధాని అన్నారు.

# నేడు ఒడిశా, ఉత్తరాఖండ్లలో ప్రధాని పర్యటన

- భువనేశ్వర్ లో ఉత్కర్ష్ ఒడిశా - మేక్ ఇన్ ఒడిషా కాన్క్లేవ్ 2025 ప్రారంభించనున్న ప్రధాన మంత్రి
- పారిశ్రామిక కేంద్రం గా, పూర్వోదయ విజన్ కు యాంకర్గా ఒడిశాను నిలబెట్టాలని లక్ష్యం
- డెహ్రాడూన్లో 38వ జాతీయ క్రీడలను ప్రారంభించనున్న ప్రధాన మంత్రి

న్యూఢిల్లీః ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ జనవరి 28వ తేదీన ఒడిశా మరియు ఉత్తరాఖండ్లలో పర్యటించనున్నారు. ఉదయం 11 గంటలకు, అతను భువనేశ్వర్లోని జనతా మైదాన్లో ఉత్కర్ష్ ఒడిశా – మేక్ ఇన్ ఒడిషా కాన్క్లేవ్ 2025ను ప్రారంభిస్తారు. ఆ తర్వాత ఉత్తరాఖండ్లోని డెహ్రాడూన్కు వెళ్లి సాయంత్రం 6 గంటలకు 38వ జాతీయ క్రీడలను ప్రారంభిస్తారు.
భువనేశ్వర్లో ఉత్కర్ష్ ఒడిశా – మేక్ ఇన్ ఒడిషా కాన్క్లేవ్ 2025ను ప్రధాని ప్రారంభిస్తారు. ఒడిశా ప్రభుత్వం నిర్వహిస్తున్న ఫ్లాగ్షిప్ గ్లోబల్ ఇన్వెస్ట్మెంట్ సమ్మిట్, రాష్ట్రాన్ని పూర్వోదయ విజన్కి యాంకర్గా ఉంచడంతోపాటు భారతదేశంలోని ప్రముఖ పెట్టుబడి గమ్యస్థానం మరియు పారిశ్రామిక కేంద్రంగా నిలబెట్టడం లక్ష్యంగా పెట్టుకుంది.
శక్తివంతమైన పారిశ్రామిక పర్యావరణ వ్యవస్థను అభివృద్ధి చేయడంలో రాష్ట్రం సాధించిన విజయాలను హైలైట్ చేసే మేక్ ఇన్ ఒడిషా ఎగ్జిబిషన్ను కూడా ప్రధాన మంత్రి ప్రారంభిస్తారు. జనవరి 28 నుంచి 29 వరకు రెండు రోజుల సమ్మేళనం జరగనుంది. పరిశ్రమాధిపతులు, పెట్టుబడిదారులు మరియు విధాన నిర్ణేతలకు



ఇది ఒక వేదికగా ఉపయోగపడుతుంది మరియు ఒడిశా ఒక ప్రాధాన్య పెట్టుబడి గమ్యస్థానంగా అందించే అవకాశాలను చర్చించడానికి ఇది ఉపయోగపడుతుంది. ఈ సమావేశం సిఈఓ లు మరియు నాయకుల రౌండ్ టేబుల్లు, సెక్టోరల్ సెషన్లు, బి2బి సమావేశాలు మరియు విధాన చర్చలను నిర్వహిస్తుంది, ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడిదారులతో లక్ష్య నిశ్చితార్థాన్ని నిర్ధారిస్తుంది. డెహ్రాడూన్లో 38వ జాతీయ క్రీడలను ప్రధాని ప్రారంభించనున్నారు. ఇది సిల్వర్ జూబ్లీ సంవత్సరంలో ఉత్తరాఖండ్లో నిర్వహించబడుతోంది మరియు ఉత్తరాఖండ్లోని 8 జిల్లాల్లోని 11 నగరాల్లో జనవరి 28 నుండి ఫిబ్రవరి 14 వరకు నిర్వహించబడుతుంది.
జాతీయ క్రీడల్లో 36 రాష్ట్రాలు, ఒక కేంద్రపాలిత ప్రాంతం పాల్గొంటాయి. 17 రోజుల పాటు 35 క్రీడా విభాగాలకు పోటీలు నిర్వహించనున్నారు. వీటిలో 33 క్రీడలకు పతకాలు అందజేయగా, రెండు ఎగ్జిబిషన్ క్రీడలు. యోగా, మల్లాఖంబ్లను తొలిసారిగా జాతీయ క్రీడల్లో చేర్చారు. దేశవ్యాప్తంగా 10,000 మందికి పైగా క్రీడాకారులు ఈ ఈవెంట్లో పాల్గొంటారు.
సుస్థిరతపై దృష్టి సారించి, ఈ సంవత్సరం జాతీయ క్రీడల థీమ్ "గ్రీన్ గేమ్స్". స్పోర్ట్స్ ఫారెస్ట్ అని పిలువబడే ఒక ప్రత్యేక పార్క్, వేదిక సమీపంలో అభివృద్ధి చేయబడుతుంది, ఇక్కడ క్రీడాకారులు మరియు అతిథులు 10,000 కంటే ఎక్కువ మొక్కలు నాటారు. క్రీడాకారులకు పతకాలు మరియు సర్టిఫికెట్లు పర్యావరణ అనుకూలమైన మరియు బయోడిగ్రేడబుల్ మెటీరియల్తో తయారు చేయబడతాయి.

# వక్ఫ్ బిల్లుకు కీలక సవరణలు..

## కమిటీ తీరుపై విపక్ష పార్టీల సభ్యుల నిరసనలు..



న్యూఢిల్లీ : ఇప్పటి వరకు విస్తృత అధికారాలతో వివాదాస్పద నిర్ణయాలు తీసుకుంటున్న వక్ఫ్ బోర్డును సంస్కరించేందుకు సిద్ధమైన కేంద్రం.. వక్ఫ్ సవరణ బిల్లుతో ముందుకు వచ్చింది. తొలుత ఈ బిల్లును దేశ పార్లమెంట్ లో ప్రవేశపెట్టారు. విపక్ష సభ్యుల డిమాండ్ తో బిల్లును అధ్యయనం చేసి సవరణలు సూచించేందుకు సంయుక్త పార్లమెంటరీ కమిటీ ముందుకు పంపించారు. సుదీర్ఘ విచారణ చేపట్టిన ఈ కమిటీ.. వక్ఫ్ సవరణ బిల్లుకు 14 సవరణలతో ఆమోదం తెలిపింది. దీంతో.. రానున్న పార్లమెంట్ సమావేశాల్లో ఈ బిల్లు చర్చకు రానుంది. ఈ విషయాన్ని జేపీసీ కమిటీ చైర్మన్ జగదాంబికా పాల్ వెల్లడించారు. దేశ వ్యాప్తంగా వేలాది ఎకరాలను తమవిగా చెప్పుకుంటూ.. కొన్నాళ్లుగా వివాదాస్పదంగా వ్యవహరిస్తోంది వక్ఫ్ బోర్డు. అలహాబాద్ హైకోర్టు స్థలాన్ని తనదిగా ప్రకటించింది. అనేక హిందూ ఆలయాలు, క్రైస్తవ సంఘాల భూములతో పాటు ఏళ్లుగా ఇతరుల ఆధీనంలోని ఆస్తుల్ని తనవిగా ప్రకటించుకుంటోంది. ఈ విషయమై దేశంలో తీవ్ర చర్చ జరుగుతోంది. ఇదే సమయంలో.. వక్ఫ్ యాక్ట్ – 1954 , వక్ఫ్ (సవరణ) చట్టం 1984 లలో కొన్ని కీలక మార్పులు చేసేందుకు నిర్ణయించింది. ఈ నేపథ్యంలో.. చట్ట సవరణలో మార్పుచేర్పులు సూచించాల్సిందిగా కోరుతూ.. సంయుక్త పార్లమెంటరీ సంఘానికి సిఫార్సు చేశారు. తాజాగా.. ఈ బిల్లుపై పలు దఫాలుగా సమావేశమైన కమిటీ ముందుకు మొత్తంగా 44 సవరణలు వచ్చాయి. వాటిలో 14 సవరణలకు జేపీసీ ఆమోదించింది. మరో 26 సవరణలను పక్కన పెట్టేసింది. సభ్యులు సూచించిన సవరణలన్నింటిపై ఓటింగ్ నిర్వహించగా.. మెజారిటీ ప్రాతిపదికన నిర్ణయం తీసుకున్నారు. కాగా విపక్షాలు సూచించిన సవరణలను సమర్థిస్తూ 10 ఓట్లు, వ్యతిరేకిస్తూ 16 ఓట్లు వచ్చాయి.. దాంతో అవి ఆమోదం పొందలేకపోయాయి. ఈ బిల్లుకు సవరణలు సూచించే విషయమై కమిటీలోనూ వాదనలు, ప్రతివాదనలు జరిగాయి. ఇటీవల నిర్వహించిన సమావేశంలో ప్రతిపక్ష పార్టీలకు చెందిన 10 మంది విపక్ష ఎంపీలు నిరసనకు దిగడంతో.. వారందరినీ ఓ రోజుంతా సస్పెన్షన్ చేయాల్సి వచ్చింది. దాంతో.. సస్పెండైన ఎంపీలంతా నిరసనలకు దిగారు. కమిటీ చైర్మన్ జగదాంబికా పాల్ సరిగా వ్యవహరించడం లేదని, కావాలనే పక్షపాతంగా వ్యవహరిస్తున్నారంటూ లోక్ సభ స్పీకర్ ఓం బిర్లాకు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలోనే తాజాగా విపక్ష పార్టీల నేతలు మరోసారి కమిటీ తీరుపై విమర్శలు చేస్తున్నారు. కేవలం అధికార కూటమి నేతల మార్పులకే చోటు లభించడం, విపక్ష పార్టీల సభ్యుల మార్పులకు తిరస్కరణ ఎదురుకావడాన్ని తప్పుబడుతున్నారు. ప్రజాస్వామ్య పద్ధతిలో ఓటింగ్ జరగలేదని ఆరోపించిన ఎంపీలు.. కమిటీ చైర్మన్ తమ వాదనలు వినలేదని, ఏకపక్షంగా వ్యవహరించారంటూ ఆరోపిస్తున్నారు.
అయితే ఈ ఆరోపణలను వక్ఫ్ సవరణ బిల్లుపై ఏర్పాటైన జేపీసీ చైర్మన్ జగదాంబికా పాల్ తోసిపుచ్చారు. తనకు అప్పగించిన బాధ్యతల్ని సజావుగానే నిర్వహించానని, అంతా ప్రజాస్వామ్యబద్ధంగానే జరిగిందని అన్నారు. విపక్ష సభ్యులు చెబుతున్న దాంట్లో నిజం లేదన్నారు. అంతా నిబంధనల మేరకే నడుచుకున్నానని, కమిటీలో ఓటింగ్ నిర్వహించే నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.

# ఏంమిగిలుందో.. ఎలా బతకాలో


## నడుచుకుంటూ లక్షలమంది స్వస్థలానికి..!



గా జా : ఇంతకాలం ప్రాణాలు అం^చేత^పట్టుకొని, శరణార్థి శిబిరాల్లో దాతలు పెట్టిన ఆహారంతో బతుకెళ్ల దీసిన వారికి.. సొంతప్రాంతానికి వెళ్లే అవకాశం వచ్చింది. పొట్టచేతపట్టు కొని ఎలా వెళ్లామో అలా తిరిగివస్తుంటే.. తమ స్వస్థలంలో తమకంటూ ఏమైనా మిగిలుందో లేదో తెలియని దుస్థితి వారిని వేధిస్తోంది. సొంతింటికి వచ్చినా.. సర్వం శిథిలంగా మారిన ఆ ప్రాంతంలో ఎలాబతకాలో తెలియని ఆందోళన వారి హృదయాలను బరువెక్కిస్తోంది. ఇవన్నీ ఆలోచిం చు కుంటూ లక్షలాది మంది గాజా ప్రజలు దక్షిణంవైపు నుంచి ఉత్తరం వైపు బారులు తీరి వస్తున్న దృశ్యాలు వైరల్గా మారాయి. అక్టోబర్ 7, 2023 లో ఇజ్రాయెల్ హమాస్ చేసిన దాడితో వారికి కష్టకాలం మొదలైంది. ఆ దాడికి ప్రతిగా ఇజ్రాయెల్ ప్రతిదాడి మొదలుపెట్టడంతో ఉత్తరగాజా నుంచి సుమారు 10 లక్షల మంది దక్షణాదికి తరలివెళ్లిపోయారు . శరణార్థి శిబిరాల్లో కాలం వెళ్లదీశారు. ఉత్తర ప్రాంతంలో బెంజమిన్ నెతన్యాహు సేనల దాడులతో ఆ ప్రాంతంలో ఉన్న కొద్దిపాటి సౌకర్యాలు శిథిలమయ్యా యి. ఈ ఘర్షణలో హమాస్ అగ్రనాయకత్వం నిర్వీర్యమైంది. ఈ నేపథ్యం లో హమాస్–ఇజ్రాయెల్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం జరిగింది. దాంతో సుమారు 15 నెలల తర్వాత పాలస్తీనా పౌరులు తమ సొంత ప్రాంతాలవైపు బారులు తీరారు. చేతిలో తమ వస్తువులు పట్టుకొని పిల్లల్ని చంకనేసుకొని మళ్లీ ఇలాంటి పరిస్థితి రాకూడదనుకుంటూ నడుచుకుంటూ వస్తున్న దృశ్యాలు హృదయాలను మెలిపెట్టేస్తున్నాయి. ఇటీవల అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఓ ప్రతిపాదనను తెరపైకి తీసుకొచ్చారు. నిరాశ్రయులుగా మారిన పాలస్తీనీయులకు గాజా పొరుగునే ఉన్న ఈజిప్టు, జోర్డాన్లు పునరావాసం కల్పించాలన్నారు. ఈ ప్రతిపాదన వారిని తమ సొంత ప్రాంతానికి శాశ్వతంగా దూరంగా చేస్తుందా..? అనే ఆందోళనా వ్యక్తమైంది. ఇక పాలస్తీనా వాసులు తిరిగి రావడాన్ని హమాస్ విక్టరీగా అభివర్ణించుకుంది.

# అంతరిక్షంలో గ్రహశకలం

## గుర్తించిన విద్యార్థి.. - అరుదైన అవకాశం ఇచ్చిన నాసా




లక్నోః ఉత్తరప్రదేశ్లోని నోయిడాకు చెందిన విద్యార్థి దక్ష్ మాలిక్ (14) అరుదైన ఘనతను సాధించాడు. తాను కనుగొన్న గ్రహశకలానికి తనే పేరు పెట్టే అవకాశాన్ని నేషనల్ ఏరోనాటిక్స్ అండ్ స్పేస్ అడ్మినిస్ట్రేషన్ అతడికి ఇచ్చింది. నాసాతో భాగస్వామి అయిన ఇంటర్నేషనల్ ఆస్టరాయిడ్ డిస్కవరీ ప్రాజెక్టు కింద 2023లో దక్ష్ మలిక్ తన స్నేహితులతో కలిసి ఓ గ్రహశకలాన్ని గుర్తించాడు. ఇంటర్నేషనల్ ఆస్టరాయిడ్ డిస్కవరీ ప్రాజెక్ట్ కింద దక్ష్ తన ఇద్దరు స్నేహితులకు 2022లో గ్రహశకలాన్ని కనుగొనేందుకు అవకాశం లభించింది. వారి స్కూల్కు చెందిన ఆస్ట్రోనమీ క్లబ్ నాసా ఆధ్వర్యంలోని ఇంటర్నేషనల్ ఆస్ట్రోనమికల్ సెర్చ్ కొలాబరేషన్(%ఞూజ%)కు మెయిల్ పంపడంతో వారికి ఈ అవకాశం లభించింది. దీంతో ఏడాదిన్నరపాటు అంతరిక్షాన్ని శోధించి 2023లో ఈ గ్రహశకలాన్ని కనుగొన్నారు. నాటి నుంచి దాని పేరు 2023 %వా+%40గా కొనసాగుతోంది. ప్రస్తుతం దానికి శాశ్వత పేరును పెట్టే అవకాశాన్ని నాసా కల్పించింది. దీనిపై దక్ష్ మాలిక్ స్పందిస్తూ చిన్ననాటి నుంచి తనకు అంతరిక్షం గురించి తెలుసుకోవాలన్న ఆసక్తి ఉండేదన్నాడు. గ్రహాలు, సౌర వ్యవస్థకు సంబంధించిన నేషనల్ జియోగ్రాఫిక్ డాక్యుమెంటరీలు తరచూ చూసేవాడినని పేర్కొన్నాడు. తాను ఎన్నాళ్లగానో కన్న కల ఇప్పుడు సాకారం అయ్యిందని ఆనందం వ్యక్తం చేశాడు. దీన్ని కనుగొనడానికి పని చేస్తున్న క్రమంలో తాను నాసాలో పని చేస్తున్న శాస్త్రవేత్తలా ఊహించుకునేవాడినని తెలిపాడు.

# గంగా నదిలో స్నానం చేస్తే పేదరికం పోతుందా..?

- పుణ్య స్నానాలతో పాపాలాఉ పోతాయా?
- కుంభమేళాలో బీజేపీ నేతల స్నానాలపై ఖర్గే ఫైర్..
- ఇఫ్తార్ విందులకు వెళ్తే పేదరికం పోతుందా..?
- ఖర్గే వ్యాఖ్యలపై బీజేపీ కౌంటర్..

న్యూఢిల్లీ : ఉత్తర్ ప్రదేశ్ ప్రయాగ్రాజ్లో జరుగుతున్న "మహా కుంభమేళా"పై కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే వివాదాస్పద కామెంట్స్ చేవారు. గంగా నదిలో పుణ్యస్నానాలు చేస్తే పేదరికం పోతుందా..? అని బీజేపీ నేతల్ని ఆయన ప్రశ్నించారు. మధ్యప్రదేశ్ మోవ్లో జరుగుతున్న 'జై బాపు, జై భీమ్, జై సంవిధాన్' ర్యాలీలో సోమవారం ఖర్గే ఈ వ్యాఖ్యలు చేశారు. బీజేపీ నాయకులు కెమెరాల కోసం స్నానాలు చేస్తున్నారని ఆరోపించారు.
గంగా నదిలో స్నానాలు చేయడం వల్ల దేశంలో పేదరికం అంతమవుతుందా.? ఆకలితో ఉన్న కడుపులు నిండుతాయా.? అని కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రశ్నించారు. "నేను ఎవరి విశ్వాసాలను ప్రశ్నించాలనుకోవడం లేదు. ఎవరైతే బాధపడితే, నేను క్షమాపణలు కోరుతున్నాను. ఒక పిల్లవాడు ఆకలితో చనిపోతున్నప్పుడు, పాఠశాలకు వెళ్లలేకపోతున్నప్పుడు, ఈ ప్రజలు వేల రూపాయలు ఖర్చు చేసి గంగానదిలో స్నానం చేయడానికి పోటీ పడుతున్నారు" అని అన్నారు. ఇలాంటి వ్యక్తులతో దేశానికి ప్రయోజనం లేదని, మతం పేరుతో పేదలు దోపిడికి గురవుతున్నారన్నదే తమ సమస్య అని ఖర్గే అన్నారు.
కేంద్ర హోం మంత్రి కుంభమేళాలో సోమవారం త్రివేణి సంగమంలో స్నానం చేసిన తర్వాత ఖర్గే నుంచి ఈ వ్యాఖ్యలు వచ్చాయి. అయితే, ఈ వ్యాఖ్యలపై బీజేపీ



తీవ్రంగానే స్పందించింది. కాంగ్రెస్ ద్వేషంతో కోట్లాది హిందువుల విశ్వాసాలపై దాడి చేస్తూనే ఉందని బీజేపీ అధికార ప్రతినిధి సంబిత్ పాత్ర అన్నారు. మహా కుంభమేళా యుగయుగాల సనాతన విశ్వానికి చిహ్నంగా ఉందని, ప్రపంచం మొత్తం ఈ విశ్వాసాలను గౌరవిస్తుంటే, కాంగ్రెస్ మాత్రం ఈ విశ్వాసాన్ని అపహాస్యం చేస్తుందని ఆయన అన్నారు. హిందూ విశ్వాసాలపై వ్యాఖ్యలు చేసే కాంగ్రెస్ నేతలైన సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ఖర్గేలు దమ్ముంటే వేరే మత విశ్వాసాలపై ఇలాంటి వ్యాఖ్యలు చేయగలుగుతారా..? అని ప్రశ్నించారు. ఇఫ్తార్ విందులకు వెళ్తే పేదరికం పోతుందా.? అని ఖర్గేని బీజేపీ ప్రశ్నించింది.

# కేజ్రీవాల్ 15 గ్యారెంటీలు.. ఆప్ మేనిఫెస్టో ఆవిష్కరణ




- రాబోయే 5 ఏళ్లలో కచ్చితంగా అమలు
- గతంలో ఇచ్చిన వాటిలో రెండు హామీలు నెరవేర్చలేకపోయాం
- అందుకు ఢిల్లీ ప్రజలకు క్షమాపణలు
- ఈ గ్యారెంటీలు తప్పక అమలు చేస్తాం
- బీజేపీ ఓటేస్తే ఉన్న పథకాలు తీసేస్తారు
- ఆప్ కన్వీనర్ అర్వింద్ కేజ్రీవాల్

న్యూఢిల్లీః దేశంలో అత్యంత ఆసక్తికలిగిస్తున్న ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించిన ఆప్ మేనిఫెస్టోను ఆ పార్టీ జాతీయ కన్వీనర్, మాజీ సీఎం అర్వింద్ కేజ్రీవాల్ సోమవారం ఆవిష్కరించారు. ఆప్ అధికారంలోకి వస్తే తప్పకుండా 15 గ్యారెంటీలను రాబోయే ఐదేళ్లలో అమలు చేస్తామని కేజ్రీవాల్ ప్రజలకు మాటిచ్చారు. ఇవ్వాళ మేము కేజ్రీవాల్ గ్యారెంటీలు అని చెబుతున్నామంటే అవి తప్పకుండా అమలు చేస్తామని మాటిచ్చినట్లే అన్నారు. బీజేపీ నాయకులు మేనిఫెస్టోలు, సంకల్ప పాత్రలు అంటూ ఎన్నో పేర్లతో హామీలు ఇస్తుంటారు. కానీ అవి అమలు చేసే ప్రసక్తే ఉండదు. వారి కోసం ఇవన్నీ ఎన్నికల మోసాలు మాత్రమే. బీజేపీ రూ.15 లక్షలు ఇస్తామని హామీ ఇచ్చింది. కానీ ప్రజలకు ఇప్పటి వరకు ఆ డబ్బులు వేయలేదని కేజ్రీవాల్ విమర్శించారు. అమిత్ షాను ఈ విషయం అడిగితే.. ఈ హామీలన్నీ ఎన్నికల కోసం చేసిన మోసం అని చెప్పినట్లు కేజ్రీవాల్ గుర్తు చేశారు. ఢిల్లీలో మరోసారి అధికారంలోకి వస్తే తాము ఉద్యోగ కల్పనకే మొదటి ప్రాధాన్యత ఇస్తామని, ఏ ఒక్క పౌరుడు కూడా నిరుద్యోగిగా ఉండదని కేజ్రీవాల్ హామీ ఇచ్చారు. గత వారం తాను అనేక ప్రాంతాల్లో ఎంతో మంది ప్రజలను కలిశాను. డిగ్రీలు ఉండి, చదువు పూర్తి చేసుకొని నిరుద్యోగ సమస్యతో అనేక మంది బాధపడుతున్నట్లు తన దృష్టికి తీసుకొని వచ్చారు. మా దగ్గర మనీష్ సిసోడియా, ఆతిషి వంటి చదువుకున్న నాయకులు ఉన్నారు. వారికి ఉద్యోగాలు ఎలా ఇవ్వాలో తెలుసు. బీజేపీలో చదువుకున్న వ్యక్తులు ఎవరున్నారు? వారికి నిరుద్యోగ సమస్య ఎందుకు అర్థమవుతుందని కేజ్రీవాల్ ఆరోపించారు. మహిళలకు ప్రతీ నెల రూ.2,100 మహిళా సమ్మాన్ యోజన ద్వారా మా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే అందిస్తామని కేజ్రీవాల్ పేర్కొన్నారు. 60 ఏళ్ల పైబడిన వారికి సంజీవనీ యోజన ద్వారా ఉచిత ఆరోగ్య భీమా అందిస్తామని చెప్పారు. అలాగే నీటి బిల్లులు తగ్గిస్తామని, దళిత విద్యార్థుల ఉన్నత విద్యకు అంబేద్కర్ పేరుతో స్కాలర్షిప్స్ అందిస్తామని, విద్యార్థులకు బస్సుల్లో ఉచిత ప్రయాణం, అలాగే మెట్రోలో 50 శాతం రాయితీ కల్పిస్తామని అర్వింద్ కేజ్రీవాల్ హామీ ఇచ్చారు2020 ఎన్నికల్లో ఇచ్చిన రెండు హామీలను నెరవేర్చలేకపోయామని, అందుకు ఢిల్లీ ప్రజలు తమను క్షమించాలని కోరారు. యమునా నది ప్రక్షాళన, ఢిల్లీ రోడ్లను యూరోప్ రోడ్ల స్థాయికి తీసుకొస్తామని చెప్పిన హామీలు నెరవేర్చనందుకు ఢిల్లీ ప్రజలను క్షమాపణలు కోరారు. అయితే అందుకు గల కారణాలను కూడా అర్వింద్ కేజ్రీవాల్ వివరించారు. 2020లో ప్రభుత్వం ఏర్పడిన వెంటనే కోవిడ్ కారణంగా మా ప్రణాళికలు అమలు చేయలేకపోయాము. అలాగే మనీశ్ సిసోడియా, సత్యేంద్రజైన్, సంజయ్తో పాటు తనను కూడా తప్పుడు కేసుల్లో జైలుకు పంపారు. దీంతో గత ఐదేళ్లలో ఆ హామీలను నెరవేర్చలేకపోయామన్నారు. కానీ ఈ సారి గెలిపిస్తే తప్పకుండా ఆ రెండు హామీలు కూడా నెరవేరుస్తాము. మన ఖజానాలో డబ్బు ఉంది. అలాగే ఈ పథకాల అమలుకు కచ్చితమైన ప్రణాళికలు ఉన్నాయని కేజ్రీవాల్ చెప్పారు. అంతే కాకుండా ఈ హామీలు నెరవేరుస్తానంటూ కేజ్రీవాల్ ప్రతిజ్ఞ చేసి, సంతకాలు చేశారు.

**ఇవే 15 గ్యారెంటీలు**

1. నిరుద్యోగ సమస్యకు పరిష్కారం
2. మహిళా సమ్మాన్ యోజన కింద మహిళలకు ప్రతీ నెల రూ.2,100 చెల్లింపు
3. సంజీవని యోజన ద్వారా 60 ఏళ్లు పైబడిన వారికి ఉచిత వైద్య సేవలు
4. పెరిగిన నీటి బిల్లుల రద్దు
5. ఢిల్లీ ప్రజలకు వారానికి 24 గంటల పాటు స్వచ్ఛమైన తాగు నీటి సరఫరా
6. యమునా నది ప్రక్షాళన
7. యూరోపిన్ స్థాయికి ఢిల్లీ రోడ్ల అభివృద్ధి
8. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్కాలర్ షిప్స్ (దళిత విద్యార్థుల విదేశీ విద్యకు సాయం)
9. విద్యార్థులకు ఉచిత బస్సు ప్రయాణం, మెట్రోలో 50 శాతం రాయితీ
10. పూజారులు, గురుద్వారాలోని గ్రంథీలకు నెలకు రూ.18,000 గౌరవ వేతనం
11. ఉచిత విద్యుత్, నీరు
12. పాత, బ్లాక్ అయిన మురుగు నీటి లైన్ల మార్పిడి
13. కొత్త రేషన్ కార్డుల జారీ
14. ఆటో డ్రైవర్లు, ఈ–రిక్షా పుల్లర్లకు రూ.10 లక్షల జీవిత భీమా, రూ.5 లక్షల ప్రమాద భీమా. వారి ఆడపిల్లల పెళ్లిళ్లకు రూ.1లక్ష సాయం, పిల్లలకు ఉచిత కోచింగ్.
15. రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్లు సొంతగా సెక్యూరిటీని ఏర్పాటు చేసుకునేందుకు ప్రభుత్వ నిధులు.

# అగ్ర దేశాలకు భారత ఆయుధ సామగ్రి

- హైదరాబాద్ కంపెనీలే కీలకం
- 100కు పైగా దేశాలకు ఎగుమతులు
- గత ఏడాదితో పోల్చితే 32.5% వృద్ధి
- రష్యా-ఉక్రెయిన్ యుద్ధం ప్రభావం
- ఆయుధాలు, రక్షణ పరికరాల ఉత్పత్తిలో భారీ పెరుగుదల



న్యూఢిల్లీః భారతదేశం, గతంలో రక్షణ ఉత్పత్తుల కోసం ఇతర దేశాలపై ఆధారపడినప్పటికీ, ఇప్పుడు అదే ఉత్పత్తులను అగ్రదేశాలకు ఎగుమతి చేసే స్థాయికి ఎదిగింది. రక్షణ ఉత్పత్తుల్లో ఈ మార్పు పరిశ్రమ వర్గాలను ఆకట్టుకుంది. 2023–24 ఆర్థిక సంవత్సరంలో రూ.21,000 కోట్ల విలువైన రక్షణ ఉత్పత్తులను ఎగుమతి చేయడం ద్వారా గత ఏడాదితో (2022–23) పోల్చితే 32.5% వృద్ధి సాధించింది.
రక్షణ ఎగుమతుల్లో 75% ప్రభుత్వ రంగ సంస్థల వాటాగా ఉండగా, మిగిలిన వాటిని ప్రైవేటు కంపెనీలు తయారు చేస్తున్నాయి. ఈ రంగంలో ప్రైవేటు సంస్థల వాటా గణనీయంగా పెరిగే అవకాశాలు ఉన్నాయి. ముఖ్యంగా, హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న కంపెనీలు కీలకపాత్ర పోషిస్తున్నాయి.
భారతదేశం నుంచి రక్షణ ఉత్పత్తులను అధికంగా కొనుగోలు చేసే దేశాల్లో అమెరికా, ఫ్రాన్స్, ఆర్మేనియా మొదటిస్థానంలో ఉన్నాయి. అమెరికా సంస్థలు సిస్టమ్స్, సబ్సిస్టమ్స్, విడిభాగాలను కొనుగోలు చేస్తున్నాయి. పినాకా మల్టీ లాంచ్ రాకెట్ సిస్టమ్స్, 155 ఎంఎం ఆర్టిలరీ గన్లు, ఆకాశ్ ఎయిర్ డిఫెన్స్ మిస్సైల్ సిస్టమ్స్ వంటి ఆయుధాలను ఆర్మేనియా దేశం కొనుగోలు చేస్తోంది. వియత్నాం కోస్ట్ గార్డు ఇంటర్సెప్టర్ బోట్లు భారత్ నుంచి ఎగుమతి అవుతున్నాయి. ఇవే కాకుండా బ్రహ్మోస్ సూపర్సోనిక్ మిస్సైళ్లను కూడా వియత్నాం కొనుగోలు చేయాలనుకుంటోంది. ప్రస్తుతం భారతదేశం దాదాపు 100కు పైగా దేశాలకు రక్షణ ఉత్పత్తులను ఎగుమతి చేస్తోంది.
భారతదేశంలో రక్షణ ఉత్పత్తుల ఉత్పత్తి, ఎగుమతులు పెరిగేందుకు కేంద్ర ప్రభుత్వం పలు విధాన మార్పులు తీసుకువచ్చింది. ప్రస్తుతం 16 ప్రభుత్వ రక్షణ సంస్థలు, 430కి పైగా ప్రైవేటు సంస్థలు, 16,000 ఎంఎస్ఎంఈలు ఈ రంగంలో పనిచేస్తున్నాయి.
ఇటీవలి రష్యా–ఉక్రెయిన్ యుద్ధం, ఇజ్రాయెల్–హమాస్ మధ్య ఉద్రిక్తతలు రక్షణ పరికరాల డిమాండ్ను ప్రపంచవ్యాప్తంగా పెంచాయి. ఆసియా దేశాల్లో చైనా చర్యల కారణంగా అభద్రతా భావం పెరగడంతో ఇండోనేసియా, మలేసియా, వియత్నాం వంటి దేశాలు తమ రక్షణ సామర్థ్యాలను బలోపేతం చేసుకుంటున్నాయి.

**హైదరాబాద్ఁకేంద్రంగా కీలక పాత్ర**

హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న సంస్థలు రక్షణ ఉత్పత్తుల్లో కీలకపాత్ర పోషిస్తున్నాయి. ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ, బీడీఎల్, మిధాని వంటి ప్రభుత్వ రంగ సంస్థలు, వందకు పైగా ప్రైవేటు సంస్థలు, ఎంఎస్ఎంఈలు రక్షణ పరికరాలను ఉత్పత్తి చేస్తున్నాయి.

**ప్రముఖ ఎగుమతి ఉత్పత్తుల జాబితా**

బుల్లెట్ ప్రూఫ్ జాకెట్లు, హెల్మెట్లు
బ్రహ్మోస్ మిస్సైళ్లు
పినాకా రాకెట్లు
ఆర్టిలరీ గన్లు
తేజస్ యుద్ధ విమానాల విడిభాగాలు
ఇంటర్సెప్టర్ బోట్లు
తేలికపాటి టోర్పెడోలు


భారతదేశం త్వరలో మరింత భారీ ఎగుమతులకు సిద్ధమవుతోంది. 2029 నాటికి రూ.50,000 కోట్ల విలువైన రక్షణ ఉత్పత్తులను ఎగుమతి చేయాలన్న లక్ష్యంతో ముందుకుసాగుతోంది.

# 2 నెలల్లో యూనిట్లు వంద శాతం గ్రౌండింగ్ చేయండి

● రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆలోచనలకు అనుగుణంగా బీసీ సంక్షేమ శాఖలో అమలు చేస్తున్న పథకాలను సకాలంలో అర్హులకు అందేలా చర్యలు తీసుకోవాలని, రాబోయే 2 నెలల కాలంలో బీసీ కార్పొరేషన్ ద్వారా అందజేసే యూనిట్లు వంద శాతం గ్రౌండింగయ్యేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. ఇటీవల రిటైరయిన బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి పోలా భాస్కర్ స్థానంలో సత్యనారాయణను రాష్ట్ర ప్రభుత్వం నియమించిన విషయం విధితమే. ఈ నేపథ్యంలో సోమవారం బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి సత్యనారాయణ బాధ్యతలు స్వీకరించారు.
ఈ సందర్భంగా ఆయన రాష్ట్ర సచివాలయంలో మంత్రి సవితను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అమలవుతున్న పలు పథకాల అమలు తీరు తెన్నులపై చర్చించారు. రాబోయే రెండు నెలల కాలం ఎంతో విలువైనదని, లబ్ధిదారులకు పథకాలు అందేలా చూడాలని అన్నారు. ముఖ్యంగా వివిధ స్వయం ఉపాధి పథకాల్లో భాగంగా రుణాలు త్వరితగతిన మంజూరు చేయించి, యూనిట్లు గ్రౌండయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి ఇంటిలోనూ వ్యాపారవేత్తను తయారు చేయాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు లక్ష్య సాధనలో భాగంగా కింది స్థాయి సిబ్బందితో సమన్వయం చేసుకుని, స్వయం ఉపాధి కింద యూనిట్లు వంద శాతం గ్రౌండింగయ్యేలా చర్యలు తీసుకోవాలని కార్యదర్శి సత్యనారాయణకు మంత్రి సవిత సూచించారు.



## జగన్ అన్ని ప్రభుత్వ ఆస్తులను
# తాకట్టు పెట్టారు

● ఏపికి కనీసం అప్పు పుట్టని స్థితికి తీసుకొచ్చిన ఘనుడు జగన్ ● చివరకు ఎమ్మార్వో ఆఫీసులను కూడ తాకట్టు పెట్టారు ● నీతి అయోగ్ నివేదిక వెల్లడి నేపథ్యంలో సీఎం వ్యాఖ్య

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: వైసీపీ హయాంలో జరిగిన ఆర్థిక విధ్వంసంతో రాష్ట్రం అనారోగ్యమైందని సీఎం చంద్రబాబు అన్నారు. నీతి అయోగ్ నివేదిక సంధర్భంగా తాడేపల్లిలోని సచివాలయంలో మాట్లాడుతూ, రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని మీడియా ముందుంచారు. ఐదేళ్ల పాలనతో రాష్ట్రం నేడు ఎంతగానో కోల్పోయిందని సీఎం అన్నారు. నీతి అయోగ్ నివేదికలో రాష్ట్రానికి 17వ ర్యాంక్ వచ్చినట్లు సీఎం తెలిపారు. ఫిజికల్ హెల్త్ ఇండెక్స్ లో ఏపీ చివరి స్థానంలో ఉందని, వృుద్ధి రేటు దారుణ పరిస్థితికి చేరిందన్నారు. నీతి అయోగ్ నివేదికలో ఏపీ పరిస్థితి మరింతగా దిగజారిందన్నారు. ఏపీలో వైసీపీ పాలన ఆర్థిక కష్టాలు మిగిల్చిందని, మొత్తం డబ్బులను ఏం చేశారో అర్థం కావడం లేదన్నారు. అన్ని ఆస్తులను తాకట్టు పెట్టారని, చివరకు ఎమ్మార్వో ఆఫీసులను కూడ తాకట్టు పెట్టినట్లు సీఎం అన్నారు. ఎపికి క్రీసం అప్పు వుట్ట్ని స్థితికి తీసుకొచ్చిన ఘ్నుడు జ్గ్న అంటూ మండిప్డారు.. శరీరానికి ఆరోగ్యం ఎలా అవసరమో, అలాగే ఒక రాష్ట్రానికి ఆర్థిక పరిస్థితి మెరుగు అవసరమన్నారు. రాష్ట్రం నాశనమైందని చెప్పేందుకు నీతి అయోగ్ రిపోర్ట్ నిదర్శనమని చంద్రబాబు అన్నారు. రాష్ట్రానికి గల సమస్యలు చాలానే ఉన్నాయని, వాటిని పరిష్కరించకుండ గత ప్రభుత్వం ఏం చేసిందో అర్థం కావడం లేదన్నారు. ఏదైనా రాష్ట్రం ఎలా ఉందో తెలుసుకొనేందుకు, ఆర్థిక పరిస్థితిని బట్టి చెప్పవచ్చన్నారు. రాష్ట్రం బాగుపడాలంటే సంపద సృాష్టించాల్సిన అవసరం ఉందని, అలాగే ఓ వైపు జీతాలు చెల్లిస్తూ అభివృాద్ధి పథంలో నడిపించాల్సిన భాధ్యత తమపై ఉందని చంద్రబాబు అన్నారు. బాగున్న రాష్ట్రాన్ని అప్పుల్లోకి నెట్టారని, ఇప్పుడు మన రాష్ట్రానికి అప్పులు ఇచ్చే పరిస్థితి కూడ ఇప్పుడు లేదన్నారు. జిఎస్డీపి 33 పెరిగిందని, అప్పులు తెస్తే, మళ్లీ చెల్లించే సత్తా ఏపీకి లేదన్నారు. రాష్ట్రానికి రాజధాని లేదని, అలాగే పోలవరం కూడ పూర్తి చేయలేదని, మరి వైసీపీ ప్రభుత్వం ఏం చేసిందని చంద్రబాబు ప్రశ్నించారు. రాష్ట్ర వృుద్ధి రేటు పూర్తిగా పడిపోయిందని, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి చూస్తే బాధేస్తుందని అన్నారు. రాష్ట్రంలో ఇన్ని సమస్యలు ఉన్నప్పటికీ అన్నా క్యాంటీన్ నిర్వహిస్తున్నట్లు, అలాగే మహిళలకు దీపం పథకం 2. ద్వార ఏడాదికి ఉచిత గ్యాస్ సిలిండర్లను అందిస్తున్నామన్నారు. అంతేకాకుండ దేశంలో ఎక్కడ లేని విధంగా పింఛన్ నగదును పెంచామని, ప్రతి నెలా ఉద్యోగులకు జీతాలు అందిస్తున్నట్లు సీఎం అన్నారు. వైసీపీ చేసిన అప్పుల వుణ్యమా అంటూ మళ్లీ అప్పు తెచ్చే పరిస్థితి లేదన్నారు. అన్ని సంక్షేమ పథకాలు కొనసాగిస్తామని, త్వరలో మెగా డీఎస్సీ కూడ నిర్వహిస్తున్నట్లు సీఎం వునరుద్ఘాటించారు. త్వరలో పెట్టుబడులు వచ్చే అవకాశం ఉందని, 10 లక్షల కోట్లు పెట్టుబడులతో రాష్ట్రంలోని యువతకు ఉపాధి కలుగుతుందన్నారు. తాను ఊహించని రీతిలో రాష్ట్రానికి డ్యామేజ్ చేసిన ఘనత మాజీ సీఎం జగన్ కే దక్కుతుందన్నారు. జీవోలు కూడ బయటకు రాకుండ పాలన చేశారని, ఇప్పుడు తాము అధికారంలోకి వచ్చాక, లెక్కలు చూసి షాక్ కు గురైనట్లు సీఎం అన్నారు.కూడా రాష్ట్ర ఆర్థిక ప్రిస్థితిని అర్థం చేసుకోవాల్ని కోరారు.

# విశాఖలో మంత్రి లోకేష్ ప్రజాదర్బార్

● వెల్లువెత్తిన దరఖాస్తులు ● పలువురికి సహాయం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: ఆపదలో ఉన్నవారికి నేనున్నానంటూ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ అండగా నిలుస్తున్నారు. ఓ పత్రికపై పరువునష్టం కేసులో క్రాస్ ఎగ్జామినేషన్ కోసం విశాఖ వచ్చిన మంత్రి లోకేష్.. ఉదయం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో 57వ రోజు ప్రజాదర్బార్ నిర్వహించారు. అనారోగ్యంతో బాధపడుతున్న తన మూడేళ్ల కుమార్తెకు బోన్ మారో ట్రాన్స్ ప్లాంటేషన్ చికిత్స అవసరమని, ఇప్పటికే రూ.10 లక్షలు ఖర్చయ్యాయని అనకాపల్లి జిల్లా కసింకోట మండలం కన్నురుపాలెంకు చెందిన రుత్తల ప్రభాకర్ మంత్రి నారా లోకేష్ ను కలిసి ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రంగా ఉన్న తమకు ఎటూ పాలుపోవడం లేదని, తమ కుమార్తెకు వైద్యసాయం అందించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. వీఎంఆర్డీయేలో 20 సంవత్సరాలు ఎన్ఎంఆర్ ఎలక్ట్రీషియన్ గా పనిచేసిన తన భర్త సర్వీసులో ఉండగానే అనారోగ్యంతో మరణించారని, కారుణ్యనియామకం కింద తనకు ఉద్యోగం కల్పించి ఆదుకోవాలని విశాఖకు చెందిన పి.ధనలక్ష్మి మంత్రి నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. తన భర్తతో పాటు సేవలందించిన వారికి వీఎంఆర్డీయే క్రమబద్ధీకరించిందని, తన భర్త మరణించి 17ఏళ్లు గడిచినప్పటికీ తనకు ఎలాంటి సాయం అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తన తండ్రి సంపాదించిన భూమి, ఇంటిని బత్తిన అప్పల్ల, బత్తిన సూరిబాబు, బత్తిన దేవి, మైనవు గణపతి, మైనవు ఈశ్వరమ్మ కలిసి కబ్జా చేశారని, విచారించి న్యాయం చేయాలని విజయనగరం జిల్లా లక్కవరవు కోట మండలం ఖాశాపేటకు చెందిన అంగటి లక్ష్మి మంత్రి లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. తన తల్లిదండ్రులిద్దరూ మరణించారని, వారు సంపాదించిన ఆస్తి తనకు దక్కకుండా వేధిస్తున్నారని కన్నీటి పర్యంతమయ్యారు. ఆర్టిస్టిక్ స్కేటింగ్ లో రాణిస్తున్న తనకు శిక్షణ కోసం ఆర్థిక సహకారం అందించాలని విశాఖపట్నం పెదవాల్తేరుకు చెందిన దొంతర గ్రీష్మ కోరారు. గత వైసీపీ ప్రభుత్వం తొలగించిన వృాద్ధాప్య పెన్షన్ ను వునరుద్ధరించాలని విశాఖపట్నం సీతంపేటకు చెందిన అవ్వకాంతం విజ్ఞప్తి చేశారు. హైకోర్టు ఉత్తర్వుల ప్రకారం ఆర్టీఈ యాక్ట్ రూల్ 14 అనుసరించి ఫారమ్ నెం.1ను ఈ నెల 31లోగా సమర్పించాల్సి ఉందని, అయితే ఫారమ్ నెం.1ను సమర్పించేందుకు మరికొంత గడువు ఇప్పించాలని ఏపీ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ (ఏపీపీఎస్ఏ) ప్రతినిధులు మంత్రి నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. విశాఖ మురళీనగర్ లో సబ్ పోస్టాఫీసు సౌకర్యం కల్పించాలని మురళీగనర్ రెసిడెన్స్ అసోసియేషన్ ప్రతినిధులు కోరారు. ఆయా అర్జీలను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి లోకేష్ భరోసా ఇచ్చారు.

## సులభతర వాణిజ్యంలో ఏపిని
# మొదటి స్థానంలో నిలిపేందుకు కృషి చేయండి



అమరావతి : సులభతర వాణిజ్యం విషయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గత పదేళ్ళలో ఎక్కువ పర్యాయాలు దేశంలో మొదటి స్థానంలో నిలవడం జరిగిందని ఆస్థానాన్ని నిలబెట్టుకు నేందుకు సంబంధిత శాఖలు అవసరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ ఆదేశించారు.రాష్ట్రంలో ఈజ్ ఆఫ్ దూయింగ్ బిజినెస్ పై సోమవారం రాష్ట్ర సచివాలయంలో సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈజ్ ఆఫ్ దూయింగ్ బిజినెస్ ఇండెక్స్ అనేది ప్రపంచ బ్యాంక్ గ్రూప్ స్థాపించిన ర్యాంకింగ్ వ్యవస్థని వ్యాపారాలకు మెరుగైన,సాధారణంగా సరళమైన,నిబంధనలు అందుబాటులో ఉంటే సులభతర వాణిజ్యానికి అవకాశం ఉంటుందని తెలిపారు.2024లో పరిశ్రమ మరియు అంతర్గత వాణిజ్య ప్రోత్సాహక విభాగం నేతృాత్వంలోని వ్యాపార సంస్కరణల కార్యాచరణ ప్రణాళిక 2024 ద్వారా వ్యాపారం చేయడంలో సౌలభ్యాన్ని పెంచడంపై భారతదేశం ప్రత్యేక దృాష్టి సారించిందని పేర్కొన్నారు. సులభతర వాణిజ్య విధానంతో రాష్ట్రానికి పెద్దఎత్తున పెట్టుబడులు ఆకర్షించేందుకు అవకాశం ఎక్కువగా ఉంటుందని ఆదిశగా ఆయా శాఖలు ఈజ్ ఆఫ్ దూయింగ్ బిజినెస్ అంశంలో ప్రత్యేక దృాష్టి సారించి ఎపిని మొదటి స్థానంలో నిలిపేందుకు చర్యలు తీసుకోవాలని చెప్పారు.ఈజ్ ఆఫ్ దూయింగ్ బిజినెస్ అంశంలో ముఖ్యమంత్రి వర్యులు ప్రత్యేక దృాష్టి పెట్టి ఎపికి ఉన్న మొదటి స్థానాన్ని నిలబెట్టుకునేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ఎప్పటికప్పుడు దిశా నిర్దేశం చేస్తున్న నేపథ్యంలో దీనిపై సంబంధిత శాఖలు ప్రత్యేక శ్రద్ధ వహించి ఎపిని అగ్రగామిగా నిలపాలని సిఎస్ విజయానంద్ ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వం బిజినెస్ రిఫార్మ్స్ యాక్షన్ ప్లాన్ 2024కు సంబంధించి ఫిబ్రవరి 15 తుది గడువుగా పెట్టిందని కావున ఈనెల 10వతేదీ లోగా సంబంధిత శాఖలు ఈజ్ ఆఫ్ దూయింగ్ బిజినెస్ కు సంబంధించిన కంప్లయెన్స్ ప్రక్రియను పూర్తి చేయాలని సిఎస్ విజయానంద్ ఆదేశించారు.ఈజ్ ఆఫ్ దూయింగ్ బిజినెస్ కు సంబంధించి ఇంకా కొన్ని శాఖలు నోడల అధికారులను నియమించాల్సి ఉందని వారిని వెంటనే నియమించాలని అన్నారు. అంతకు ముందు రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్య శాఖ కార్యదర్శి డా.ఎన్.యువరాజ్ ఈజ్ ఆఫ్ దూయింగ్ బిజినెస్ కు సంబంధించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేస్తూ బిసినెస్ రిఫార్మ్స్ యాక్షన్ ప్లాన్ 2024కు 28 శాఖలకు చెందిన 58 అంశాల్లో 435 రిఫార్మ్స్ కు చర్యలు తీసుకోవాల్సి ఉండగా ఇప్పటికే చాలా వరకూ రిఫార్మ్స్ కంప్లయన్స్ చేశారని మిగతా వాటిని కూడా త్వరితగతిన పూర్తి చేయాలని ఆయా శాఖలకు సూచించారు. ఫిబ్రవరి 15వ తేదీ తుది గడువుగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించినందున ఈఅంశానికి సంబంధించి పలు అంశాలపై సంబంధిత శాఖలు తీసుకోవాల్సిన చర్యలను వేగవంతంగా పూర్తి చేయాలని చెప్పారు. ఈ సమావేశంలో ఏపిఐఐసి విసి అండ్ ఎండి అభిషిక్త్ కిషోర్,స్టాంప్స్ అండ్ రిజిష్ట్రేషన్ల శాఖ ఐజి హరి నారాయణ,న్యాయ శాఖ అదనపు కార్యదర్శి వి.సునీత పాల్గొన్నారు. అదే విధంగా ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు ఆర్పి సిసోడియా, అనంతరాము,వాణి ప్రసాద్,ముఖ్య కార్యదర్శులు ఎస్.సురేశ్ కుమార్, శశిభూషణ్ కుమార్ తదితర అధికారులు వర్చువల్ గా పాల్గొన్నారు.

# కండువా మార్చేది లేదు

● స్వతంత్రంగానే కొనసాగుతా ● టీయుడబ్ల్యూజే మీట్ ది ప్రెస్‌లో ● మంద కృష్ణ మాదిగ వెల్లడి



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: వర్గీకరణను జీర్ణించుకోలేక పోతున్న కొన్ని శక్తులు పథకం ప్రకారం తనపై రాజకీయ ముద్ర మోపి, లక్షలాది మాదిగల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే ప్రయత్నాలు చేస్తున్నారని, వర్గీకరణ అమలయ్యేంత వరకు తాను పోరాడుతూనే ఉంటానని, భవిష్యత్తులో కూడా ఏ రాజకీయ పార్టీ కండువా కప్పుకునేది లేదని, స్వతంత్రంగానే తన కార్యకలాపాలు కొనసాగిస్తానని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితీ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృాష్ణ మాదిగ స్పష్టం చేశారు. తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు (టియుడబ్లూజె) ఆధ్వర్యంలో సోమ్వారం లక్ష డప్పులు – వేల గొంతుల కార్యక్రమంపై మీట్ ది ప్రెస్ నిర్వహించారు. టియుడబ్లూజె అధ్యక్షులు కె.విరాహత్ అలీ మీట్ ది ప్రెస్ కు స్వ్యు క్షా వ్యార్థించ్గా ,టీయుడబ్లూజె ప్రధాన కార్యదర్శి కె.రాంనారాయణ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు అడిగిన ప్రశ్నలకు మంద్కృాఎష్ణ్మాదిగ సమాధాన్మిచ్చారు. సుప్రీం కోర్టు తీర్పును కూడా రాష్ట్రంలో గౌరవించక పోవడం విచారకరమన్నారు. ఎస్ సి వర్గికరణను అమలు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ప్రకటించారన్నారు. వర్గీకరణను అమలు చేసేందుకు ప్రత్యేకంగా ఆర్డినెన్స్ తీసుకొచ్చి, దేశంలోనే తెలంగాణ మొట్టమొదలుగా అమలు చేస్తామని సిఎం రేవంత్ రెడ్డి ప్రకటించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. వర్గీకరణను అమలు చేయకుండా కాంగ్రెస్ మాల సామాజికవర్గం ప్రజా ప్రతినిధులు అడ్డుకుంటున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ను శాసిస్తున్న మాల సామాజిక వర్గం వత్తిళ్లకు తలొగ్గిన సిఎం రేవంత్ రెడ్డి వర్గీకరణను అమలు చేయడం లేదన్నారు. అందుకే హైదరాబాద్ ఫిబ్రవరి 7వ తేదీన లక్ష డప్పులు – వేల గొంతుల సాంస్కృ ఎతిక కార్యక్రమాన్ని చేపట్టామని చెప్పారు. గత సంవత్సరం ఆగస్టు 1వ తేదీన సుప్రీం కోర్టు వర్గీకరణకు అనుకూలంగా తీర్పునిచ్చిందని, నాలుగు నెలల 26 రోజులు గడుస్తున్న రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం వర్గీకరణను అమలు చేయడం లేదని మంద కృాష్ణ మాదిగ ఆరోపించారు.

## చివరి ఆయకట్టు వరకు
# నీటిని అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

● నీటి సంఘాల పదవులు అలంకరణ కాదు బాధ్యత ● ప్రాజెక్టుల్లో నీటిని తోడేసి.. ఇసుక అమ్ముకున్నచరిత్ర జగన్ రెడ్డిది ● రైతులకు సాగునీటి ఇబ్బందులు లేకుండా సంఘాలు అప్రమత్తంగా ఉండాలి ● విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్

అమరావతి/ అద్దంకి: రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా... సమస్యలు తలెత్తకుండా... చివరి ఎకరం వరకూ సాగునీరు అందేలా నీటి సంఘాల సభ్యులు విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ స్పష్టం చేశారు. అద్దంకిలో సాగునీటి సంఘాల అధ్యక్షులు, జలవనరుల శాఖ అధికారులతో మంత్రి గొట్టిపాటి రవి కుమార్ సోమవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సాగునీటి సంఘాల పదువులు అనేవి అలంకరణ కాదని., అది ఒక బాధ్యత అని మంత్రి గుర్తు చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బాధ్యతతో ఇచ్చిన ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన హితవు పలికారు. సుమారు వెయ్యి మంది వరకు ఉన్నసాగునీటి సంఘాల సభ్యులు చిత్తశుద్ధితో విధులు నిర్వహిస్తే.... దాదాపు 1.75 లక్షల ఎకరాలకు ఎటువంటి ఇబ్బందీ లేకుండా సాగునీరు అందుతుందని తెలిపారు. అందరూ కలిసి పని చేసి... ముఖ్యమంత్రి ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని.. కూటమి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకు రావాలని మంత్రి పిలుపునిచ్చారు. సాగునీటి సమస్యలతో రైతులు ఎక్కడా ఇబ్బంది పడకుండా చూడాలని మంత్రి గొట్టిపాటి మరోసారి స్పష్టం చేశారు. గడిచిన ఐదేళ్ల కాలంలో సాగునీటి వ్యవస్థను జగన్ మోహన్ రెడ్డి నిర్వీర్యం చేశారని మంత్రి గొట్టిపాటి రవికుమార్ విమర్శించారు. రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టుల నిర్వహణను పూర్తిగా గాలికి వదిలేశారని ఆరోపించారు. గుండ్లకమ్మ ప్రాజెక్టును నిర్వీర్యం చేయడమే కాకుండా... గేట్లు విరగొట్టి... ఇసుక దోపిడీకి పాల్పడిన చరిత్ర జగన్ ప్రభుత్వానిదే అన్నారు. ఆంధ్రప్రదేశ్ తో పాటు కర్ణాటక రాష్ట్రంలోనూ విరిగిన ప్రాజెక్టుల గేట్లను యుద్ధ ప్రాతిపదికన బిగించి రైతుల సాగునీటి సరఫరాకు ఇబ్బంది లేకుండా చేసిన చరిత్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిదని అన్నారు.

# యువతకు ఉపాధి, ఉద్యోగ కల్పనే కూటమి ప్రభుత్వ ధ్యేయం


● కనిగిరి ప్రాంతంలో 4 వేల ఎకరాల్లో రెన్యూబుల్ ఎనర్జీ ప్లాంట్ ● యువగళం పాదయాత్రతో వైసీపీ అరాచక పాలన ముగింపుకు మొదటి అడుగు ● డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి



యువతకు ఉపాధి, ఉద్యోగ కల్పనకు కూటమి ప్రభుత్వం కృాఎషి చేస్తోందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి శ్రీ. డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి అన్నారు. సోమవారం ప్రకాశం జిల్లా పి.సి. పల్లి మండలంలోని అదే గ్రామంలో సుమారు రూ.2 కోట్ల వ్యయంతో పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా నిర్మించిన సి.సి. రోడ్లను స్థానిక శాసనసభ్యులు ముక్కు ఉగ్రనరసింహారెడ్డితో కలిసి ఆయన ప్రారంభోత్సవం చేసారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కొన్ని దశాబ్దాల పాటు సిమెంట్ రోడ్ల కోసం ఎదురు చూసిన ప్రజలకు తమ ప్రభుత్వం ఏర్పడిన ఎనిమిది నెలలలోనే వారి ఆకాంక్షలను నెరవేర్చామన్నారు. ఇందు కోసం శాసన సభ్యులు ప్రత్యేక దృాష్టి పెట్టినట్లు మంత్రి తెలిపారు. అనంతరం కంచర్లవారిపల్లె జిల్లా పరిషత్ హై స్కూల్ ను మంత్రి, ఎం.ఎల్.ఏ. సందర్శించారు. 'విద్యార్థులకు మధ్యాన్న భోజనాన్ని వడ్డించి వారితో కలిసి భోజనము చేసారు. నాణ్యతపైన మంత్రి సంతృాప్తి వ్యక్తం చేశారు. ఖచ్చితంగా మెనూ పాటించాలని అధికారులకు స్పష్టం చేశారు. ఈ ప్రాంగణంలో పి.ఎం. శ్రీ పథకం క్రింద రూ.64.70 లక్షల విలువైన అదనవు తరగతుల నిర్మాణానికి శంకుస్థాపన చేసారు. ఆట మైదానం లో పనుల కోసం రూ.5 లక్షలను కేటాయిస్తున్నట్లు మంత్రి తెలిపారు. అనంతరం ప్రభుత్వ డిగ్రీ కాలేజీని సందర్శించారు. పి.ఎం. ఉష పథకం క్రింద నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసారు. ఈ నిర్మాణము, ప్రస్తుత భవనాలకు మరమ్మతులు, పరికరాలు, మౌలిక సదుపాయాలకు సుమారు రూ. 5 కోట్ల రూపాయలు మంజూరు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. యువతకు ఉపాధి, ఉద్యోగ కల్పనకు కూటమి ప్రభుత్వం కృాఎషి చేస్తోందని, 7 నెలల కూటమి పాలనలో 6 లక్షల కోట్ల పెట్టుబడులు, 4 లక్షల ఉద్యోగాలు ఒప్పందాలు జరిగాయని తెలిపారు. కనిగిరి నియోజకవర్గంలో 4 వేల ఎకరాల్లో రెన్యూబుల్ ఎనర్జీ ప్లాంట్, ప్రకాశం జిల్లాలో వెయ్యి ఎకరాల్లో భారత్ పెట్రోల్ రిఫైనరీ ఏర్పాటు చేస్తున్నామన్నారు. కనిగిరి ప్రాంతములో ఐఐఐటి ఏర్పాటు పైనా ప్రభుత్వము శుభవార్త చెప్పే అవకాశము ఉందన్నారు. యువగళం పాదయాత్రతో లోకేశ్ నాటి వైసీపీ అరాచక పాలనపై పోరాటం చేశారని, ప్రజల కోసం ఎండకు, వానకు తడిస్తూ రాష్ట్ర మంతా పాదయాత్ర చేసారని అన్నారు. లోకేష్ విలువైన సేవలు ఈ క్రాష్టానికి చాలా అవసరం అని మంత్రి డోలా శ్రీ బాల వీరాంజ నేయస్వామి అన్నారు.

# బీసీల అభ్యున్నతికి తెదేపా కృషి

● రాష్ట్ర, కేంద్రం మంత్రుల వెల్లడి ● గుంటూరులో ఘనంగా బీసీ ఎమ్మెల్యే, మంత్రులు, కార్పొరేషన్ చైర్మన్‌లకు సత్కారం ● కార్యక్రమాన్ని నిర్వహించిన గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గళ్ళ మాధవి



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బిసి ప్రజాప్రతినిధులకు గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గళ్ళా మాధవి,ఎమ్మెల్సీ దువ్వారవు రామారావు ఆధ్వర్యంలో సోమవారం గుంటూరు వేంకటేశ్వర విజ్ఞాన మందిరంలో అభినందన, సత్కార సభ అట్టహాసంగా జరిగింది. .ఈ కార్యక్రమానికి రాష్ట్ర నలుములాల నుండి వివిధ హోదాల్లో ఉన్నబిసి ప్రజా ప్రతినిధులు,నేతలు,ఎన్డీయే కూటమి నేతలు, స్థానిక నేతలు, ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చారు.తొలుత గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయం నుండి వేంకటేశ్వర విజ్ఞాన మందిరం వరకు ఎమ్మెల్యే గళ్ళ మాధవి భారీ బైక్ ర్యాలీగాతరలివెళ్లారు.అనంతరం కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కింజరావు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర మంత్రులు కింజరావు అచ్చేన్నాయుడు, సవిత,కొండపల్లి శ్రీనివాస్, కోలుసు పార్థ సారథి , ఆర్టిసి కార్పొరేషన్ చైర్మన్ కొనకళ్ళ నారాయణలను ఎమ్మెల్యే గళ్ళ మాధవి స్వాగతం పలికి వేదిక మీదికి ఆహ్వానించారు.. తొలుత తెదేపా పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు ఎన్టీఆర్, జ్యోతి రావు పూలే విగ్రహాలకు కింజరావు రామ్మోహన్ నాయుడు,కింజరావు అచ్చేన్నాయుడులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు., మంత్రి సవిత,ఎమ్మెల్యే గళ్ళా మాధవి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమంను ప్రారంభించారు. బిసి నేతలు సంజీవ్ ఇతర నేతలు కింజరావు రామ్మోహన్ నాయుడు,అచ్చేన్నాయుడు,సవిత,గళ్ళా మాధవి,దువ్వారవు రామారావులను భారి గజమాలతో సత్కరించారు. ఎమ్మెల్యేలు తెనాలి శ్రావణ్ కుమార్, బూర్ల రామాంజనేయులు,మొహమ్మద్ నసీర్ కార్పోరేషన్ చైర్మన్లు దేగల ప్రభాకర్,సావిత్రి హాజరై ప్రసంగించారు. యువగళం పాదయాత్ర మొదలుపెట్టి 2ఏళ్ళు పూర్తి చేసుకున్న సందర్భంగా కేక్ కట్ చేశారు. అనంతరం మంత్రులకు,ఎమ్మెల్యేలకు సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తాడిశెట్టి మురళీ,సింహాద్రి కనకాచారి, గుర్రవుసాల రామకృాఎష్ణ,బండపల్లి శ్రీనివాస్ రావు,లక్ష్మి, నాగేశ్వరావు,రావికుమార్,భాస్కర్, గద్దం శ్రీనివాస్,రమణ ,వేములకొండ శ్రీనివాస్,పేరయ్య, చంద్రశేఖర్, రాచకొండ నాగేశ్వరరావు, పరమేశ్వర రావు,చందగ్రిరి బాబు,మురళీ తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరావు అచ్చేనాయుడు మాట్లాడుతూ... గుంటూరులో ఇంత మంచి కార్యక్రమం ఏర్పాటు చేసిన గళ్ళా మాధవి,దువ్వారవు రామారావులను అభినందించారు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత కూడా బిసిలు ఒక యంత్రాలుగా పనిచేసారు. బిసిలను ఓటు బ్యాంకుగా చూసారే తప్ప రాజ్యాధికారం కల్పించలేదు. ఎన్టీఆర్ ముఖ్యమంత్రి అయిన వెంటనే బిసిలను చట్ట సభల్లోకి తీసుకొని వచ్చారని మంత్రి తెలిపారు. తెలుగుదేశంపార్టీకి బిసిలు వునాదులు లాంటి వారు.సమాజంలో సగభాగం బిసిలు ఉన్నాము. బీసీలకు చట్టసభలో మాజీ ముఖ్యమంత్రి దివంగత ఎన్టీ రామారావు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అధిక ప్రాధాన్యత ఇచ్చారని మంత్రి వెల్లడించారు. తెలుగుదేశం పార్టీకి బిసిలకు అండగా ఉంటారనే కారణంతో దుర్మార్గుడు అయిన జగన్ రెడ్డి బిసిల సంక్షేమాన్ని గాలికి వదిలివేసాడు. బడ్జెట్ లో బిసిలకు ఒక్క రూపాయి కేటాయించకుండా, బిసి పథకాలను రద్దు చేసి, బిసిలను భయపెట్టి లొంగ తీసుకోవాలని జగన్ రెడ్డి ప్రయత్నించారని మంత్రి ఆరోపించారు. బిసి నేతల మీద అక్రమ కేసులు పెట్టి, జైలుకు పంపిన కూడా భయపడకుండా, తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకొని వచ్చామని చెప్పారు.
54 కార్పోరేషన్లు ఏర్పాటు చేసి, వాటికి ఒక్క రూపాయి కూడా కేటాయించకుండా జగన్ రెడ్డి. మోసం చేశారని విమర్శించారు. జగన్ రెడ్డి 5 ఏళ్ళ పాలలో ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేసి, జీతాలు కూడా చెల్లించలేని పరిస్థితికి తీసుకు వచ్చారని ధ్వజమెత్తారు. దామాషా ప్రకారం ప్రతి కులానికి ఆర్థిక సహాయం అందించే బాధ్యత తాను తీసుకుంటామన్నారు.

## ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి
# బ్రాహ్మణ, వైశ్య సంఘాల మద్దతు

**ఎమ్మార్పీఎస్‌కు మద్దతు ఇస్తున్న అందరికీ కృతజ్ఞతలు: మందకృష్ణ మాదిగ**



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: సమాజంలో ఎస్సీ ఉపకులాలకు జరిగిన అన్యాయంపై తాను 30 ఏళ్ల క్రితం ఎమ్మార్పీఎస్ స్థాపించి దేశంలోని అన్ని రాజకీయ పార్టీలతో పాటు ప్రతిపక్షాల మద్దతు కూడ కూడగట్టామని అన్నారు. తమ వర్గీకరణ ఉద్యమానికి బ్రాహ్మణ, వైశ్య కురుమ గొల్ల కులాలతో పాటు సమాజంలోని ఇతర ఎంతో మంది మేధావులు పూర్తి మద్దతు ఇస్తున్నారనీ వారికి కృాఎతజ్ఞతలు తెలిపారు. ఎమ్మార్పీఎస్ వర్గీకరణ కు ఒక్క మాల కులం తప్పితే అన్ని వర్గాలు మద్దతిస్తున్నాయని అన్నారు. సమాజంలో నెలకొన్న సమానత్వం రూపుమాపడానికి 30 ఏళ్ల క్రితం ఎమ్మార్పీఎస్ స్థాపించి మందకృా ఎష్ణ మాదిగ తెలుగు రాష్ట్రాల్లో సమాజానికి ఎనలేని సేవలందించారని బ్రాహ్మణ, వైశ్య సంఘం నాయకులు అన్నారు. సోమవారం హైదరాబాదులోని సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో బ్రాహ్మణ, వైశ్య కులాలతోపాటు కురుమ గొల్ల సంఘాల ఆధ్వర్యంలో మందకృాఎష్ణ మాదిగ తలపెట్టిన లక్ష డబ్బులు వేయి గొంతులు కార్యక్రమానికి పూర్తి మద్దతు ప్రకటించారు ఈ సందర్భంగా పలువురు బ్రాహ్మణ, వైశ్య, కురుమ గొల్ల కులాలకు సంబంధించిన మేధావులు మాట్లాడుతూ... వారి బతుకుల్లో వెలుగులు నింపాలన్న ఆశయంతో 1994 లో ప్రకాశం జిల్లా ఈదుమూడి గ్రామంలో మందకృాఎష్ణ మాదిగ ఆధ్వర్యంలో మొదలైన దండోరా ఉద్యమం నేటికీ 30 సంవత్సరాలు పూర్తి కావస్తున్నదని, ఇప్పటివరకు వేసిన అన్ని కమిషన్లు ఎస్సీ ఎ బి సి డి వర్గీకరణ జరగవలసిందే అని చెప్పినప్పటికీ, సుప్రీంకోర్టు సైతం ఆగస్టు ఒకటో తారీఖున ఎస్సీ వర్గీకరణ జరగవలసిందని చెప్పినప్పటికీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా ఇప్పటికీ అమలు చేయాలేదని అందుకే లక్ష డప్పులు వేయి గొంతులు అనే కార్యక్రమాన్ని తలపెట్టారని అన్నారు .ఫిబ్రవరి ఏడవ తారీఖున హైదరాబాద్ మహానగరంలో మందకృాఎష్ణ మాదిగ జరపతల పెట్టిన లక్ష డప్పులు వేల గొంతుల మహాప్రదర్శనకు బ్రాహ్మణ, ఆర్యవైశ్య, కురుమగుల్ల కులాలకు సంబంధించిన వారు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలువునిచ్చారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ అధ్యక్షులు ప్రసాద్ రావు మాట్లాడుతూ ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ ప్రజాస్వామికమైన డిమాండ్ అని దానిని వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు, ఈ మహా ప్రదర్శనకు ఎస్టీ,బీసీలు, ఓసీలు సైతం మద్దతు ఇవ్వడం హర్షించదగ్గ విషయం అన్నారు, కార్యక్రమంలో టీజేయు ప్రధాన కార్యదర్శి బింగి స్వామి, తెలంగాణ ప్రైవేట్ ఉద్యోగ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గంధం రాములు, కరాటే కళ్యాణి, వాసవి మహిళా సమాఖ్య ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ నాయకురాలు రాజ్యలక్ష్మి, ఏం రమేష్, రామ్, సుధాకర్, రెడ్డి జాగృాఎతి వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, బ్రాహ్మణ సంఘం నాయకులు నారాయణ చక్రవర్తి డాక్టర్ శైలజ, వాణి, సందీప్, అఖిలభారత దీక్ష ప్రచారక్, రాజు దశ్ పాండే, భాస్కర్, జ్యోతి, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## బీసీల రాజకీయ చైతన్యానికి
# జోరుగా సాగుతున్న సైకిల్ యాత్ర

● జనవరి19న ప్రారంభమైన సైకిల్ యాత్ర ● బీసీ ఆజాదీ సైకిల్ యాత్రను ప్రారంభించిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ● 200 కిలోమీటర్లు పూర్తి ● సారథ్యం వహిస్తున్న బత్తుల సిద్ధేశ్వర పటేల్, పర్వత సతీష్ కుమార్ ● జాగో బీసీ జాగో బీసీ అంటూ ముందుకు ● తొమ్మిది రోజులుగా కొనసాగుతున్న యాత్ర ● అడుగడుగునా స్వాగతం, ప్రజల నుండి అనూహ్య స్పందన ● ఉత్సాహంతో ముందుకు సాగుతున్న సైకిల్ యాత్ర



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రంలో బీసీల రాజ్యాధికారం కోసం సైకిల్ యాత్రకు శ్రీకారం చుట్టారు బీసీ ఆజాది. పంచాయతీ ఎన్నికల్లో బీసీల గెలువు కోసం బిసి ఆజాది సైకిల్ యాత్ర ఈనెల 19వ తేదీన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న జనగాం జిల్లా కిలా షాపూర్ లో ప్రారంభించారు. ఫిబ్రవరి 1 వరకు కిలాషాపూర్ నుండి వరంగల్ 12 రోజుల వరకు కొనసాగునుంది. జనగామ జిల్లా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కిలాసాపూర్ నుండి బీసీ ఆజాది సైకిల్ యాత్ర ను ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు. సుమారు 250 కిలోమీటర్ల సైకిల్ యాత్ర పూర్తయింది. కిలా షాపూర్ నుండి ప్రారంభమై జనగం తరిగొప్పుల హుస్నాబాద్ హుజురాబాద్ కమలాపూర్ పరకాల శాయంపేట గీసుకొండ నర్సంపేట పర్వతగిరి నుండి తొర్రూర్ కు చేరుకుంది. దారి పొడుగునా బీసీ కుల సంఘాలు మేధావులు ఆలోచన పరులు సైకిల్ యాత్ర చేపడుతున్న బీసీ ఆజాది సభ్యులకు స్వాగతం పలుకుతున్నారు.
బీసీ ఆజాది సైకిల్ యాత్ర కమిటీ అధ్యక్షులు బత్తుల సిద్దేశ్వర పటేల్ మాట్లాడుతూ ఎన్నికల్లో కామారెడ్డిలో డిక్లరేషన్ చేసినటువంటి 42 శాతం రిజర్వేషన్ అమలుపరచాలని అర్థశాస్త్రమని కేవలం ఒక శాతం మాత్రమే దాంట్లో పేదలు ఉన్నారని దేశవ్యాప్తంగా జరిగే జాతీయ జన గణ లో చేర్చాలని బీసీలు ఎన్నికల్లో ఐక్యంగా పోరాటం చేయాలని పిలువునిచ్చారు. ఇప్పటికే 200 కిలోమీటర్లు పూర్తయినట్లు ఫిబ్రవరి రెండో తేదీన వరంగల్ లో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఆధ్వర్యంలో నిర్వహించే భారీ బహిరంగ సభ వద్ద సైకిల్ యాత్ర ముగిస్తుందని తెలిపారు. తమకు మద్దతిస్తున్న బీసీ కుల సంఘాలకు మేధావులకు ఈ సందర్భంగా బత్తుల సిద్దేశ్వర్ పటేల్ కృాఎతజ్ఞతలు తెలిపారు. ఈ సైకిల్ యాత్రలో బీసీ ఆజాద్ ప్రధాన కార్యదర్శి పర్వత సతీష్ కుమార్, చామర్తి కూమార్ గాడ్గే, అంబేద్కర్ ఆజాద్ సంఘం అధ్యక్షుడు కొంగర నరహరి, ప్రచార కార్యదర్శి కుంటి విజయకుమార్ మాదిగ, హిందూ బీసీ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు భత్తుల రామ్, నర్సయ్య పటేల్, కోశాధికారి చింతల వెంకటస్వామి, బి ఆర్ పి ఎస్ అధ్యక్షుడు కొట్లా వాసుదేవ్ తీన్మార్ మల్లన్న టీం తదితరులు పాల్గొన్నారు.




2025-26 ఆర్థిక సంవత్సరానికి నరేంద్రం మోదీ నేతృత్వంలో ముచ్చటగా మూడోసారి కేంద్రంలో కొలువు తీరిన ఎన్డీయే ప్రభుత్వం తొలి బడ్జెట్ ప్రవేశ పెట్టేందుకు సిద్ధమవుతోంది. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు జనవరి 31 న ప్రారంభమవుతాయి. ఆరోజు మొదట ఎకనామిక్ సర్వే ను ప్రభుత్వం విడుదల చేస్తుంది. గత ఆర్థిక సంవత్సరం తాలూకు వివిధ రంగాల్లో ప్రభుత్వం సాధించిన పురోగతి, లక్ష్యాలు, ఆర్థిక వనరులు, భవిష్యత్ అవకాశాలతో సమ్మిళితమైన ఈ సర్వే బడ్జెట్ కు ఒక దిక్సూచిగా నిలుస్తుంది. మోదీ నేతృత్వంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన ఎన్డీయే కూటమి ప్రవేశపెడుతున్న తొలి పూర్తి బడ్జెట్ ఇదే. ఇప్పుడిప్పుడే ఎన్నికలు ఏమీ లేవు, కాబట్టి ఎన్నికల అనుకూల బడ్జెట్ గా ఉదారంగా వ్యవహరించే అవకాశం లేదు కాబట్టి తాజా బడ్జెట్ లో కొంత కరమైన నిర్ణయాలే వెలువడే అవకాశం ఉంది. రాబోయే బడ్జెట్ నుంచి ఏయే వర్గాలు ఏమేమి ఆశిస్తున్నాయో.. రాబోయే కథనాల్లో వివరంగా చర్చిద్దాం.

ఫిబ్రవరి 1న ఉదయం 11 గంటలకు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తన 8 వ బడ్జెట్ ను పార్లమెంట్ లో ప్రవేశపెడతారు. వాస్తవానికి మనం బడ్జెట్ అని వ్యవహరిస్తున్నప్పటికీ... దీన్ని ఫైనాన్స్ బిల్ గా భావించాలి. సాధారణ పన్ను చెల్లింపుదారులు మొదలుకొని... ఐటీ, ఫార్మా, హెల్త్ కేర్, ఇన్సూరెన్సు, ఫైనాన్స్, ఆటోమొబైల్, బ్యాంకింగ్... ఇలా వివిధ రంగాలు ఈ బడ్జెట్ కోసం ఎదురుతెన్నులు చూస్తూ ఉంటాయి. ఆర్థిక మంత్రి ఎలాంటి ప్రకటనలు చేస్తారు? అవి కలగజేసే ప్రయోజనం, చోటుచేసుకోబేయే మార్పులు... ఇత్యాది అంశాలను విశ్లేషిస్తూ భవిష్యత్ మార్పులకు ఆయా రంగాలు సిద్ధమవుతాయి. వాస్తవానికి బడ్జెట్ కసరత్తు ప్రారంభం కావడానికి ముందే ఆర్థిక మంత్రి ఆయా రంగాల వారితో సమావేశమై వారి విజ్ఞప్తులు, ఆకాంక్షలు, డిమాండ్లను లుసుకున్నారు. కోరికలు, డిమాండ్లు ఎక్కువగానే ఉండటం సహజం, అయితే ఈ బడ్జెట్ లో వాటిలో ఎన్ని నెరవారుతాయో నాన్న ఆసక్తితో పరిశ్రమ వర్గాలు ఎదురుచూస్తూ ఉంటాయి.

**ఫిబ్రవరి 1న కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలాసీతారామన్ వార్షిక బడ్డెట్ను ప్రవేశపెట్టనున్నారు. ఇప్పటికే వివిధ వర్గాల వారితో సమావేశమై.. బడ్జెట్ కూర్పుపై చేసిన కసరత్తు ముగిసింది. ఇక బడ్జెట్ కాపీలు ముద్రణకు సిద్ధమవుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆర్థిక శాఖ కార్యాలయంలో హల్వా వేడుకను నిర్మలా సీతారామన్ ఘనంగా నిర్వహించారు. కేంద్ర బడ్జెట్ కు సన్నాహకంగా చేసే సంప్రదాయ హల్వా వేడుకను ఢిల్లీలోని ఆర్థిక శాఖ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్మలా సీతారామన్ హల్వా కలిపి ముద్రణా పనుల్లో పాల్గొనే ఉద్యోగులందరికీ పంచారు. అసలు ఈ హల్వా వెనుక కథాకమామిషు గుర్తు చేసుకుంటే....**



### హల్వా వేడుకలు:

కేంద్ర బడ్జెట్ ఎల్లప్పుడూ చర్చనీయాంశంగా ఉన్నప్పటికీ, ఎక్కువ దృష్టిని ఆకర్షించే ప్రీ-బడ్జెట్ సంప్రదాయం ఉంది - హల్వా వేడుక . కానీ ఈ వేడుక ఏమిటి, మరియు ఇది ఎందుకు చాలా ముఖ్యమైనది? హల్వా వేడుక అనేక సంవత్సరాలుగా యూనియన్ బడ్జెట్ సంప్రదాయంలో భాగంగా ఉంది, అయినప్పటికీ దాని ఖచ్చితమైన మూలాలు అస్పష్టంగానే ఉన్నాయి. ఏది ఏమైనప్పటికీ, 1950లో బడ్జెట్ లీక్ అయిన తర్వాత దాని ప్రాముఖ్యత గణనీయంగా పెరిగింది, ఇది అధికారిక విడుదలకు ముందే బడ్జెట్ యొక్క సున్నితమైన వివరాలను బహిర్గతం చేసింది. ఈ సంఘటన తర్వాత, బడ్జెట్ ప్రింటింగ్ ప్రెస్ను రాష్ట్రపతి భవన్ నుండి మింటో రోడ్కు మార్చారు, చివరికి నార్త్ బ్లాక్ బేస్మెంట్కి మార్చబడింది, ఇక్కడ అది 1980 నుండి బడ్జెట్కు శాశ్వత ప్రింటింగ్ ప్రెస్గా ఉంది. ఏటా బడ్జెట్కు ముందు సంప్రదాయం ప్రకారం కేంద్ర ఆర్థిక శాఖ కార్యాలయంలో హల్వా వేడుక నిర్వహిస్తారు. దీని వెనుక ఉన్న కారణం చూస్తే ఏటా బడ్జెట్ ప్రతులకు సంబంధించిన ముద్రణ వ్యవహారాన్ని కేంద్ర ఆర్థిక శాఖ అత్యంత గోప్యంగా ఉంచుతుంది. బడ్జెట్ ప్రతుల ముద్రణలో పాల్గొనే సిబ్బంది మొత్తం, ముద్రణ పూర్తి అయి, పార్లమెంటులో బడ్జెట్ ప్రవేశ పెట్టే వరకూ వారంతా ఆర్థిక శాఖ కార్యాలయంలోని నార్త్ బ్లాక్ లోనే ఉంటారు. ఆ సమయంలో వారు ఇంటికి కూడా వెళ్లారు. వారు బయటి ప్రపంచంతో సంప్రదించేందుకు ఫోన్ కూడా అందుబాటులో ఉండదు. అయితే ముద్రణ పనిలో ఆర్థిక శాఖ సిబ్బంది నిమగ్నం కావడానికి ముందు వారికి తీపి తినిపించాలనే ఉద్దేశంతో హల్వా చేయడం ఆచారంగా వస్తోంది. హల్వాను భారతీయ ప్రత్యేక వంటకంగా పరిగణిస్తారు. అందుకే హల్వా తయారీతో బడ్జెట్ ప్రతుల ముద్రణ ప్రారంభిస్తారు. ఈ బడ్జెట్ పత్రాల ముద్రణ చాలా పకడ్బందీగా కొనసాగుతుంది. ఇంటెలిజెన్స్ బ్యూరో నిఘా నీడలో ఆర్థిక మంత్రిత్వ శాఖ బేస్మెంట్లో ఉన్న ప్రింటింగ్ ప్రెస్ లో వీటిని ముద్రిస్తారు. ఈ లాక్-ఇన్ పీరియడ్లో పార్లమెంట్లో సమర్పించే ముందు బడ్జెట్ లీక్ గురించి ఎటువంటి వివరాలు లేకుండా ఉండేలా అనేక చర్యలు ఉంటాయి. అధికారుల నుండి మొబైల్ ఫోన్లు మరియు ఇతర కమ్యూనికేషన్ పరికరాలను జప్తు చేయడం అత్యంత ముఖ్యమైన చర్య. బయటి ప్రపంచంతో కమ్యూనికేషన్ అనుమతించబడదు మరియు అధికారులు బాహ్య యాక్సెస్ నుండి కత్తిరించబడ్డారు. ఈ కఠినమైన ప్రక్రియ గోప్యతను కాపాడుకోవడంలో సహాయపడుతుంది మరియు బడ్జెట్కు సంబంధించిన సున్నితమైన సమాచారం యొక్క అనధికారిక లీక్ను నిరోధిస్తుంది.

### పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల ప్రారంభం

పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు రెండు విడతలుగా జరుగుతాయి. జనవరి 31న ప్రారంభమై ఫిబ్రవరి 13న తొలి విడత సమావేశాలు ముగుస్తాయి. జనవరి 31న, పార్లమెంటు ఉభయ సభల సంయుక్త సమావేశంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగిస్తారు. రెండో విడత సమావేశాలు మార్చి 10న తిరిగి ప్రారంభమై ఏప్రిల్ 04 వరకు కొనసాగుతుంది.

## హల్వా వేడుకను ఎలా సెలబ్రేట్ చేస్తారు?



హల్వా వేడుకలో ఆర్థిక మంత్రి, సహాయ మంత్రి, అధికారులు పాల్గొని హల్వా తింటారు. హల్వానే ఎందుకు పెడతారంటే, నోరు తీపి చేసుకునే మంచి పనికి సూచనగా అందరికీ హల్వా వడ్డిస్తారు. సంప్రదాయం ప్రకారం, నార్త్ బ్లాక్లోని పెద్ద 'కడాయి' (పాత్ర)లో ఈ భారతీయ సంప్రదాయ తీపి వంటకాన్ని తయారు చేసి, ఆపై బడ్జెట్ తయారీ ప్రక్రియలో పాల్గొన్న వారందరికీ వడ్డిస్తారు.

ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్, వేడుకలో భాగంగా 'కడాయి'లోని గరిటతో హల్వాను అటు, ఇటు తిప్పుతారు. అంటే, ఆ వంటకాన్ని ఆమే వండారని భావించడం దీని అర్థం. తర్వాత, ఆమె ఆర్థిక శాఖ ముఖ్య అధికారులకు స్వయంగా హల్వా అందజేస్తారు

## 1950 బడ్జెట్ లీక్

మొదట్లో రాష్ట్రపతి భవన్లోనే బడ్జెట్ ప్రతులను ముద్రించేవారు. కానీ 1950లో బడ్జెట్లోని అధిక భాగం ముద్రణ ప్రక్రియ కొనసాగుతున్న సమయంలో లీక్ అయ్యింది. దీనిపై పెద్ద ఎత్తున విమర్శలు వెల్లువెత్తాయి. దీనితో అప్పటి ఆర్థిక మంత్రి జాన్ మథాయ్ బడ్జెట్ సమర్పించిన కొద్ది సేపటి తర్వాత రాజీనామా చేశారు. ఈ ఘటన తరువాత బడ్జెట్ ముద్రణను - మింటో రోడ్లోని ప్రభుత్వ ప్రెస్కు మార్చారు. దాని తరువాత లాక్-ఇన్ వ్యవధిని కూడా ప్రవేశపెట్టారు. వాస్తవానికి హల్వా వేడుకను కచ్చితంగా ఏ సంవత్సరంలో ప్రవేశపెట్టారో తెలియదు. కానీ దాదాపు 1950ల్లోనే ఇది ప్రారంభమైనట్లు భావిస్తున్నారు.

## నిర్మలా సీతారామన్ రికార్డు



ఇప్పటి వరకు మొరార్జీ దేశాయ్ 10, పి.చిదంబరం 9, ప్రణబ్ ముఖర్జీ 8, నిర్మలా సీతారామన్ 7, సీడీ దేశ్ముఖ్ 7, డాక్టర్ మన్మోహన్ సింగ్ 6, టీటీ కృష్ణమాచారి 6 సార్లు బడ్జెట్ ప్రవేశపెట్టారు. ఇక కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఫిబ్రవరి 1న వరుసగా ఎనిమిదో బడ్జెట్ ప్రవేశపెట్టనున్నారు. దీని ద్వారా ఎక్కువ సార్లు కేంద్ర బడ్జెట్ ప్రవేశపెట్టిన మహిళా ఆర్థిక మంత్రిగా ఆమె నిలవనున్నారు. 1959 నుండి 1964 మధ్య ఆర్థిక మంత్రిగా ఐదు వార్షిక బడ్జెట్లు అలాగే ఒక మధ్యంతర బడ్జెట్ను సమర్పించిన మాజీ ప్రధాని మొరార్జీ దేశాయ్ రికార్డును నిర్మల సీతారామన్ అధిగమించారు.



## కుంభమేళాలో మేరీకోమ్

ఉత్తర ప్రదేశ్ లోని ప్రయోగ్ రాజ్ లో జరుగుతున్న మహా కుంభమేళాకు ఇప్పటికే అనేకమంది ప్రముఖులు, వీఐపీలు హాజరై పవిత్ర జలాల్లో స్నానాలు ఆచరించారు. తాజాగా బాక్సర్ మరియు ఒలంపిక్ పథక విజేత ఎంసీ మేరీకోమ్ కూడా ప్రయాగ్రాజ్ లో జరుగుతున్న మహా కుంభమేళాను ఆదివారం రోజు సందర్శించి మత సమ్మేళనానికి హాజరైన అనుభవాన్ని పంచుకున్నారు. మహా కుంభమేళాకు మొదటిసారి హాజరైన మేరీకోమ్.. తన అనుభవాన్ని పంచుకుంది. మహా కుంభమేళ నిర్వహణ పట్ల ఆమె సంతృప్తిని వ్యక్తం చేసింది. ఈ తీర్థయాత్రలో మంచి పారిశుధ్యం, విస్తృతమైన ఏర్పాట్లు, సమర్థవంతమైన పాలన కోసం రాష్ట్ర ప్రభుత్వంతో పాటు కేంద్రాన్ని మేరీ కోమ్ ప్రశంసించింది. " ఇది మంచి అనుభవం. కుంభమేళా నిర్వహణకు ఏర్పాట్లు చాలా బాగున్నాయి. ప్రధాని నరేంద్ర మోడీతో పాటు ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ కి నేను కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

# భళా బుమ్రా..

## ■ ప్రతిష్టాత్మక ఐసీసీ అవార్డు కైవసం



గతేడాది 71 వికెట్లు సాధించి, ఒక ఏడాది కాలంలో అత్యధిక వికెట్లు తీసిన అశ్విన్, కపిల్ దేవ్, అనిల్ కుంబ్లే సరసన బుమ్రా నిలిచాడు. అలాగే సారథిగాను వ్యవహరించి, ఆస్ట్రేలియా పర్యటనలో ఏకైక విజయాన్ని అందించాడు. భారత స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా మరో అరుదైన గౌరవాన్ని దక్కంచుకున్నాడు. 2024 సంవత్సరానికి గాను ఐసీసీ టెస్టు క్రికెటర్ ఆఫ్ ద ఇయర్ గా నిలిచాడు.

గతేడాది అద్భుత ప్రదర్శనలతో జట్టు విజయాల్లో కీలకపాత్ర పోషించాడు. ఓవరాల్ గా 71 వికెట్లు సాధించి, ఒక ఏడాది కాలంలో ఇన్నివికెట్లు తీసిన రవిచంద్రన్ అశ్విన్, కపిల్ దేవ్, అనిల్ కుంబ్లే సరసన నిలిచాడు. అలాగే సారథిగాను వ్యవహరించి, ఆస్ట్రేలియా పర్యటనలో ఏకైక విజయాన్ని అందించాడు. ఇలా టెస్టు క్రికెట్లో తనదైన ముద్ర వేశాడు. గతేడాది జనవరిలో సౌతాఫ్రికా పర్యటనతో మొదలైన తన ప్రభంజనం.. సొంతగడ్డపై ఇంగ్లాండ్ తో జరిగిన టెస్టు సిరీస్ లోనూ కొనసాగింది. ఇక ఆస్ట్రేలియా పర్యటనలో పీక్ లెవల్లో బుమ్రాను అందరూ చూశారు. ఈ సిరీస్ లో అత్యధిక వికెట్లు తీసి ప్లేయర్ ఆఫ్ ద టోర్నమెంట్ అవార్డును కూడా దక్కించుకున్నాడు. శ్రీలంకకు చెందిన కమిందు మెండిస్, ఇంగ్లాండ్ ప్లేయర్లు హారీ బ్రూక్, జో రూట్ లతో పోటిపడి మరీ ఈ అవార్డును తన ఖాతాలో వేసుకున్నాడు.


**రికార్డుల రారాజు..**భారత స్టార్ పేసర్ జస్ ప్రీత్ బుమ్రా అంతర్జాతీయ క్రికెట్లో ఎన్నో అరుదైన ఘనతలను సాధించాడు. అత్యంత వేగంగా 200 వికెట్లు తీసిన భారత టెస్టు పేసర్ గా రికార్డులకెక్కకాడు. కెరీర్లో 44వ టెస్టులోనే బుమ్రా.. ట్రావిస్ హెడ్ ను ఔట్ చేసి ఈ ఘనత సాధించాడు. అతి తక్కువ సగటుతోనే తను ఈ మైలురాయిని పూర్తి చేసుకున్నాడు. దీంతో 200 వికెట్లు పూర్తి చేసుకున్న అత్యంత వేగవంతమైన బౌలర్ గా బుమ్రా రికార్డులకెక్కాడు.

**ఐసీసీ ప్లేయర్ ఆఫ్ ది మంత్ గాను..**

ఈనెలలోనూ ఐసీసీ ప్రకటించిన మరో ప్రతిష్టాత్మక అవార్డును బుమ్రా దక్కించుకున్నాడు. 2024 డిసెంబర్ నెలకు గాను క్రికెటర్ ఆఫ్ ద మంత్ గా నిలిచాడు. డిసెంబర్ లో ఆస్ట్రేలియా పర్యటనలో ఉన్న బుమ్రా.. మూడు టెస్టుల్లో అదరగొట్టాడు. మొత్తం 22 వికెట్లతో సత్తా చాటాడు. జట్టులో ఒక్క బుమ్రా మాత్రమే చాలా ఎఫెక్టివ్ గా కనిపించాడు. మిగతా బౌలర్లు తేలిపోవడంతో సిరీస్ లో భారత్ వెనుకబడింది. అయితే బుమ్రా మాత్రం చాలా ఘనతలను తన ఖాతాలో వేసుకున్నాడు. మొత్తానికి ఈ సిరీస్ ఆద్యంతం బుమ్రాను భారత అభిమానులే కాదు, ఆసీస్ దిగ్గజాలు, ఫ్యాన్స్ కూడా పొగిడారంటే అతిశయోక్తి కాదు. ఆసీస్ కెప్టెన్ పాట్ కమిన్స్, సౌతాఫ్రికా పేసర్ డేన్ పాటర్సన్ లతో పోటీపడిన బుమ్రా.. ఏకపక్షంగా ఈ అవార్డుకు ఎంపికయ్యాడు. ఇక ఆసీస్ పర్యటనలో భారత్ ఐదు టెస్టుల మ్యాచ్ లు ఆడింది. బోర్డర్-గావస్కర్ ట్రోఫీ అని పిలిచే ఈ సిరీస్ లో బుమ్రా రెచ్చిపోయాడు. ఓవరాల్ గా 32 వికెట్లతో అదరగొట్టాడు. ఈ సిరీస్ ఆద్యంతం బుమ్రా వర్సెస్ ఆస్ట్రేలియా అని విశ్లేషణ చేశారంటేనే అర్థం చేసుకోవచ్చు బుమ్రా వాడి ఎలా సాగిందో. ఈ సిరీస్ లోనే బుమ్రా తన కెరీర్ లో కొన్ని మైలురాళ్లను అధిగమించాడు. అలాగే 2001లో హర్భజన్ సింగ్ నెలకొల్పిన బీజీటీలో అత్యధిక వికెట్ల రికార్డును బుమ్రా 32 వికెట్లతో సమం చేశాడు. అలాగే ఆసీస్ గడ్డపై ఒక సిరీస్ లో అత్యధిక వికెట్లు తీసిన బీఎస్ చంద్ర శేఖర్ రికార్డు (31 వికెట్ల)ను కొల్లగొట్టాడు.

## ఛాంపియన్స్ ట్రోఫీకి ముందే గంభీర్‌కు బిసిసిఐ షాక్ ?

గౌతమ్ గంభీర్ కోచ్‌గా పదవీ కాలంలో మిశ్రమ ఫలితాలు చూపించడంతో, బీసీసీఐ సమీక్షకు సిద్ధమైంది. ఇంగ్లండ్ పర్యటన, ఛాంపియన్స్ ట్రోఫీ వంటి కీలక సిరీస్‌లు గంభీర్‌కు పరీక్షగా మారనున్నాయి. ఆకాష్ చోప్రా అభిప్రాయం ప్రకారం, గంభీర్ పనితీరుకు పూర్తి సంవత్సరం సమయం అవసరం. జట్టు ప్రదర్శనల ఆధారంగా, గంభీర్ పదవీ భవిష్యత్తు నిర్ధారించబడే అవకాశముంది. భారత క్రికెట్ జట్టు ప్రధాన కోచ్‌గా గౌతమ్ గంభీర్ గత సంవత్సరం బాధ్యతలు చేపట్టినప్పటి నుండి మిశ్రమ ఫలితాలను ఎదుర్కొంటున్నాడు. రాహుల్ ద్రవిడ్ స్థానాన్ని భర్తీ చేసిన గంభీర్, జట్టు విజయాలను సాధించడంలో ఇప్పటివరకు పెద్దగా ఆకట్టుకోలేకపోయాడు. శ్రీలంకతో %u20×% వైట్‌వాష్‌కు తోడు, న్యూజిలాండ్‌తో 0-3 ఓటమి, శ్రీలంకలో వన్డే సిరీస్‌లో అదే ఫలితం, బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో ఆస్ట్రేలియా చేతిలో 1-3 ఓటమి అతనిపై ఒత్తిడిని పెంచాయి. ఇంగ్లండ్ పర్యటన, ఛాంపియన్స్ ట్రోఫీ వంటి ముఖ్యమైన సిరీస్‌లతో భారత క్రికెట్ జట్టుకు కీలకమైన సంవత్సరం ఎదురుగా ఉంది. గంభీర్‌కు ఇది ఒక కీలక సమయం. ప్రస్తుతం ఇంగ్లండ్‌తో జరుగుతున్న సిరీస్ తర్వాత వచ్చే ఛాంపియన్స్ ట్రోఫీ అతనికి నిజమైన పరీక్షగా మారనుంది. 2013లో విజేతగా నిలిచిన భారత్, 2017లో రన్నరప్‌గా నిలిచింది. ఇప్పుడు మరోసారి టైటిల్ కోసం ప్రయత్నిస్తోంది. కానీ జట్టు ఛాంపియన్స్ ట్రోఫీలో తడబడితే, గంభీర్ పదవి ప్రమాదంలో పడే అవకాశాలున్నాయి. అయితే, భారత మాజీ క్రికెటర్ ఆకాష్ చోప్రా అభిప్రాయాన్ని పంచుకుంటూ, గంభీర్‌ను తక్షణమే విమర్శించడం సరైనది కాదని చెప్పారు. "ఒక వ్యక్తి పనితీరును సమీక్షించడానికి కనీసం ఒక సంవత్సరం సమయం అవసరం. ఇంగ్లండ్ పర్యటన తర్వాత, అతను ఒక సంవత్సరం పూర్తి చేసినప్పుడు బీసీసీఐ అతని హిట్‌లు, మిస్‌లను సమీక్షించవచ్చు," అని చోప్రా వ్యాఖ్యానించారు.అతని మాటల ప్రకారం, ఇంగ్లండ్ పర్యటనలో గంభీర్ ప్రదర్శన కీలక పాత్ర పోషించనుంది. జట్టులో మార్పులు, ఆటగాళ్ల ఎదుగుదల, జట్టు ప్రదర్శనలపై గంభీర్ దృష్టి సారించాల్సి ఉంది. బ్యాటర్లు, బౌలర్ల ప్రదర్శనలతో పాటు, కోచ్ పనితీరును కూడా సమీక్షించడం తప్పు కాదని చోప్రా అభిప్రాయపడ్డారు.ఇకపోతే, జూన్‌లో ప్రారంభమయ్యే ఇంగ్లండ్ టెస్టు సిరీస్ గంభీర్‌కు అత్యంత కీలకమైనదిగా మారనుంది. జట్టు మెరుగైన ప్రదర్శన చేస్తే, గంభీర్ తన స్థానాన్ని మరింత బలపరచుకోగలడు. కానీ ఫలితాలు అనుకూలించకపోతే, అతనిపై ఒత్తిడి మరింతగా పెరుగుతుంది.ఈ నేపథ్యంలో, గంభీర్ తదుపరి చర్యలపై భారత క్రికెట్ అభిమానులు ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు. ఇక ఛాంపియన్స్ ట్రోఫీ ఈవెంట్ ఈ సారి పాకిస్తాన్, దుబాయ్ వేదికలలో జరగనుంది.



**ఛాంపియన్స్ ట్రోఫీకి భారత జట్టు:** రోహిత్ శర్మ (సి), శుభమన్ గిల్, విరాట్ కోహ్లి, శ్రేయాస్ అయ్యర్, కెఎల్ రాహుల్, హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్, కుల్దీప్ యాదవ్,జస్ప్రీత్ బుమ్రా, మహ్మద్ షమీ, అర్ష్‌దీప్ సింగ్, యశస్వి జైస్వాల్, రిషబ్ పంత్, రవీంద్ర జడేజా.

## ఛాంపియన్స్ ట్రోఫి టికెట్లు విడుదల..

### టీమిండియా ఫ్యాన్స్ కు షాక్!
### ఐసీసీ ఛాంపియన్ ట్రోఫీ ఫిబ్రవరి 19న ప్రారంభం



%వరల్డ్ వైడ్ గా క్రికెట్ కు ఎలాంటి క్రేజ్ ఉంటుందో వేరే చెప్పక్కర్లేదు. పనులన్నీ వదులుకుని మ్యాచ్ చూసేందుకు రెడీ అవుతుంటారు క్రికెట్ ఫ్యాన్స్. మ్యాచ్ ఎక్కడ జరిగినా స్టేడియాల్లో వాలిపోతుంటారు. క్రికెట్ లవర్స్ ఈగర్ గా వెయిట్ చేస్తున్న ఐసీసీ ఛాంపియన్ ట్రోఫీ ఫిబ్రవరి 19న ప్రారంభం కానున్నది. పాకిస్థాన్ , దుబాయ్ వేదికలుగా ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ జరగనుంది. అయితే ఈ ఈవెంట్ కు సంబంధించిన టికెట్ల వివరాలను ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్, పాకిస్తాన్ క్రికెట్ బోర్డ్ జనవరి 27న ప్రకటించాయి. ఈ టోర్నీ గ్రూపు స్టేజి మ్యాచ్ లు, పాకిస్తాన్ లో జరిగే రెండవ సెమీ ఫైనల్ టికెట్స్ జనవరి 28న మధ్యాహ్నం 2 గంటలకు అందుబాటులోకి రానున్నాయి. పాక్ లో సాధారణ స్టాండ్ ల టిక్కెట్ ల ధర రూ. 1000( భారత కరెన్సీ ప్రకారం రూ. 310గా నిర్ణయించారు. అయితే టీమిండియా ఫ్యాన్స్ కు మాత్రం షాక్ అనే చెప్పాలి. ఎందుకంటే దుబాయ్ వేదికగా జరిగే భారత మ్యాచ్ లకు సంబంధించిన టికెట్ల వివరాలను వెల్లడించలేదు. ఆన్ లైన్ లో టికెట్స్ బుక్ చేసుకున్న వారికి ఫిజికల్ టికెట్స్ ఫిబ్రవరి 3 నుంచి పాకిస్థాన్ లోని టీసీఎస్ ఎక్స్ ప్రెస్ సెంటర్లలో ఇవ్వనున్నారు. హైబ్రిడ్ మోడ్ లో ఈ టోర్నీ జరుగనున్నది.

## 39 బంతుల్లోనే సెంచరీ..

### బీబీఎల్ ఫైనల్‌లో మిచెల్‌ఓ వెన్ విధ్వంసం



బిగ్‌బాష్ లీగ్(బీబీఎల్) టైటిల్‌ను హెూబర్ట్ హరికేన్స్ కైవసం చేసుకుంది. ఫైనల్‌లో స్నిడ్నీ థండర్‌ను ఓడించి తొలిసారిగా బీబీఎల్ టైటిల్‌ను దక్కించుకుంది. సోమవారం జరిగిన ఫైనల్‌లో 7 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ముందుగా సిడ్నీ థండర్ నిర్ణీత 20 ఓవర్లలో 182/7 స్కోరు చేసింది. జాసన్ సంఘా(67), కెప్టెన్ డేవిడ్ వార్నర్(48) మెరిశారు. అనంతరం 183 పరుగుల లక్ష్యాన్ని హరికేన్స్ మూడే వికెట్లు కోల్పోయి 14.1 ఓవర్లలోనే ఛేదించింది. బీబీఎల్ టైటిల్ నిరీక్షణకు తెరదించడంలో ఆస్ట్రేలియా ప్లేయర్ మిచెల్ ఓవెన్ కీలక పాత్ర పోషించాడు. ఛేదనలో అతను విధ్వంసం సృష్టించాడు. మిడిలార్డర్‌లో వచ్చే ఓవెన్ ఓపెనర్‌గా వచ్చి సిడ్నీ బౌలర్లను ఊచకోతకోశాడు. ఆకాశమే హద్దుగా చెలరేగిన అతను ఏ బౌలర్‌ను వదల్లేదు. కేవలం 39 బంతుల్లోనే సెంచరీ పూర్తి చేశాడు. టోర్నీ చరిత్రలో ఫాసెస్ట్ సెంచరీ నమోదు చేశాడు. మొత్తంగా 42 బంతుల్లో 108 రన్స్ చేశాడు. అందులో 4 ఫోర్లు, 11 సిక్స్‌లు ఉండటం గమనార్హం. అతని స్ట్రైక్‌రేటు 257గా ఉండటం విశేషం. ఓవెన్ ఊచకోతతో హరికేన్స్ భారీ విజయం సాధించడంతోపాటు టైటిల్ సొంతం చేసుకుంది.

## పాక్‌కు విండీస్ షాక్..
## 35 ఏళ్లకు తొలి విజయం

ఇంటర్నెట్ డెస్క్: ముల్తాన్ వేదికగా వెస్టిండీస్‌తో జరిగిన రెండో టెస్టులో పాకిస్థాన్‌కు షాక్ తగిలింది. పాక్‌పై విండీస్ 120 పరుగుల తేడాతో విజయం సాధించింది. దీంతో రెండు టెస్టుల సిరీస్‌ను 1-1తో సమం చేసింది. పాకిస్థాన్ గడ్డపై కరేబియన్ జట్టు 35 ఏళ్లకు టెస్టు మ్యాచ్‌లో విజయం సాధించడం విశేషం. దీనికంటే ముందు విండీస్ 1990 నవంబర్‌లో ఫైసలాబాద్‌లో జరిగిన టెస్టులో పాకిస్థాన్ :పై గెలిచింది. తర్వాత 1997, 2006లో పాక్ పర్యటనకు వెళ్లినా ఒక్క విజయం సాధించకుండానే ఇంటిముఖం పట్టింది. మళ్లీ ఇన్నాళ్లకు పాక్ గడ్డపై గెలిచి సంచలనం సృష్టించింది.

254 పరుగుల ఛేదనలో 76/4తో సోమవారం (మూడో రోజు) ఆటను ప్రారంభించిన పాకిస్థాన్.. 133 పరుగులకే కుప్పకూలింది. ఆ జట్టులో బాబర్ అజామ్ (31) టాప్ స్కోరర్. మహ్మద్ రిజ్వాన్ (25), కమ్రాన్ గులాం (19), సౌద్ షకీల్ (13), సల్మాన్ ఆఘా (15) పరుగులు చేశారు. రెండో ఇన్నింగ్స్‌లో విండీస్ స్పిన్నర్లు జోమెల్ వారికన్ (5/35), కెవిన్ సింక్లైర్ (3/61), గుడాకేష్ మోటీ (2/35) పాక్‌ను దెబ్బకొట్టారు. ఈ మ్యాచ్‌లో విండీస్ గెలవడం అద్భుతమే అని చెప్పాలి. ఎందుకంటే తొలి ఇన్నింగ్స్‌లో 38/7 పీకల్లోతు కష్టాల్లో పడిన ఆ జట్టును టెయిలెండర్లు గుడాకేష్ మోటీ (55), కెమర్ రోచ్ (25), వారికన్ (36)లు ఆదుకున్నారు. దీంతో ఆ జట్టు 163 పరుగులు చేసి మళ్లీ పోటీలో నిలిచింది. రెండో ఇన్నింగ్స్‌లో వెస్టిండీస్ 244 పరుగులు చేసింది. పాక్ ఫస్ట్ ఇన్నింగ్స్‌లో 154 పరుగులు, సెకండ్ ఇన్నింగ్స్‌లో 133 రన్స్‌కు కుప్పకూలింది.




సూర్య
హైదరాబాద్
మంగళవారం
28 జనవరి 2025
suryachitramagazine@gmail.com
సూర్య సినిమా



# ఫుల్ మీల్స్ లాంటి ‘మాస్ జాతర’

మాస్ మహారాజా రవితేజ కథనాయకుడిగా నటిస్తున్న ప్రతిష్టాత్మక 75వ చిత్రం ‘మాస్ జాతర’. భాను భోగవరపు ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్టైన్మెంట్స్, ఫార్చూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలకు ప్రేక్షకుల నుంచి విశేష స్పందన లభించింది. ఇప్పుడు ఈ చిత్రం నుంచి గ్లింప్స్ విడుదలైంది. జనవరి 26వ తేదీన రవితేజ పుట్టినరోజు సందర్భంగా, ‘మాస్ జాతర’ గ్లింప్స్ ను చిత్ర బృందం ఆవిష్కరించింది. ఈ గ్లింప్స్, అభిమానులు ఎంతగానో ఎదురుచూస్తున్న మునుపటి అసలు సిసలైన మాస్ మహారాజా రవితేజను గుర్తు చేసేలా ఉంది. తనదైన కామెడీ టైమింగ్, విలక్షణ డైలాగ్ డెలివరీ మరియు ఎనర్జీకి పెట్టింది పేరు రవితేజ. అందుకే ఆయన పోషించిన పాత్రలు ప్రేక్షకుల హృదయాల్లో నిలిచిపోతుంటాయి. రవితేజ నుంచి అభిమానులు, ప్రేక్షకులు కోరుకునే విందు భోజనం లాంటి మాస్ ఎంటర్టైనర్ గా మాస్ జాతర రూపొందుతోందని గ్లింప్స్ ను చూస్తే అర్థమవుతోంది. రవితేజ సినీ ప్రస్థానంలో “మనదే ఇదంతా” అనే డైలాగ్ ఎంతటి ప్రాముఖ్యత పొందినదో తెలిసిందే. గ్లింప్స్ కు ఈ డైలాగ్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఇది అభిమానులను మళ్ళీ ఆ రోజులకు తీసుకొని వెళ్తుంది. అలాగే నేటి ప్రేక్షకులకు కొత్త అనుభూతిని కలిగిస్తుంది.





# ‘కన్నప్ప’ నుంచి ప్రభాస్ లుక్

విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్గా ‘కన్నప్ప’ ప్రమోషన్స్లో టీం గేర్ పెంచేసింది. రీసెంట్గా రిలీజ్ చేసిన అక్షయ్ కుమార్, కాజల్ అగర్వాల్ పాత్రలకు సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్లతో ఒక్కసారిగా అంచనాలు పెరిగిపోయాయి. అవా ఎంటర్టైన్మెంట్స్, 24 ఫ్రేమ్ ఫ్యాక్టరీ బ్యానర్లపై మోహన్ బాబు భారీ ఎత్తున నిర్మిస్తున్న కన్నప్ప చిత్రానికి సంబంధించిన అసలు సిసలు అప్డేట్ రాబోతోంది. ఈ మేరకు చిత్రయూనిట్ తాజాగా ఓ పోస్టర్ను రిలీజ్ చేశారు. ఫిబ్రవరి 3న డార్లింగ్ ప్రభాస్ పాత్రకు సంబంధించిన పోస్టర్ను రిలీజ్ చేస్తామని ప్రకటించారు. ఈ మేరకు రిలీజ్ చేసిన పోస్టర్లో ప్రభాస్ను అలా కొద్దిగా చూపించి ఊరించారు. ఈ పోస్టర్లోని త్రిశూలం, ప్రభాస్ చూపులు, నుదుట విబూదిని చూస్తుంటే ఈ లుక్ కన్నప్ప చిత్రానికే హైలెట్గా నిలిచేలా ఉంది. కన్నప్ప చిత్రం ఏప్రిల్ 25న ఆడియెన్స్ ముందుకు రాబోతోన్న సంగతి తెలిసిందే. కన్నప్ప చిత్రంలో అక్షయ్ కుమార్, మోహన్ లాల్, మోహన్ బాబు, శరత్ కుమార్, బ్రహ్మానందం, కాజల్ అగర్వాల్, ప్రీతి ముకుందన్ ఇలా ఎంతో మంది భారీ తారాగణం నటించింది.



# HIT- The 3rd Case స్పెషల్ పోస్టర్

నాని హైలీ యాంటిసిపేటెడ్ క్రైమ్ థ్రిల్లర్ %ఎ×ు%: ది 3%తీస% కేస్, రిపబ్లిక్ డే స్పెషల్ పోస్టర్ రిలీజ్ చేశారు. శైలేష్ కొలను దర్శకత్వంలో నాని యూనిమస్ ప్రొడక్షన్స్తో కలిసి వాల్ పోస్టర్ సినిమా బ్యానర్పై ప్రశాంతి తిపిర్నేని నిర్మించిన ఈ చిత్రం షూటింగ్ వేగంగా సాగుతోంది.

పోస్టర్ లో నాని నిటారుగా నిలబడి భారత జెండాకు సెల్యూట్ చేస్తూ, చేతిలో తుపాకీ పట్టుకుని, సైనిక సిబ్బంది పక్కన ఉన్నట్లు కనిపిస్తుంది. అతని రగ్గడ్ గడ్డంతో ఇంటెన్స్ లుక్ లో కనిపించడం ఆకట్టుకుంది. ఇది సినిమాలోని యాక్షన్, దేశభక్తి బ్యాక్ డ్రాప్ ని సూచిస్తుంది. ఈ పోస్టర్ రిపబ్లిక్ డే స్ఫూర్తికి తగిన ట్రిబ్యూట్ గా నిలిచింది. ఈ చిత్రంలో నానికి జోడిడా శ్రీనిధి శెట్టి కథానాయిక పాత్రలో నటించింది. ఈ మూవీకి ట్యాలెంటెడ్ టెక్నికల్ టీం వర్క్ చేస్తున్నారు. సాను జాన్ వర్గీస్ డీవోపీ, మిక్కీ జె. మేయర్ సంగీతం అందిస్తున్నారు, కార్తీక శ్రీనివాస్ ఆర్ ఎడిటర్, శ్రీ నాగేంద్ర తంగల ప్రొడక్షన్ డిజైనర్.

# రమేష్ స్టూడియోస్ ప్రారంభం



మణికొండలోని ఓయూ కాలనీలో రమేష్ స్టూడియోస్ ఘనంగా ఓపెన్ చేయడం జరిగింది. ఈరోజు ఉదయం సంపూర్ణ సూపర్ మార్కెట్ పైన రమేష్ స్టూడియోస్ ఏర్పాటు ప్రారంభించారు. తెలంగాణ సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారు ఈ రమేష్ స్టూడియోస్ ను అలాగే డిఐ సూట్ ఓపెన్ చేయడం జరిగింది. తెలుగు చిత్ర నిర్మాత మండలి ప్రెసిడెంట్, ఫిలిం ఛాంబర్ సెక్రటరీ దామోదర్ ప్రసాద్ గారి చేతుల మీదుగా డబ్బింగ్ థియేటర్ ప్రారంభించడం జరిగింది. ఆలేరు ఎమ్మెల్యే అలాగే ప్రభుత్వ విప్ అయిన బీర్ల ఐలయ్య గారి చేతుల మీదగా ఎడిటింగ్ రూమ్ ఓపెన్ కావడం జరిగింది. అదేవిధంగా తెలంగాణ ఫిలిం ఛాంబర్ సెక్రటరీ అనుపమ రెడ్డి చేతుల మీదగా రెండవ సెకండు సూట్ ఓపెన్ చేయడం జరిగింది.

# ‘బ్రహ్మ ఆనందం’ నుంచి ‘విలేజ్ సాంగ్’

మళ్ళీ రావా, ఏజెంట్ సాయి శ్రీనివాస ఆత్రేయ, మసూద వంటి హిట్ చిత్రాలతో స్వధర్మ్ ఎంటర్టైన్మెంట్ ప్రేక్షకుల్లో తనదైన ముద్రను వేసుకుంది. హ్యాట్రిక్ హిట్ల తరువాత ప్రస్తుతం ఓ సున్నితమైన అంశంతో ఎంటర్టైన్మెంట్ ఇచ్చేందుకు ‘బ్రహ్మ ఆనందం’ అనే చిత్రంతో వస్తోంది. సక్సెస్ ఫుల్ ప్రొడక్షన్ హౌస్కి ఇది నాలుగో ప్రాజెక్ట్. ఈ చిత్రంలో పద్మశ్రీ అవార్డు గ్రహీత బ్రహ్మానందం, అతని కుమారుడు రాజా గౌతమ్ ప్రధాన పాత్రలు పోషించారు. ప్రియా వడ్లమాని, ఐశ్వర్య హొలక్కల్ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. శ్రీమతి సావిత్రి,శ్రీ ఉమేష్ కుమార్ సమర్పణలో రూపొందించిన ఈ చిత్రాన్ని నూతన దర్శకుడు ఆర్.వి.ఎస్. నిఖిల్ అద్భుతంగా తెరకెక్కించారు. విజయవంతమైన నిర్మాత రాహుల్ యాదవ్ నక్కా ఈ సినిమాను భారీ ఎత్తున నిర్మించారు. ‘బ్రహ్మ ఆనందం’ టీజర్ అందరినీ నవ్విస్తూనే గుండెకు హత్తుకునే ఎమోషన్స్ను చూపించింది. ఈ చిత్రాన్ని ఫిబ్రవరి 14న గ్రాండ్గా విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ క్రమంలోనే ప్రమోషన్స్ను పెంచేశారు. ఇందులో భాగంగా ‘విలేజ్ సాంగ్’ అనే రెండో పాటను మేకర్లు రిలీజ్ చేశారు. ఈ పాటను ఆస్కార్ విన్నింగ్ మ్యూజిక్ డైరెక్టర్ ఎం.ఎం.కీరవాణి విడుదల చేశారు.





# సుధీర్ బాబు ‘జటాధర’


సుధీర్ బాబు హీరోగా ‘జటాధర’ చిత్రాన్నిప్రేరణ అరోరాతో కలిసి నిర్మించేందుకు జీ స్టూడియోస్ ముందుకు వచ్చింది. రుస్తుం తరువాత మళ్లీ ప్రేరణ అరోరాతో కలిసి జీ స్టూడియోస్ ఈ ప్రాజెక్ట్ను నిర్మిస్తోంది. సూపన్ నేచురల్ థ్రిల్లర్గా రాబోతోన్న ఈ మూవీకి వెంకట్ కళ్యాణ్ దర్శకత్వం వహిస్తున్నారు. జటాధర చిత్రంలోకి జీ స్టూడియోస్ ఎంట్రీ ఇవ్వడంతో టీంలో కొత్త ఉత్తేజం వచ్చింది.ఈ మేరకు జీ స్టూడియోస్ సీఈవో ఉమేష్ కేఆర్ బన్సాల్ మాట్లాడుతూ.. ‘జీ స్టూడియోస్లో మేం ఇంకా ఎన్నో కథలను అందించాలని, అవి తరతరాలుగా ప్రేక్షకులను ఆకట్టుకునేలా ఉండాలని కోరుకుంటున్నాం. జటాధర థ్రిల్లింగ్ సూపర్ నేచురల్గా ఉండబోతోంది. ఈ ప్రాజెక్ట్ కోసం మరోసారి ప్రేరణ అరోరాతో కలిసి పని చేయడం ఆనందంగా ఉంది’ అని అన్నారు. జటాధర సినిమా కథ అనంత పద్మనాభ స్వామి ఆలయం చుట్టూ తిరుగుతుంది. అక్కడి సంపద, దాని చుట్టూ అల్లుకున్న వివాదాలు, నేపథ్యం, చరిత్ర ఇలా అనేక అంశాలను ఈ చిత్రంలో చూపించనున్నారు. అక్కడి నిధిని మాత్రమే కాకుండా ఆలయ చరిత్ర, పురాణా కథల్ని కూడా చూపించబోతోన్నారు. ఈ సినిమాలో సుధీర్ బాబు కారెక్టర్ చాలా భిన్నంగా ఉండబోతోంది. అందుకే ప్రస్తుతం సుధీర్ బాబు తన బాడీని పెంచే పనిలో పడ్డారు. ఇందుకోసం కఠినమైన శిక్షణ కూడా తీసుకుంటున్నారు.

# ‘రాచరికం’ ప్రీ రిలీజ్



అప్సరా రాణి, విజయ్ శంకర్, వరుణ్ సందేశ్ ప్రధాన పాత్రల్లో తెరకెక్కిన చిత్రం ‘రాచరికం’. ఈశ్వర్ నిర్మాతగా చిల్ బ్రోస్ ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ పై ఈ మూవీని నిర్మించారు. సురేశ్ లంకలపల్లి ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. ఇప్పటికే ఈ చిత్రం నుంచి రిలీజ్ చేసిన కంటెంట్, పాటలు, పోస్టర్లు, టీజర్, ట్రైలర్ అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ మూవీని జనవరి 31న గ్రాండ్గా రిలీజ్ చేస్తున్నారు. ఈక్రమంలో ఆదివారం నాడు మూవీ ప్రీ రిలీజ్ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో.. హీరో విజయ్ శంకర్ మాట్లాడుతూ..లి “రాచరికం’ టైటిల్లోనే ఓ రాయల్టి ఉంటుంది. ఈ సినిమాను ఎప్పుడెప్పుడు చూపిస్తామా? అని అంతా ఆత్రుతగా ఎదురుచూస్తున్నాం. సురేష్ పనితనం, డెడికేషన్ ప్రతీ షాట్లో కనిపిస్తుంది. నా బ్రదర్ మన్మథరావు సపోర్ట్ వల్లే నేను ఈ స్థాయిలో ఉన్నాను. ఈ సినిమాను గొప్పగా తీయాలని ఈశ్వర్ అహర్నిశలు కష్టపడ్డారు. రాయలసీమ అంటే ఏంటో ఈ సినిమా చూపిస్తుంది. ఇంత పెద్ద పాత్రను నాకు ఇచ్చిన దర్శకుడు సురేష్ కి థాంక్స్. మా డీఓపీ బాలీవుడ్లో బిజీగా ఉన్నా కూడా మాకోసం వచ్చారు. మ్యూజిక్ డైరెక్టర్ వెంగి ఇచ్చిన పాటలు, ఆర్ఆర్ ఇంకా మైండ్లోనే తిరుగుతున్నాయి. రామ్ ప్రసాద్ రాసిన డైలాగ్స్ గూస్ బంప్స్ తెప్పిస్తాయి. మా చిత్రం జనవరి 31న రాబోతోంది. అందరూ చూసి సక్సెస్ చేయండి’ అని అన్నారు.

# “గగన” విహారం చేస్తున్నట్లు ఉంది



“డాకు మహారాజ్ లో నటించే అవకాశం రావడమే ఒక గొప్ప అవకాశం అనుకుంటే... ఆ చిత్రంలో బాలయ్యతో స్క్రీన్ షేర్ చేసుకోవడం, ఆయన ప్రశంసలు అందుకోవడం ఎప్పటికీ మర్చిపోలేనని” అంటోంది బాలనటి గగన గీతిక. “పిట్ట కొంచెం... కూత ఘనం” అనే సామెతను గుర్తు చేస్తూ... నాలుగున్నరేళ్ల ప్రాయంలోనే టిక్ టాక్ వీడియోస్ చేస్తూ ఇండస్ట్రీ దృష్టిని ఆకర్షించి... “లాయర్ విశ్వనాథ్” చిత్రంతో బాలనటిగా అరంగేట్రం చేసిన ఈ చిచ్చరపిడుగు..రెండవ మూవీ . “ఆర్.ఆర్.ఆర్, నారప్ప,18 పేజీస్, తెల్లవారితే గురువారం” తదితర చిత్రాలలో హీరోయిన్ల చిన్నప్పటి పాత్రలతో తన ప్రతిభకు మరింత సానబెట్టుకుంది.“90’ మిడిల్ క్లాస్ బయోపిక్, ది గ్రేట్ ఇండియన్ సూసైడ్, ప్రేమ విమానం” చిత్రాలలోనూ నటించి మెప్పించిన గగన.. ప్రస్తుతం “ఓదెల రైల్వే స్టేషన్-2” చిత్రంలో తమన్న చిన్నప్పటి క్యారెక్టర్ చేస్తోంది. సినిమాలు చేస్తూనే చదువును నిర్లక్ష్యం చేయకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటున్న “గగన”కు ప్రేరణ తన తండ్రి శ్రీతేజ. సినిమా రంగంపై ప్యాషన్ తో ఇండస్ట్రీకి వచ్చిన శ్రీతేజ... కుటుంబానికి అండగా ఉంటూనే... సినిమారంగంలో తన అదృష్టాన్ని పరీక్షించుకోవడం కోసం యానిమేషన్ రంగాన్ని ఎంచుకుని... నటుడిగా తను కూడా తనకంటూ చిన్న ప్రత్యేకత సంపాదించుకునే దిశగా ముందుకు సాగుతున్నాడు.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUD-
HA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDER-ABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIV-
INAYAKA NAGAR,
NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS